RNI No.TELTEL/2005/16755
# ప్రజాబలం
PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక
Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 30 అక్టోబర్ 2025 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:126

# మొంథా తుఫాన్ ప్రభావం పై సీఎం ఆరా



**అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం... క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని**

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్: మొంథా తుపాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను బుధవారం ఆరా తీశారు. వరి కోతల సమయం కావడం... పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. మొంథా తుపాను ప్రభావం ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో అధికంగా ఉండడం.. హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారి మళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. మొంథా తుపాన్ ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని.. జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సీఎం సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం సూచించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని సీఎం ఆదేశించారు. తుపాను ప్రభావంతో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం సూచించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం సూచించారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.





## మాజీ మంత్రి హరీష్ రావుకి టీపీసీసీ చీఫ్ పరామర్శ

మాజీ మంత్రి హరీష్ రావును టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పరామర్శించారు. హరీష్ రావు గారి తండ్రి సత్యనారాయణ రావు గారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, ఓడలరేవులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తుఫాన్ బాధితులను పరామర్శించారు. పునరావాస కేంద్రాల్లోని నిర్వాసిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, 25 కేజీల బియ్యం, ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున సాయం అందించారు. అనంతరం అరగట్లపాలెం, బెండమూరులంక గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను సీఎం చంద్రబాబు పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించండి మంత్రి పొన్నం ప్రభాకర్

వార్త 2 లో




## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా ఫోర్త్ సిటీకి రూపకల్పన చేసిన సీఎం రేవంత్ రెడ్డి

వార్త 2 లో




## ఓవర్సీస్ స్కాలర్షిప్ 303 కోట్లు వెంటనే విడుదల చేయండి

**2022 నుంచి నేటి వరకు మొత్తం బకాయిలు క్లియర్ చేయండి**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశం**

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, మైనారిటీ విద్యార్థుల ఓవర్సీ స్కాలర్షిప్ బకాయిలు 303 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. 2022 నుంచి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మొత్తాన్ని ఒకేసారి క్లియర్ చేయాలని ఆదేశించారు.



నిరాశ, నిస్పృహల్లో ఉన్న వేల కుటుంబాల్లో డిప్యూటీ సీఎం ఆదేశాలు ఆనందం నింపింది. ఆర్థిక స్తోమత లేకపోయినప్పటికీ విదేశాల్లో ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా ఉన్నత స్థితికి ఎదగాలని ఆలోచనతో వేలాది మంది పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఓవర్సీస్ స్కాలర్షిప్ పై విదేశాలకు వెళ్లారు. గత ప్రభుత్వ కాలం నుంచి ఓవర్సీస్ స్కాలర్షిప్ అందకపోవడంతో విదేశాల్లో ఉన్న విద్యార్థులు, రాష్ట్రంలో ఉన్న తల్లిదండ్రులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. ఓవైపు ఓవర్సీస్ స్కాలర్షిప్ అందక మరోవైపు అమెరికా, యూకే వంటి దేశంలో కొత్త కొత్త ఆంక్షలతో విద్యార్థులపై మానసిక ఒత్తిడి తీవ్రమైంది.

ఆయా దేశాల్లో గతంలో మాదిరిగా చదువుకుంటూ ఉద్యోగాలు చేసుకునే పరిస్థితి లేదు. అక్కడ రోజురోజుకు ఆర్థిక భారం పెరిగిపోతుంది. మరోవైపు బ్యాంకుల్లో తీసుకున్న ఎడ్యుకేషన్ లోన్ భారం పెరుగుతుంది. ఈ పరిస్థితిలన్నిటిని అవగాహన చేసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ సమస్యను ప్రాధాన్యత అంశంగా భావించి ఓవర్సీస్ స్కాలర్షిప్ మొత్తాన్ని ఒకేసారి క్లియర్ చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సమయంలో డిప్యూటీ సీఎం ఆదేశాలతో వేలాది కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురించాయి. కష్టకాలంలో ప్రభుత్వం ప్రతి విద్యార్థి సుమారు 20 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో తమ బిడ్డలు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని, తమ ఇబ్బందులు తొలగిపోతాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్టకాలంలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించి రాష్ట్రానికి, దేశానికి తిరిగి అర్థవంతమైన సేవలు అందించే అవకాశం కలుగుతుందని ఆశాభావంతో ఉన్నట్టు ఓవర్సీస్ విద్యార్థులు తెలిపారు.

## రేవంత్‌రెడ్డి పై సీఈఓ కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి గంగుల కమలాకర్,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సీ.సుదర్శన్ రెడ్డిని బుధవారం సాయంత్రం కలిసి వినతిపత్రం అందజేశారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నిక సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీయమావళి ఏ మాత్రం ఖాతరు చేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని,హామీలు గుమ్మరించి సినిమా వాళ్ల,అమాయకుల ఓట్లు దండుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నారని వినతిపత్రం ద్వారా ప్రధానాధికారికి తెలిపారు.అధికార కాంగ్రెస్,ఆ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ నియమ, నిబంధనలను అతిక్రమించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# ప్రజాబలం

## 30 అక్టోబర్ 2025 గురువారం


## మోడీ హత్యకు కుట్ర జరిగిందా

అతిపెద్ద ప్రజాస్వామ్యానికి ప్రధానమంత్రిగా ఉన్నారు నరేంద్ర మోడీ. అంతేకాదు అమెరికా లాంటి దేశాలను సైతం సవాల్ చేస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. స్నేహాన్ని ఇతర దేశాలతో కొనసాగిస్తూనే.. అవసరమైన సందర్భాల్లో భారత సైనిక సత్తాను ఇతర దేశాలకు అర్థమయ్యేలా చెబుతున్నారు. రక్షణ రంగంలో.. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో.. వైద్యరంగంలో అనేకమార్పులకు శ్రీకారం చుడుతున్నారు. ఒకరకంగా ఆధునిక భారత్ ను నిర్మిస్తున్నారు నరేంద్ర మోడీ. అమెరికా నుంచి మొదలు పెడితే ఆఫ్రికా వరకు భారతదేశంతో గతంలో ఉన్న దానికంటే గొప్పగా దౌత్య సంబంధాలను మెరుగుపరిచారు.అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత.. భారత్ మీద లేని విషాన్ని కక్కుతున్నారు. అనవసరమైన ఆంక్షలు విధిస్తూ ఇబ్బంది పెడుతున్నారు. ఈ క్రమంలో భారత్ తన స్వీయ సాధికారతను సాధించుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే అన్ని దేశాలతో వ్యాపార భాగస్వామ్యాలను మెరుగుపరుచుకుంటున్నది. ఎగుమతుల విషయంలో స్పష్టమైన వైఖరిని అవలంబిస్తున్నది. ఇది సహజంగానే అమెరికాకు కంటగింపుగా మారింది. అందువల్లే అమెరికా లేనిపోని కుట్రలను భారత ప్రధాని మీద చేస్తున్నట్టు కనిపిస్తోంది. ఈ క్రమంలో చైనా లో షాంగై సదస్సుకు ప్రధానమంత్రి వెళితే.. ఓ గుర్తుతెలియని వ్యక్తి హత్యకు ప్రయత్నించినట్టు తెలుస్తోంది. అయితే దానిని రష్యా, చైనా వ్యూహాత్మకంగా తిప్పి కొట్టాయని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మోడీపై హత్యకు ప్రయత్నించిన ఆ వ్యక్తి బంగ్లాదేశ్లో అత్యంత అనుమానాస్పదంగా చనిపోయాడు. అతని వద్ద భారీగా నగదు లభ్యమైంది.వాస్తవానికి ఈ విషయాన్ని నరేంద్ర మోడీ నేరుగా చెప్పలేదు. ఈ విషయాన్ని బయట పెట్టడంలో ఆయన అత్యంత చాకచక్యంగా వ్యవహరించారు. సద్దాం హుస్సేన్ లేదా గడాఫీ లాగా అమెరికాపై విమర్శలు చేయలేదు. కేవలం పత్రికల ద్వారానే ఈ వార్తను లీక్ చేయించారు. హత్యాయత్నం జరిగిన మాట వాస్తవం. అయితే రష్యా ప్రయత్నం వల్ల ఇది ఆగిపోయిందని ప్రజలకు తెలిసే మాదిరిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేశారు.మనదేశంలో 1966, 1984 తర్వాత ప్రధానమంత్రి పై జరిగిన మూడవ హత్యాయత్నం.. ఒకవేళ నరేంద్ర మోడీని చంపడం లేదా తొలగించేందుకు ప్రయత్నాలు గనుక జరిగితే.. దీనికి గనక ప్రతిపక్షం సహాయం చేస్తోందని కేంద్రం కనుక ప్రకటిస్తే.. ఆ తర్వాతి పరిణామాలు అత్యంత దారుణంగా ఉంటాయి. ఒకవేళ గనుక రాహుల్ గాంధీ బడాయి మాటలు మాట్లాడి.. నరేంద్ర మోడీపై దాడి జరిగితే.. ఆ సమయంలో రాహుల్ గాంధీ ద్వేషాన్ని గనక వ్యాప్తి చేస్తే.. అప్పుడు జరిగే పరిణామాల వల్ల కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్రంగా ఇబ్బంది పడతారు..రాహుల్ గాంధీకి రక్షణ ఉన్నప్పటికీ.. కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపి, ప్రజల ఆగ్రహానికి ఖచ్చితంగా గురవుతారు. ఇది కాంగ్రెస్ పార్టీని పెనం నుంచి పొయ్యిలోకి లాగే ప్రయత్నం లాంటిదే.. అయితే ఈ కుట్ర వెనుక రాహుల్ గాంధీ పేరు వినిపించడం లేదు. ఇటీవల అమెరికాకు రాహుల్ గాంధీ వెళ్లారు. ఆయన కొంతమంది వ్యక్తులను కలిశారు. అయితే ఆ వ్యక్తులను అక్కడి డీప్ స్టేట్ కూడా ఇష్టపడకపోవడం విశేషం. అమెరికాలో కూడా రాహుల్ గాంధీకి విశ్వసనీయత లేకపోవడం అత్యంత బాధాకరం. ఇక అమెరికా కూడా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ప్రభుత్వాలను కూల్చింది. హమీద్ కర్జాయ్, మహమ్మద్ యూసఫ్ లాంటి వ్యక్తులను మాత్రమే గద్దెనెక్కించింది. దీనిని బట్టి అమెరికా ప్రణాళిక ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ మన దేశ ప్రజలు ఇలాంటి ఉద్రిక్తతలో సమయమనం పాటించాలి. పుతిన్–మోదీ భేటీ జరిగిన ఆగస్టు 31వ తేదీనే, బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని ఓ హోటల్లో టెర్రెన్స్ జాన్సన్ అనే ఉన్నత స్థాయి అమెరికన్ అధికారి అనుమానాస్పద స్థితిలో మరణించాడు. ఇతను అమెరికన్ ఆర్మీలో 20 ఏళ్ల అనుభవం ఉన్న, 'స్పెషల్ ఆపరేషన్స్ ఆఫ్ ఆసియా' విభాగానికి చెందిన కీలక వ్యక్తి అని సమాచారం. మోదీపై కుట్రను అమలు చేసే ఆపరేషన్ కోసమే టెర్రెన్స్ జాన్సన్ కొద్ది నెలలుగా ఢాకాలో మకాం వేశాడని, అక్కడి నుంచి కొందరు తీవ్రవాదులను భారత్‌లోకి పంపేందుకు సిద్ధం చేశాడని ఈ విశ్లేషణలు ఆరోపిస్తున్నాయి. అయితే ఎలాంటి పోస్ట్‌మార్టం నిర్వహించకుండా, ఈ మరణాన్ని 'సహజ మరణం'గా చిత్రీకరించి, అమెరికా అధికారులు అతని మృతదేహాన్ని హడావుడిగా తరలించడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పుతిన్ నుండి అందిన పక్కా సమాచారంతో భారత 'రా' లేదా రష్యా ఇంటెలిజెన్స్ ఏజెంట్లు రంగంలోకి దిగి, అసలు కుట్ర అమలు కాకముందే ఢాకాలోని అమెరికన్ అధికారిని 'ఎలిమినేట్' చేసి ఉండవచ్చని గట్టిగా ప్రచారం జరుగుతోంది. సమ్మిట్ ముగించుకుని భారత్ వచ్చిన తర్వాత, ప్రధాని మోదీ తీవ్రవాదంపై మాట్లాడుతూ.. "కొన్ని దేశాలు తీవ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయి. వారే అసలైన తీవ్రవాదులు" అని వ్యాఖ్యానించడం ఈ సంఘటనలకు బలం చేకూరుస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటన తర్వాతే ప్రధాని మోదీ, డొనాల్డ్ ట్రంప్‌తో భేటీని కూడా రద్దు చేసుకున్నారని గుర్తుచేస్తున్నారు. అయితే ఈ సంచలనాత్మక కథనాలను భారత్, రష్యా, అమెరికా, బంగ్లాదేశ్ ప్రభుత్వాలు అధికారికంగా ధృవీకరించలేదు. ఇవి కేవలం వెరిఫైడ్ సోర్సులు లేని జియో–పొలిటికల్ థియరీలు మాత్రమేనని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుదేశంలో అరాచకం సృష్టించకుండా ఉండాలి.. ఇప్పుడు ఇక చైనా అధ్యక్షుడు జీ జిన్ పింగ్ తన వ్యతిరేకుల మీద యుద్ధాన్ని మొదలుపెట్టాడు. ఏకంగా చంపడాన్ని కూడా ప్రారంభించాడు. తనపై హత్యాయత్నం జరిగిన తర్వాత.. దానికి పాల్పడిన వ్యక్తి బంగ్లాదేశ్లో అత్యంత అవమానకరంగా చనిపోయాడు. ఈ ప్రకారం నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న వారికి ఎటువంటి ట్రీట్మెంట్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదనుకుంటా.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించండి

### గాంధీ భవన్ నుండి కాంగ్రెస్ నేతలు చరణ్ కౌశిక్ యాదవ్ ,బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,భాస్కర్ లతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించండి

ప్రజా పాలన ప్రభుత్వం లో సంక్షేమం అభివృద్ధి కి ప్రజలు పట్టం కడుతున్నారు.. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది..

జూబ్లీహిల్స్ అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..

అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉంది.. టిఆర్ఎస్ కేంద్రంలో లేదు రాష్ట్రంలో లేదు.. దానికి ఓటేస్తే ఉపయోగం లేదు... ప్రయాణించే బండి ఎక్కాలి...కానీ మూలకువద్ద కారు ఎక్కితే మీరు ముందుకు పోలేరు

జూబ్లీహిల్స్ అభివృద్ధి అధికార కాంగ్రెస్ తోనే సాధ్యం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇద్దరు వ్యక్తుల మధ్య కాదు...

ఎన్నిక కాంగ్రెస్ అభివృద్ధికి... టిఆర్ఎస్ అబద్దాలకు మధ్య జరుగుతుంది

మీకు అభివృద్ధి కావాలా... అబద్ధాలు కావాలా.... తెలుసుకోవాలి

జూబ్లీహిల్స్ లో బండలను కరిగించి పేదలకి ఇండ్ల పట్టాలు, ఇండ్లు కట్టించి ఇచ్చింది కాంగ్రెస్.

ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీలు ఏర్పాటు చేసి ఉపాధి చూపింది కాంగ్రెస్.

సన్న బియ్యం తో మీ ఆకలి తీర్చింది కాంగ్రెస్.

హైదరాబాద్ లో కూడా ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవచ్చు

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుంది.

..రాష్ట్ర వ్యాప్తంగా అర్హత ఉన్న అందరికీ నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేశాం..ఇది నిరంతర ప్రక్రియ..

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 2 లక్షల 40 వేల మందికి పైగా ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందుతున్నాయి

200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం..500 కి గ్యాస్ అందిస్తున్నాం..

మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నాం

80 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం..

ప్రభుత్వం ఎన్నో పథకాలు సంక్షేమం అభివృద్ధి ముందుకు తీసుకుపోతున్నాం

Brs 10 సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి చెప్పకుండా ..తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.

ఓటు చోరీ అంశాన్ని లేవనెత్తింది రాహుల్ గాంధీ..ఇక్కడ %ఎతీం,ఎంజూ% కలిసి డైవర్షన్ పాలిటిక్స్ ఓటు చోరీ పై మాట్లాడుతున్నారు

మా అభ్యర్థి బీసీ బిడ్డ విద్యావంతుడు నిత్యం ప్రజల్లో ఉండే నవీన్ యాదవ్ ను రౌడీ అంటున్నారు..వాళ్ళు ఎన్ని అన్న అవి మా ఆశీర్వాదాలు

ఇప్పుడు ఆటో లో ప్రయాణం చేస్తూ రాజకీయ డ్రామాలు చేస్తున్నారు

2012 తరువాత నగరంలో ఒక్క ఆటో కి పర్మిట్ ఇవ్వలేదు.. అప్పుడు బొత్స సత్యనారాయణ గారు ఇచ్చినవి తప్ప మళ్ళీ ఇవ్వలేదు..

మేము 20 వేల ఎలక్ట్రిక్ ఆటో లకు అనుమతి ఇచ్చాం.. 10 వేల %ఎఅప్ర%,10 వేలు %బ్రూ+% ఆటో లకు అనుమతి ఇచ్చాం.. ఇప్పుడు ఆటో వాళ్లు కొత్తగా కొనుక్కొని ఉపాధి పొందుతున్నారు

మా ఎన్నికల హామీ మేరకు ఆటో లకు 12 వేల ఇచ్చే దానిపై చిత్తశుద్ధి ఉంది.. అమలు చేస్తాం

మీరు ఆర్థిక విధ్వంసం చేయడం వల్లే ఆర్థిక ఇబ్బందులతో ఆలస్యం అయింది

గతంలో కృష్ణ ఫేజ్ 1,2, 3 మంజీరా ,గోదావరి నీళ్లు తెచ్చాం..

10 సంవత్సరాల్లో హైదరాబాద్ ఒక్క నీళ్ల చుక్క అయినా తెచ్చే ప్రయత్నం చేశారా.. మేము గోదావరి ఫేజ్ 2 కింద మరో 10 %టీజ% లు నీళ్ళు తేవడానికి పనులు ప్రారంభించాం

భారీ పరిశ్రమలు ,ఔటర్ రింగ్ రోడ్డు,ఎయిర్పోర్ట్ ,కేంద్ర సంస్థలు అన్ని మా ప్రభుత్వాలు తెచ్చాయి.. మీరు ఏ ఒక్క పనైనా చేశారా..

సంవత్సరానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం.. మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్ లు ,ఆర్టీసీ బస్సులు ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత పెంచేలా కార్యక్రమాలు తీసుకుంటున్నాం

సినీ రంగం ,ఫార్మా సిటీ ,ఐటీ రంగాన్ని మరింత ముందుకు తీసుకుపోతాం..

Brs పార్టీ బహిష్కృత నేత కవిత అడుగుతున్న ప్రశ్నలకు జవాబు లు చెప్పి ఓట్లు అడగండి

10 సంవత్సరాల్లో మీ పార్టీ..2 సంవత్సరాల్లో మేము ఏం చేశామో చర్చిద్దాం..చర్చ లేకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు

మూడు నెలలో జూబ్లీహిల్స్ లో సమస్యలు పరిష్కారం చేశాం.. బలహీన వర్గాల అభ్యర్థి నవీన్ యాదవ్ కు భవిషత్ లో కూడా మద్దతుగా ఉంటాం..

ప్రతి పుట్టే బిడ్డకు కూడా 2 లక్షల రూపాయలు అప్పు మీరు చేసి పెట్టారు..

జూబ్లీహిల్స్ అభివృద్ధి ,ప్రజల సంక్షేమం పై మేము మాట్లాడుతున్నాం..

10 ఏళ్లలో మీరు చేయని అభివృద్ధి రెండు నెలల్లో మేము చేసి చూపించాం..

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్న కేంద్ర మంత్రి 10 ఏళ్లలో ఈ నియోజకవర్గానికి ఏం చేశారురామచంద్రరావు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఆ లేక యూసుఫ్ గూడా డివిజన్ అధ్యక్షుడా..

ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ లా వ్యవహరిస్తున్నారు..

ఈ రెండు పార్టీలు ఈ నియోజకవర్గం పై నిర్లక్ష్యం చేశారు

కిషన్ రెడ్డి 12 ఏళ్లలో, brs 10 ఏళ్లలో జూబ్లీహిల్స్ అభివృద్ధికి ఏం చేశారు..యూసుఫ్ గూడా లో చర్చకు రావాలి..

Brs, బీజేపీ కలిసి పని చేస్తున్నాయి

కిషన్ రెడ్డి brs విధానాలు చెప్పే బాధ్యత అప్పగించారు..

నాయకుల్లో అండర్ స్టాండింగ్ ఉందని వారి శాసన సభ్యులు రాజా సింగ్ చెప్తున్నారు

సినీ ఇండస్ట్రీ తరుపున హైదరాబాద్ ఇంచార్జి మంత్రి గా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు..

మంచి పాఠశాల ,సినిమా రెట్లు పెంచాల్సి వస్తే 20 శాతం సినిమా కార్మికులకు ఇచ్చే విధంగా ,వారికి మంచి వైద్యం అందేలా గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయడానికి ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది

తెలంగాణ అక్కా చెల్లలకు ఉచిత బస్సు ప్రయాణం అందడాన్ని brs వ్యతిరేకించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న.. మహిళకు ఉచిత ప్రయాణాన్ని brs వ్యతిరేకించడాన్ని సమస్త మహిళా లోకం ఖండించాలి..మహిళా ఉచిత బస్సు ప్రయాణం లో %brs% పార్టీ విధానాలకు కవిత ఎందుకు ఖండించడం లేదు..11 వ తేది జరిగే ఎన్నికల్లో ఉన్నత విద్య వంతుడు ,నియోజకవర్గాన్ని అభివృధి చేసే నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి..ప్రభుత్వం మరింతగా ప్రజల్లోకి కార్యక్రమాలు ముందుకు తీసుకుపోతున్నాం

# హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా ఫోర్త్ సిటీకి రూపకల్పన చేసిన సీఎం రేవంత్ రెడ్డి

### జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో విద్యావంతులు కాంగ్రెస్ కు మద్దతుగా ఓటేయాలి ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు మేధావులు ఓటింగ్ లో పెద్ద ఎత్తున పాల్గొనాలి వికాసపురి కల్చరల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆత్మీయ సమావేశంలో మంత్రి తుమ్మల

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు మేధావులు ఓటింగ్ లో పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని మంత్రి తుమ్మల కోరారు.బుధవారం నాడు వెంగళరావు నగర్ ఏజీ కాలనీ లో వికాసపురి కల్చరల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ ప్రత్యేక పరిస్థితుల్లో జరుగుతున్న జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో మేధావులు ఉద్యోగులు ఓటింగ్ లో పాల్గొనాలనీ, మాకెందుకులే అనే నిర్లిప్తత లేకుండా మాస్ ఏరియాలో ఏ విధంగా పోలింగ్ లో పాల్గొంటారో అదే విధంగా ఓటింగ్ కు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా ఫోర్త్ సిటీకి రూపకల్పన చేసిన సీఎం రేవంత్ రెడ్డికి మద్దతుగా జూబ్లీ హిల్స్ ఓటర్లు చారిత్రక తీర్పు ఇవ్వాలని మంత్రి తుమ్మల కోరారు.కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిస్తే అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇంకా ముందుకు వెళ్ళేలా ప్రజామోదం ఉండాలని,బీ.ఆర్.ఎస్ బిజెపి కుయుక్తులు సెంటిమెంట్ రాజకీయాలు విజ్ఞతతో ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినీ గెలిపించాలని మంత్రి తుమ్మల ఆత్మీయ సమావేశంలో పిలుపు ఇచ్చారు.ఈ సమావేశంలో గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర రావుతో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# మైనార్టీలను మోసం చేసింది బీఆర్ఎస్

### ముస్లింలకు మేలు చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ : మంత్రి సీతక్క
### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బోరబండ ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క
### జోరు వానలోనూ ప్రచారాన్ని కొనసాగించిన సీతక్క



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** మైనార్టీలను కాంగ్రెస్ మోసం చేసిందంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క గట్టి కౌంటర్ ఇచ్చారు. ముస్లింలకు మేలు చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని స్పష్టం చేశారు. అన్ని మతాలను సమానంగా గౌరవించే సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, దేశ ఏకత్వం, సమానత్వం కోసం ఎప్పుడూ అగ్రగామిగా నిలిచిందని గుర్తు చేశారు.

"మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వాలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాయి. కేంద్రంలో మైనార్టీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను 2006లో ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ. మైనార్టీల వెనకబాటు తనాన్ని అధ్యయనం చేయడానికి జస్టిస్ సచ్చార్ కమిటీని ఏర్పాటు చేసి, వారి అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రారంభించింది. తెలంగాణలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే. ఆ రిజర్వేషన్ల వల్ల వేలాది మైనార్టీ విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఉద్యోగులుగా ఎదిగే అవకాశం పొందారు. ఉన్నత విద్యలో కొనసాగుతున్న విద్యార్థుల కోసం మౌలానా ఆజాద్ స్కాలర్షిప్లను అమలు చేసింది కూడా కాంగ్రెస్" అని పేర్కొన్నారు.

టిఆర్ఎస్ ముస్లింలకు, మైనార్టీలకు చేసినదేమీ లేదని, 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని మోసం చేసిన పార్టీగా ప్రజలు గుర్తించారని అన్నారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ, అన్ని మతాలకు సమాన గౌరవం ఇచ్చే పార్టీ అని తెలిపారు.

బోరబండలో మైనారిటీ నాయకుడు సయ్యద్ సిరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా మాట్లాడిన సీతక్క, టిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్న వారందరినీ స్వాగతిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితమై సిరాజ్ పార్టీకి చేరడం సంతోషకరమని పేర్కొన్నారు. "మాకు కులమూ, మతమూ తేడా లేదు. ప్రజలందరి సమగ్రాభివృద్ధే మా లక్ష్యం" అని ఆమె స్పష్టం చేశారు.

సీతక్క మాట్లాడుతూ, "టిఆర్ఎస్కు పదేళ్ళ అధికారంలో ఉన్నా చెప్పుకునే అభివృద్ధి లేదు. మూడు సార్లు టిఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారు, ఒకసారి నవీన్ యాదవ్‌కు అవకాశం ఇవ్వండి %-% అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాం" అని అన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు.

పేదల కోసం కాంగ్రెస్ చేస్తున్న పథకాలను వివరించిన సీతక్క, "పేదలకు ఉచిత సన్నబియ్యం ఇస్తున్నాం, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నాం, ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నాం. పేద ప్రజల బాగుపై కాంగ్రెస్ కృషి చేస్తుంది" అని తెలిపారు.

ఆమె టిఆర్ఎస్‌పై విమర్శిస్తూ, "తప్పుడు వీడియోలతో ప్రజలను మోసం చేయాలనుకుంటున్నారు. నవీన్ యాదవ్ తండ్రి కేసీఆర్‌తో ఉన్నప్పుడు గొప్ప నాయకుడు, ఇప్పుడు రౌడీ అవుతాడా? రౌడీ రాజకీయాలు చేసినది బిఆర్ఎస్ పార్టీ. టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్‌గా మారింది, ఈ ఎన్నికల తర్వాత 'విఆర్ఎస్' అవుతుంది" అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఆటో డ్రైవర్ల సమస్యలపైనా సీతక్క స్పందించారు. "పదవీ పోయిన తర్వాతే కేటీఆర్‌కు ప్రజలు గుర్తుకొచ్చారు. ఆటో కార్మికులు, మహిళలు కాంగ్రెస్ పక్షమే. ఆటో కుటుంబాల్లోని మహిళలే ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వేలకొద్దీ కొత్త ఆటోలకు అనుమతులు ఇచ్చినది కాంగ్రెస్ ప్రభుత్వం. పదేళ్లలో ఒక్క కొత్త ఆటోకు కూడా టిఆర్ఎస్ అనుమతి ఇవ్వలేదు. ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చుతాం" అని తెలిపారు.

"ఫామ్ హౌస్‌లు, క్లబ్బులు, పబ్బులు టిఆర్ఎస్‌కే కావాలి. కానీ పేద ప్రజలకు అండదండలు ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమే. చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించండి" అని పిలుపునిచ్చారు.

# ఏపీలో ఆల్ ఇన్ వన్ యాప్

ఒంగోలు, అక్టోబరు 29, విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా బిల్లు చెల్లింపులు, కొత్త కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవడం సులభం కానుంది. అంతేకాకుండా.. ఇంట్లో ఉండే ఎలక్ట్రానిక్ ఉపకరణాలు ఎంత కరెంటు ఉపయోగిస్తున్నాయో ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఏమైనా సందేహాలు ఉంటే అధికారులతో నేరుగా సంప్రదించే అవకాశం ఈ యాప్ ద్వారా కల్పించారు. కాగా ఇటీవల, విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ అధికారులను హెచ్చరించారు.విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త సాంకేతికతను ఉపయోగిస్తోంది. వినియోగదారుల సమస్యలను మరింత వేగంగా, సమర్థంగా పరిష్కరించడానికి ఏపీఎస్పీడీసీఎల్ యాప్‌లో ప్రత్యేక ఫీచర్లు అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లలో.. ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలిస్తారు. అనంతరం వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తారుయాప్ ద్వారా విద్యుత్ బిల్లులు సులభంగా చెల్లించొచ్చు. బిల్‌పే అనే ఆప్షన్ ద్వారా సర్వీసు నంబరు, మొబైల్ నంబర్ ఎంటర్ చేస్తే.. వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు ప్రత్యక్షమవుతాయి. అనంతరం పేమెంట్ చేయాల్సి ఉంటుంది. ఇక కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం అప్లికేషన్ కూడా చేసుకోవచ్చు. అందుకోసం అన్ని వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తును అధికారులు పరిశీలించి కొత్త కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు. కాగా, ఇంట్లో ఏయే ఎలక్ట్రానిక్ పరికరాలు ఎంత విద్యుత్తు వినియోగిస్తున్నాయో.. ఈ యాప్‌లో ఉన్న ఎనర్జీ కాలిక్యులేటర్ ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు మీటరు రీడింగ్ వివరాలు ఎంటర్ చేస్తే.. ఆ సమాచారం కనిపిస్తుంది. అంతేకాకుండా, కరెంట్ ఆదా చేయడానికి కూడా ఈ యాప్‌లో సలహాలు, సూచనలు ఉంటాయి. విద్యుత్ అధికారుతో కూడా నేరుగా మాట్లాడి సమస్యలు తెలిపే వెసులుబాటు ఈ యాప్‌లో ఉంది.సూపర్ యాప్ ద్వారా కస్టమర్ సేవలు కూడా అందిస్తోంది ఏపీఎస్పీడీసీఎల్. వినియోగదారులు తమ సమస్యలను ఈ యాప్‌లో పొందుపరచొచ్చు. విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై ఫీడ్‌బ్యాక్ కూడా ఇవ్వొచ్చు. సంతృప్తి లేదా అసంతృప్తి తెలియజేయొచ్చు. వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు ఈ యాప్‌లో ఉంటాయి. వారికి ఫోన్ చేసి సందేహాలు అడిగి తెలుసుకోవచ్చు. అంతేకాకుండా వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు కూడా యాప్‌లో ఉంటాయి.విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలను అందించాలని ఇటీవల ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అక్టోబర్ 22న ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో 9 సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజినీర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నిర్వహించారు. వినియోగదారుల మన్ననలు పొందేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. సంస్థ పరిధిలోని 410 సెక్షన్లలో వినియోగదారులకు అందుబాటులో ఉంటూ నిరంతర విద్యుత్ సరఫరా, లో ఓల్టేజ్ సమస్య లేకుండా చేయడానికి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని శివ శంకర్ వార్నింగ్ ఇచ్చారు.

# ఏపీలో కొత్త పొత్తులు

విజయవాడ, అక్టోబరు 29, ఏపీలో కమ్యూనిస్టులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో జత కడతారా? అందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రెండువైపుల నుంచి చర్చలు మొదలయ్యాయా? రెండు వైపులా ఇది ఆవశ్యమా? పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం ఉంది. ఎన్డీఏలో తెలుగుదేశంతో పాటు జనసేన భాగస్వామ్య పక్షాలు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో బిజెపి ఉంది. వైసిపి ఒంటరి పోరాటం చేస్తోంది. జాతీయస్థాయిలో ఇండియా కూటమి లో కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో తటస్థ వైఖరి అనుసరిస్తోంది. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించి బిజెపి విషయంలో సానుకూలంగా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో ఒంటరి పోరాటం కంటే వామపక్షాలతో పొత్తు పెట్టుకోవడమే మేలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా సిపిఎం జగన్ విషయంలో సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఉన్న మధు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేత. ఆయన అసలు పేరు మధుసూదన్ రెడ్డి గా తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డికి బంధువు అవుతారని కూడా ప్రచారంలో ఉంది. జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉన్న సమయంలో మధు అనారోగ్యానికి గురైతే పరామర్శించారు. అటు తరువాత సిపిఎం అనుబంధ పత్రికకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున భారీగా ప్రకటనలు కూడా వచ్చాయి. దీంతో గత పదేళ్లుగా జగన్ విషయంలో సిపిఎం పెద్దగా సౌండ్ చేయలేదు. కానీ సిపిఐ మాత్రం గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా గట్టిగానే స్టేట్మెంట్లు ఇచ్చిందిమారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జగన్ పొత్తుల విషయంలో పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఒంటరి పోరాటం చేయడం సాహసమే. అందుకే వామపక్షాలతో పొత్తు పెట్టుకోవడం మేలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లు తెలుస్తోంది. తాజాగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కడప జిల్లాకు చెందిన ఈశ్వరయ్య ఎంపికయ్యారు. దీని వెనుక పొత్తు స్నేహం ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. అయితే బిజెపికి జగన్ సానుకూలంగా ఉంటారు. ఇండియా కూటమికి వ్యతిరేకంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తున్నారు. అలాగే చంద్రబాబు పట్ల వామపక్షాలకు ఆ స్థాయిలో వ్యతిరేకతలేదు. కానీ ఇప్పుడు ఏపీలో రాజకీయ ఉనికి చాటుకోక తప్పదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కంటే ఏపీలో వైసీపీ బలంగా ఉంది. అందుకే ఆ పార్టీతో స్నేహం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి వామపక్షాలు.ఇప్పటివరకు ఒంటరి పోరాటం అన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నినాదం. దమ్ముంటే ఒంటరిగా పోటీకి రండి అంటూ టిడిపి తో పాటు జనసేనకు సవాల్ విసురుతూ వస్తోంది వైసిపి. 2014, 2019 ఎన్నికల్లో ఇదే వామపక్షాలు ఉన్న జగన్ పట్టించుకోలేదు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వామపక్షాల ఉద్యమాన్ని అణచివేశారు జగన్. అడుగడుగునా వారిని అవమానించారు. అటువంటి వామపక్షాలు ఇప్పుడు జగన్తో జతకలుస్తాయి అన్నది అనుమానమే. అయితే ఇప్పుడు పొత్తు ఇరువర్గాలకు అనివార్యం. ఆపై కూటమి ప్రభుత్వం బలంగా ఉంది. అందుకే ఇప్పుడు ఆ రెండు పక్షాలు కలుస్తాయని ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# పోగాకు వద్దంటే వినరే...

గుంటూరు, అక్టోబరు 29,ప్రభుత్వం వద్దన్నా రైతులు బర్లీ పొగాకు సాగును ఆపడం లేదు. ఖరీఫ్ లో 21 వేల ఎకరాల్లో సాగు చేయగా, అందులో 15 వేల ఎకరాలు బర్లీ పొగాకే. కొనుగోలుదారుల స్పష్టత లేక, ధరలు పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టినా, సమస్య తీరడం లేదు. రబీలోనూ సాగు పెరిగే అవకాశం ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం వద్దని చెప్పినా రైతులు వినడం లేదు.. నిషేధించినా సరే వెనక్కు తగ్గడం లేదు. రాష్ట్రంలో రైతులు బర్లీ పొగాకు సాగు ఆగడం లేదు. ఈసారి ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే 21 వేల ఎకరాల్లో రైతులు ఈ బర్లీ పొగాకు వేశారు. అత్యధికంగా ప్రకాశం జిల్లాలో 11,400 ఎకరాల్లో, పల్నాడు జిల్లాలో 4,600 ఎకరాల్లో, కర్నూలు జిల్లాలో 4,000 ఎకరాల్లో బర్లీ పొగాకు సాగు చేశారు. మొత్తం 21 వేల ఎకరాల్లో, 15 వేల ఎకరాలు బర్లీ పొగాకే. ఎఫ్‌సీవీ (ఫుల్ క్యూర్డ్ వర్జీనియా పొగాకు) రకం కేవలం 6 వేల ఎకరాల్లోనే సాగైంది.. ఏడు జిల్లాల్లో కొద్ది విస్తీర్ణంలో సాగు చేశారు. మొత్తం 21 వేల ఎకరాల్లో.. 6 వేల ఎకరాలు ఫుల్ క్యూర్డ్ వర్జీనియా పొగాకు (ఎఫ్‌సీవీ) రకం కాగా.. మిగిలిన 15 వేల ఎకరాలు బర్లీ పొగాకు. ఈ పొగాకును ఎవరు కొనుగోలు చేస్తారు.. ఎంత ధరకు కొనుగోలు చేస్తారో కూడా క్లారిటీ లేదు.చాలామంది రైతులు మరే పంట వేయాలో తెలియక చాలామంది పొగాకు సాగు వైపే మొగ్గు చూపుతున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే.. రబీ సీజన్‌లో కూడా బర్లీ పొగాకు సాగు మరింత పెరిగే అవకాశం ఉంది. అప్పుడు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. గతేడాది క్వింటాలుకు రూ.15 వేలు పలికిన బ్లాక్ బర్లీ, వైట్ బర్లీ పొగాకు ధరలు ఈ ఏడాది గణనీయంగా పడిపోయాయి. వ్యాపారులు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం, వారిని ఆదుకోవడానికి ముందుకు వచ్చింది. మార్క్‌ఫెడ్ ద్వారా 19.73 మిలియన్ కిలోల బ్లాక్ బర్లీని కొనుగోలు చేసింది. క్వింటాలుకు రూ.12 వేలు ధర నిర్ణయించినా, చాలా మంది రైతులకు ఆ ధర కూడా దక్కలేదు. కొనుగోలు ప్రక్రియలో ధరలో కోత పడిందని రైతులు చెబుతున్నారు.ప్రైవేట్ వ్యాపారుల ద్వారా మరో 50 మిలియన్ (5 కోట్ల) కిలోల పొగాకును కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అయినప్పటికీ, ఇంకా చాలా మంది రైతుల ఇళ్లలో పొగాకు అమ్ముడుపోకుండానే మిగిలిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైట్ బర్లీ సాగు చేసిన రైతులు కూడా ఈ ఏడాది నష్టాలనే ఎదుర్కొన్నారు. గత ఏడాది క్వింటాలుకు రూ.15 వేలు లభించిన ధర, ఈ ఏడాది రూ.12 వేల నుంచి అతికష్టం మీద మాత్రమే రూ.15 వేలకు చేరింది. అంటే ధరలో పెద్దగా పెరుగుదల లేదని, కొందరు రైతులు రూ.12 వేలకే అమ్ముకోవాల్సి వచ్చిందని చెబుతున్నారు. కర్నూలు, నంద్యాల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో వైట్ బర్లీ పొగాకు సాగు ఎక్కువగా ఉంది. ఈ జిల్లాలలోని రైతులు ఈ ధరల పతనంతో తీవ్రంగా నష్టపోయారు. వ్యాపారులు ముందుకు రాకపోవడం, ప్రభుత్వ కొనుగోళ్లు కూడా ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతులు ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఏపీ ప్రభుత్వం హెచ్‌డీ బీఆర్‌జీ, హెచ్‌డీ బర్లీ, బ్లాక్ బర్లీ వంటి పొగాకు రకాల సాగును నియంత్రించింది. ఈ నియంత్రణలో భాగంగా, జిల్లా స్థాయిలో కలెక్టర్, డివిజన్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయిలో తహసీల్దార్‌ల నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేశారు.

# పవన్ వ్యూహాత్మక మౌనం



విజయవాడ, అక్టోబరు 29, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నారా? ఒక వ్యూహం ప్రకారం మౌనంగా ఉన్నారా? అదే మేలని భావిస్తున్నారా? ప్రస్తుతానికి సైలెంట్ శ్రేయస్కరం అని చూస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. రాష్ట్రంలో తాజాగా జరుగుతున్న రాజకీయ పరిణామాలపై పవన్ నోరు తెరవడం లేదు. ఏ అంశంపై స్పందించిన దాఖలాలు లేవు. స్పందిస్తే రాజకీయంగా లాభం కంటే.. నష్టమే అన్న ఆలోచనలో పవన్ ఉన్నారు. అందుకే వ్యూహాత్మకంగా సైలెన్స్ పాటిస్తున్నారు.

నకిలీ మద్యం వ్యవహారంపై పెద్ద దుమారమే నడిచింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గంలో భారీ నకిలీ మద్యం డంప్ వెలుగులోకి వచ్చింది. దీంతో కూటమి ప్రభుత్వం ఆత్మరక్షణలో పడిపోతుందని అంతా భావించారు. ఇలా కూటమి ప్రభుత్వంపై విమర్శలు వస్తున్న తరుణంలో ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న అద్దేపల్లి జనార్దన్ రావు సంచలన విషయాలు బయట పెట్టారు. ఈ నకిలీ మద్యం తయారీ వెనుక మాజీ మంత్రి జోగి రమేష్ ప్రోత్సాహం ఉందని.. వైసిపి హయాంలో తయారు చేశామని ఆయన ఒక ప్రత్యేక వీడియో విడుదల చేయడంతో యూటర్న్ తీసుకుంది. దర్యాప్తులో సైతం వైసీపీ కుట్ర కోణం ఉందని బయటపడినట్లు తెలుస్తోంది. అయితే ఈ కేసు వ్యవహారంపై పవన్ కళ్యాణ్ మాట్లాడి ఉంటే సంచలనంగా మారే అవకాశం ఉండేది.

మరోవైపు ప్రభుత్వ మెడికల్ కాలేజీల అంశం పైగట్టిగానే పోరాటం చేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. వైసిపి హయాంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటుకు నిర్ణయించింది. అయితే ఓ చోట కూడా పూర్తి చేయలేకపోయింది. ఈ తరుణంలో కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. క్యాబినెట్లో సైతం దీనిపై చర్చ జరిగింది. ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే అదే క్యాబినెట్లో పవన్ కళ్యాణ్ సైతం ఉన్నారు. అయితే దీనిని ప్రచార అస్త్రంగా మార్చుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల నిర్మాణానికి సంబంధించి ప్రజల నుంచి భిన్న స్పందన వస్తోంది. పాలసీ ప్రకారం ప్రైవేటు భాగస్వామ్యంతో వీలైనంత త్వరగా పనులు పూర్తవుతాయని ఎక్కువమంది భావిస్తున్నారు. అయితే అది ప్రభుత్వ లక్ష్యానికి దెబ్బతీసే విధానమని మరికొందరికి వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలోనే పవన్ ఈ అంశంపై మాట్లాడలేదు.పవన్ కళ్యాణ్ మాట్లాడితే కార్నర్ చేసేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంది. అయితే వైసీపీ లేనిపోని ఆరోపణలను నిజనిర్ధారణ చేస్తే మంచి యంత్రాంగాన్ని కూటమి నియమించింది. ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టాలన్న వారి ప్రయత్నాలు కూడా ఏమంత సక్సెస్ కావడం లేదు. అనవసరంగా వైసిపి పై మాట్లాడి వారికి హైప్ కల్పించడం ఎందుకని పవన్ వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నట్లు తెలుస్తోంది. మరి కొద్ది రోజులపాటు ఇదే వ్యూహంతో కొనసాగుతారని సమాచారం.

# గ్రేటర్ సిటీగా తిరుపతి

తిరుపతి, అక్టోబరు 29, తిరుపతి ఇక గ్రేటర్ సిటీగా మారనుంది! 30 చ.కి.మీ నుంచి 284 చ.కి.మీకి విస్తరించనున్న నగరం, 4.5 లక్షల నుంచి 7.5 లక్షలకు పెరగనున్న జనాభా. గ్రామీణ, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు మండలాల్లోని 63 గ్రామ పంచాయతీలు విలీనం కానున్నాయి. సీఎం ఆదేశాలతో ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ ఆమోదం కోసం సిద్ధమయ్యాయి. తిరుపతి రూపురేఖలు మారనున్నాయని చెబుతున్నారు. ప్రభుత్వం ఆమోదం రాగానే తిరుపతి గ్రేటర్ సిటీగా మారనుంది.ఆంధ్రప్రదేశ్‌లో మరో నగరం గ్రేటర్ సిటీగా మారుతోంది. గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలకు తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు తిరుపతి నగరం విస్తీర్ణం 30.17 చ.కి.మీ నుంచి 283.80 చ.కి.మీకి పెరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు.. తిరుపతి మహా నగరపాలికలో తిరుపతి గ్రామీణ, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు మండలాల్లోని 63 గ్రామ పంచాయతీలను విలీనం చేయాలని జిల్లా యంత్రాంగం ఈ ప్రతిపాదనలు చేసింది. ఈ మేరకు తిరుపతి గ్రేటర్ తీర్మానాన్ని ప్రభుత్వ ఆమోదం కోసం పంపుతున్నట్లు మేయర్ డాక్టర్ శిరీష ప్రకటించారు.ఎస్వీయూ సెనేట్ హాల్లో జరిగిన కౌన్సిల్ సమావేశంలో, కమిషనర్ ఎన్.మౌర్య 108 అంశాలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలకు కౌన్సిల్ ఆమోదం లభించింది. ఈ విస్తరణతో తిరుపతి నగరం విస్తరించనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల తిరుపతి పర్యటనలో నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఈ విస్తరణ అవసరమని సూచించారు. ఈ సూచనల మేరకు జిల్లా యంత్రాంగం గ్రామ పంచాయతీలను విలీనం చేసే ప్రతిపాదనలను రూపొందించింది. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ ఆమోదం పొందిన తర్వాత గ్రేటర్ తిరుపతి ఏర్పడనుంది.గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలు తాత్కాలికంగా వాయిదా వేయాలని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. చంద్రగిరి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేల అభిప్రాయాలు తెలుసుకుని, మరిన్ని పంచాయతీలను విలీనం చేయాలని కోరారు. అయితే వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు దీనికి అంగీకరించలేదు.. వారు వెంటనే ఓటింగ్‌కు డిమాండ్ చేశారు. మేయర్ శిరీష కో ఆప్షన్ సభ్యులు, ఎంపీ, ఎమ్మెల్సీల అభిప్రాయాలను సేకరించారు. ఎక్కువమంది సభ్యులు గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనకు మద్దతు ఇవ్వడంతో మెజారిటీ సభ్యుల ఆమోదంతో గ్రేటర్ ప్రతిపాదనలను ఆమోదించినట్లు మేయర్ శిరీష ప్రకటించారు.తిరుపతి నగరం గ్రేటర్‌గా మారనుంది. ప్రస్తుతం 30 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న తిరుపతి, గ్రేటర్‌గా మారితే 284 చదరపు కిలోమీటర్లకు విస్తరిస్తుంది. జనాభా కూడా 4.50 లక్షల నుండి 7.50 లక్షలకు పెరుగుతుంది. వార్షిక ఆదాయం రూ.149 కోట్ల నుండి రూ.182 కోట్లకు చేరుకుంటుంది. చంద్రగిరి, రేణిగుంట వంటి పెద్ద పంచాయతీలు తిరుపతిలో కలిసిపోతాయి. నగరం విమానాశ్రయం దాటి, వికృతమాల వరకు విస్తరించనుంది. ఈ విస్తరణతో తిరుపతి మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఈ మార్పులతో తిరుపతి రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. అయితే గ్రేటర్ తిరుపతి ఏర్పాటు విషయంలో భౌగోళికంగా ప్రజలకు గానీ, అధికార యంత్రాంగానికి గానీ అసౌకర్యం కలగని రీతిలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆ మేరకే గ్రేటర్ తిరుపతికి ప్రతిపాదనలు పంపారు.

## ఎయిత్ క్లాస్ అమ్మాయికి వర్జినిటీ టెస్ట్
## మదరసాలో అరచాకం

లక్నో, అక్టోబరు 29, మన దేశంలో ఫెమినిస్టులు చాలా ఎక్కువ. మహిళల హక్కులకు భంగం కిలిగినా, దాడులు జరిగినా, హక్కులకు భంగం కలిగినా రోడ్లపైకి వస్తారు. అయితే ఈ విషయంలోనూ వివక్ష చూపడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. పెమినిస్టులకు కులం, మతం ఉండకూడదు. కానీ, ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో ఓ మదరసాలో చోటుచేసుకున్న ఘటన దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. విద్య హక్కుల చట్టం, బాలల రక్షణ చట్టాలు ఉన్నప్పటికీ, ఒక 13 ఏళ్ల బాలికపై విధించబడిన అవమానకర నిబంధన సామాజిక చైతన్యానికి తలతిప్పే సంఘటనగా నిలిచింది. కానీ ఫెమినిస్టులు కనీసం నోరు మెదపడం లేదు.మదరసాలో ఓ బాలిక 8వ తరగతి చదువుతోంది. వేసవి సెలవుల్లో ఆమె తన కుటుంబంతో కలిసి పర్యనకు వెళ్లింది. తర్వాత తండ్రి పాఠశాలకు తీసుకెళ్లాడు. 8వ తరగతి పీజు చెల్లించాడు. కానీ మదరసా నిర్వాహకులు బాలికను తిరిగి పాఠశాలకు చేర్చుకునే ముందు 'వర్జినిటీ టెస్ట్ సర్టిఫికేట్' సమర్పించాలని సూచించడం తీవ్ర దుమారానికి దారితీసింది. గ్రామీణ కుటుంబానికి చెందిన ఆ బాలిక తండ్రి చెల్లించాల్సిన ఫీజులు కూడా పూర్తిగా చెల్లించాడు. కానీ అడ్మిషన్ ఇన్‌చార్జ్ షాజహాన్ ఆ సర్టిఫికేట్ లేకుండా చేర్చుకోవడాన్ని నిరాకరించాడు. తండ్రి బతిమిలాడినా యాజమాన్యం మార్పు లేకుండా మొండి వైఖరిని ప్రదర్శించింది. చివరికి టీసీ కోసం రూ.500 వసూలు చేసి కూడా ఇవ్వకపోవడంతో విద్య మధ్యలో నిలిచిపోయింది. విసిగిపోయిన తండ్రి తన బాధను సోషల్ మీడియాలో పంచుకోగా, విషయం రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి వెళ్లింది.ప్రభుత్వం వెంటనే స్పందించి షాజహాన్‌ను అరెస్ట్ చేసింది. యాజమాన్యంపై పోక్సో చట్టం కింద కేసు నమోదు అయింది. మహారాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్‌పర్సన్ దేశవ్యాప్తంగా మదరసాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయో తెలుసుకోవడానికి విచారణ కమిటీని నియమించారు. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం కూడా రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు ప్రారంభించింది.దేశంలో ప్రతి చిన్న సంఘటనపైనా స్వరం వినిపించే ఫెమినిస్టు వర్గం ఈ ఘటనపై అసాధారణ నిశ్శబ్దాన్ని ప్రదర్శించింది. మహిళల హక్కులు, భద్రతలపై సాధారణంగా గళం విప్పే సంఘాలు ఈ ఘటనపై ఒక్క ప్రకటన కూడా చేయకపోవడం జనాభిప్రాయాన్ని కలవరపెట్టింది. ఫెమినిజం అనేది కేవలం రాజకీయ, సమాజంలో కొందరిని విమర్శించడానికేనా? లేక నిర్దోష బాలికల హక్కుల రక్షణకూ సమానంగా వర్తించదా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.మొరాదాబాద్ ఘటన మన సమాజానికి ఒక కఠిన పరీక్ష. బాధితురాలు ఒక చిన్నారి అయినప్పటికీ, పెద్దస్థాయి ప్రతిస్పందన లేకపోవడం మన న్యాయవ్యవస్థ, మానవతా బలం పట్ల ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఫెమినిస్టు ఉద్యమాలు భవిష్యత్తులో ఈ తరహా సంఘటనలపై తమ దృష్టి సారిస్తేనే స్త్రీ స్వాతంత్ర్యానికి నిజమైన విలువ లభిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

# కీలక దశకు ఉప ఎన్నిక పోరు

హైదరాబాద్, అక్టోబరు 29, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ విజయం సాధించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక చర్యలు చేపట్టారు. ప్రతి డివిజన్‌కు మంత్రులు బాధ్యతలు కేటాయించారు. రహమత్‌నగర్ డివిజన్ బాధ్యతలను కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేపట్టనున్నారు. బోరబండ డివిజన్ సీతక్క, మల్లు రవి.. వెంగళరావునగర్‌లో తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి.. సోమాజిగూడలో శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్.. షేక్‌పేట్‌లో కొండా సురేఖ, వివేక్.. ఎర్రగడ్డలో దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు.. యూసుఫ్‌గూడలో ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌కు బాధ్యతలు అప్పగించారు.తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక పోరు కీలక దశకు చేరుకుంది. గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ తమ ప్రచారంలో వేగాన్ని గణనీయంగా పెంచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల వ్యూహంలో భాగంగా, నియోజకవర్గంలోని డివిజన్ల వారీగా సీనియర్ మంత్రులకు ప్రచార బాధ్యతలను అప్పగించారు. మంత్రులను ముఖ్య ప్రచారకులుగా నియమించి.. అన్ని ప్రాంతాలను ముమ్మరంగా కవర్ చేసేలా నిర్ణయం తీసుకుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ ప్రచార బృందాలను పర్యవేక్షిస్తున్నారు. మంత్రులకు అప్పగించిన డివిజన్ల వారీగా ప్రచార బాధ్యతలు ఇలా ఉన్నాయి. షేక్ పేట డివిజన్‌లో ప్రాంతంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి , కొండా సురేఖ ప్రచార బాధ్యతలు స్వీకరించారు. యూసుఫ్ గూడ డివిజన్ ప్రాంతంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

# సొంత జిల్లాపై ఫుల్ ఫోకస్


తిరుపతి, అక్టోబరు29, మ్మడి చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అంతర్గత సంక్షోభంలో కూరుకుపోయాయి. అధికారంలోకి వచ్చి నెలలు గడిచినా, స్థానిక నాయకత్వం కొరవడడం, ముఖ్యంగా ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించడం పార్టీ క్యాడర్‌ను కలవరానికి గురిచేస్తోంది. తంబళ్లపల్లి, తిరుపతి, సత్యవేడు, పుంగనూరు? ఇలా ప్రతి నియోజకవర్గంలోనూ ఇన్‌ఛార్జ్‌ల పనితీరుపై క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉందట. అధికారం ఉన్నా తమను తాము రక్షించుకోలేని స్థితిలో ఉన్నామంటూ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. ఈ నేపథ్యంలో జిల్లాలో పార్టీని మళ్లీ గాడిలో పెట్టేందుకు అధినేత చంద్రబాబు ఏ మేరకు కఠిన నిర్ణయాలు తీసుకుంటారనే దానిపైనే ఉమ్మడి చిత్తూరు భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఇన్‌ఛార్జ్‌ల నియామకం, పనితీరపై అసంతృప్తి:. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయిలో తీవ్రమైన నాయకత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ఇన్‌ఛార్జ్‌ల నియామకం, వారి పనితీరుపై పార్టీ క్యాడర్ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నదట. నాలుగు కీలక నియోజకవర్గాల్లో పరిస్థితి 'చుక్కాని లేని నావ' వలె మారిందట. ఈ సంక్షోభానికి ప్రధాన కారణం, ఇతర పార్టీల నుంచి అరువు తెచ్చుకున్న నేతలకు కీలక పదవులు ఇవ్వడం, వారు లోకల్ నాయకులను విస్మరించి, తమ సొంత కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వడమేనని క్యాడర్ ఆరోపిస్తోంది. శంకర్ యాదవ్, దొరస్వామి నాయుడు ప్రయత్నాలు:. తంబళ్లపల్లి నియోజకవర్గంలో పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారింది. గత ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి టీడీపీలో చేరి టికెట్ పొందిన జయచంద్రారెడ్డి ఇటీవలే నకిలీ మద్యం వ్యవహారంలో చిక్కుకోవడంతో పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. ఆయన పార్టీలో చేరిన సమయంలోనే స్థానిక క్యాడర్ తీవ్రంగా వ్యతిరేకించినా, కడప జిల్లాకు చెందిన కొందరు నేతల సహకారంతో టికెట్ సంపాదించారట. గత 16 నెలలుగా ఆయన పార్టీ శ్రేణులను అనేక ఇబ్బందులకు గురిచేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇన్‌ఛార్జ్ నియామకం కంటే, సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని స్థానిక క్యాడర్ పట్టుబడుతోందట. మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్ రెడ్డి తిరిగి వస్తారని ప్రచారం జరుగుతున్నా, గతంలో ఆయన చంద్రబాబుపై చేసిన విమర్శల కారణంగా టీడీపీ కార్యకర్తలు అంతగా ఇంట్రెస్ట్ చూపట్లేదట. మరోవైపు, శంకర్ యాదవ్, తెలుగు యువత నాయకుడు కట్టా దొరస్వామి నాయుడు ఇన్‌ఛార్జ్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తుండగా, క్యాడర్ మాత్రం ద్విసభ్య కమిటీ ఏర్పాటు చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని కోరుకుంటోందట. త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్:. తిరుపతి నియోజకవర్గంలో కూడా ఇదే విధమైన నాయకత్వ శూన్యత నెలకొని ఉందట. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నప్పటికీ, ఆమెకు సహకరించే నాయకత్వం లేకపోవడంతో ఆమె ప్రయత్నాలు ఫలించడం లేదు. చాలామంది నాయకులు ఇన్‌ఛార్జ్ పదవి కోసం ప్రయత్నించి, ఆశలు వదులుకుని సైలెంట్ అయ్యారు. ఇక్కడ జనసేన ఎమ్మెల్యే ఉండటం, అధిక సంఖ్యలో వైసీపీ నుంచి వచ్చిన కార్పొరేటర్లు జనసేన వైపు మొగ్గు చూపడం పార్టీని బలహీనపరుస్తోంది. దీనికి తోడు, నగర పాలక సంస్థలో అవినీతి, దందాలు పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు అల్లాడుతున్నారు, ఫలితంగా టీడీపీ క్యాడర్ తీవ్రమైన మానసిక క్షోభకు లోనవుతోందట. ఈ పరిస్థితుల దృష్ట్యా, క్యాడర్ త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తోందట. జె.బి. శ్రీనివాస్, మబ్బు నారాయణ రెడ్డి, దంపూరి భాస్కర్ యాదవ్ లతో కూడిన కమిటీ ఏర్పాటు చేస్తే మూడు బలమైన సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం లభించి, పార్టీ బలోపేతం అవుతుందని వారి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ ఇన్‌ఛార్జ్‌ల నియామకంలో కూడా బలహీనులను పెట్టారనే విమర్శలున్నాయి. సత్యవేడులో కన్వీనర్‌గా శ్రీపతి బాబు తొలగింపు:. సత్యవేడులో పరిస్థితి మరింత విచిత్రంగా ఉంది. ఎన్నికల ముందు వైసీపీ నుంచి వచ్చి, అందరి వ్యతిరేకత మధ్య విజయం సాధించిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలం తర్వాత జరిగిన పరిణామాలతో ఇరుక్కుపోయారు. ముఖ్యంగా గ్రావెల్ మాఫియా చేసిన కుట్ర, ఓ మహిళా టీడీపీ నాయకురాలితో ఆయన వీడియో బయటకి రావడం వంటి వాటితో పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత శ్రీపతి బాబును కన్వీనర్‌గా నియమించినప్పటికీ, అధిష్టానం ఆయన్ను తొలగించి కాంట్రాక్టర్ శంకర్ రెడ్డిని ప్రోగ్రామ్ కన్వీనర్‌గా నియమించింది.. ఆయనే ఇన్‌ఛార్జ్‌గా చెప్పుకుంటున్నారు. శంకర్ రెడ్డి పార్టీలో చేరిన వెంటనే తన సామాజిక వర్గాన్ని మొత్తం పార్టీలోకి చేర్చి, వారికి అన్ని వ్యవహారాలు అప్పగించడంతో స్థానిక టీడీపీ క్యాడర్ తీవ్ర స్థాయిలో అగ్రహం వ్యక్తం చేస్తోంది. తాజాగా, ఓ దేవాలయం ధర్మకర్తల నియామకంలో వివాదస్పద మాజీ టీటీడీ బోర్డు మెంబర్ శేఖర్ రెడ్డి అనుచరుడికి అవకాశం కల్పించడం, అనేక కేసులు ఉన్న వ్యక్తిని చైర్మన్‌గా నియమించడం మరింత వివాదాన్ని రేపింది. ఇక్కడ కూడా తంబళ్లపల్లి మాదిరిగానే భవిష్యత్తులో పార్టీకి నష్టం చేకూర్చవచ్చని క్యాడర్ ఆందోళన చెందుతోంది. కోల్డ్ స్టోరేజ్‌లో పార్లమెంటరీ అధ్యక్షుల నియామకం:. ప్రతిష్టాత్మకమైన పుంగనూరు నియోజకవర్గంలోనూ ఇదే సమస్య తలెత్తింది. ఇన్‌ఛార్జ్ అయిన చల్లా బాబు రెడ్డి చుట్టూ ఉన్న కోటరీతో స్థానిక కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. గతంలో పార్టీ కోసం నష్టపోయిన, జైళ్లకు వెళ్లిన కార్యకర్తలను ఏమాత్రం పట్టించుకోకుండా, ఆయన కోటరీ తమను ఇబ్బంది పెడుతోందని, ముఖ్యంగా వైసీపీలో తమపై దాడులు చేసిన వారికి అండగా నిలుస్తోందని ఆరోపణలు వచ్చాయి. గతంలో రామకృష్ణ అనే టీడీపీ కార్యకర్త హత్యను కూడా దీనికి నిదర్శనంగా చూపుతున్నారు. అధికారం చేతికి వచ్చినా, కార్యకర్తలు తమ అధికార దర్పం చూపించుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని తెలుస్తోంది. పార్లమెంటరీ అధ్యక్షుల నియామకం కూడా కోల్డ్ స్టోరేజ్‌లో ఉండిపోయింది. మొత్తం మీద, ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి మంత్రి ప్రాతినిధ్యం లేకపోవడం, సీనియర్ నాయకులు పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టకపోవడం వంటి పరిస్థితుల్లో, కొత్త ఇన్‌ఛార్జ్‌లు, అధ్యక్షుల నియామకం తర్వాత అయినా తమను పట్టించుకునే వారు ఉంటారని కార్యకర్తలు ఆశగా ఎదురుచూస్తున్నారు

# బీహార్ లో చావో రేవో...

పాట్నా, అక్టోబరు 29, (న్యూస్ పల్స్) బీహార్ లో ఏ పార్టీ గెలుస్తుంది? ఎన్డీఏ తిరిగి అధికారంలోకి వస్తుందా? లేకుంటే మహాఘట్ బంధన్ విజయాన్ని కైవసం చేసుకుంటుందా? ఎన్డీఏ గెలిస్తే ఏమవుతుంది? ఓడిపోతే ఏం జరగనుంది? బీహార్ ఎన్నికలు ఏపీ పై ఎలాంటి ప్రభావం చూపుతాయి? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు ఎన్డీఏ తరపున బీహార్లో ప్రచారానికి వెళ్తానని చెప్పారు. ఎన్డీఏ లో కీలక భాగస్వామి కావడంతో కేంద్ర పెద్దల పిలుపుమేరకు ఆయన బీహార్ ప్రచారానికి వెళ్ళనున్నారు. ఢిల్లీలో చంద్రబాబు ప్రచారం చేశారు. అక్కడ బిజెపి విజయం సాధించింది. అందుకే చంద్రబాబును బిజెపి పెద్దలు ప్రచారానికి పిలిచినట్లు తెలుస్తోంది. మరోవైపు బీహార్ సీఎం నితీష్ కుమార్ తో సైతం చంద్రబాబుకు మంచి సంబంధాలు ఉన్నాయి.బీహార్లో నువ్వా నేనా అన్నట్టు పరిస్థితి ఉంది. ఎన్డీఏ వర్సెస్ మహా ఘట్ బంధన్ గట్టిగానే తలపడుతున్నాయి. ప్రస్తుతానికి చూస్తే మహా ఘట్ బంధన్ దూకుడు మీద ఉంది. ఆ కూటమిలో కీలక భాగస్వామిగా ఆర్జెడి ఉంది. కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ బీహార్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. గత 15 రోజులుగా బీహార్లో విస్తృత ప్రచారం చేశారు. మరోవైపు ఆర్ జెడి నేత తేజస్వి యాదవ్ యువతను తన వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఒక విధంగా చెప్పాలంటే మహాఘట్ బంధన్ గట్టిగానే పోరాటం చేస్తోంది. మరోవైపు నితీష్ కుమార్ గత రెండు దశాబ్దాలుగా బీహార్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన విషయంలో ప్రజల నుంచి వ్యతిరేకత వస్తే మాత్రం ఎన్డీఏకు ఇబ్బందికరమే.ఒకవేళ ఇక్కడ మహా ఘట్ బంధన్ విజయం సాధిస్తే కాంగ్రెస్ పార్టీకిజవసత్వాలు వస్తాయి. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పుంజుకునే అవకాశం ఉంది. ఆ ప్రభావం ఏపీ పై కూడా ఉండనుంది. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బంది కరం. ఇప్పటికే ఆ పార్టీకి చాలా మంది నేతలు గుడ్ బై చెప్పారు. మరికొందరు కూటమి పార్టీల్లో అవకాశం లేక ఉండిపోయారు. అటువంటి వారంతా కాంగ్రెస్ పార్టీ గూటికి చేరితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బంది కరం. అంతిమంగా అది టిడిపి కూటమికి మేలు చేస్తుంది.మరోవైపు బీహార్లో ఎన్డీఏ కూటమి ఓడిపోతే మాత్రం తెలుగుదేశం వైఖరిలో మార్పు ఖాయం. ఎందుకంటే 2026లో మరికొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. అప్పుడు కూడా బిజెపికి, వాటి మిత్రపక్షాలకు ప్రతికూల ఫలితాలు వస్తే చంద్రబాబు యూ టర్న్ తీసుకునే అవకాశం ఉంది. అయితే అప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బిజెపి ఆప్షన్ గా మారుతుంది. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీకి ఇప్పటివరకు దూరంగా ఉంటూ వస్తోంది వైయస్సార్ కాంగ్రెస్. అదే సమయంలో బిజెపి పట్ల సానుకూలంగా ఉంది. అయితే ఈ పరిణామాలన్నీ బీహార్ ఎన్నికల ఫలితాలపై ఆధారపడి ఉంటాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## భారత అణుశక్తి పితామహుడు హోమి జహంగీర్ బాబా

## -నేడు ఆయన జయంతి




భారత అణుశక్తి పితామహుడు.హోమీ జహంగీర్ భాభా 1909 అక్టోబరు 30 బొంబాయి లో ఒక సంపన్న పార్సీ కుటుంబంలో జన్మించారు. బాబా భారతీయ కేంద్రక భౌతిక శాస్త్రవేత్త, వ్యవస్థాపక డైరక్టరు, టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటాల్ రీసెర్చ్ లో భౌతిక శాస్త్ర అధ్యాపకునిగా పనిచేసాడు.అతనిని "భారత అణు కార్యక్రమానికి పితామహుడు" అని పిలుస్తారు. అతను భాభా అటామిక్ ఎనర్జీ ఎస్టాబ్లిష్మెంట్, ట్రోంబే కు వ్యవస్థాపక డైరెక్టర్. అతని గౌరవార్థం ఆ సంస్థకు భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్ అని పేరు పెట్టారు. భారత అభివృద్ధికి మూలస్తంభాలుగా ఉన్న టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటాల్ రీసెర్చ్, అటామిక్ ఎనర్జీ ఎస్టాబ్లిష్మెంట్ అణ్వాయుధాల సంస్థలకు అతను డైరెక్టర్‌గా పర్యవేక్షించాడు. అతనికి ఆడమ్స్ ప్రైజ్ (1942), పద్మభూషణ (1954) పురస్కారాలు లభించాయి. 1951, 1953?1956లలో అతను భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతికి నామినేట్ చేయబడ్డాడు. భాభా సాధారణంగా భారత అణుశక్తికి పితామహుడిగా గుర్తించబడ్డాడు. అంతేకాకుండా, యురేనియం నిల్వల కంటే దేశంలోని విస్తారంగా లభ్యమవుతున్న థోరియం నిల్వల నుండి శక్తిని వెలికి తీయడంపై దృష్టి సారించే వ్యూహాన్ని రూపొందించిన ఘనత ఆయనకు ఉంది. ఈ థోరియం కేంద్రీకృత వ్యూహం ప్రపంచంలోని అన్ని దేశాల కంటే భిన్నంగా ఉంది. ఈ వ్యూహాత్మక లక్ష్యాన్ని సాధించడానికి భాభా ప్రతిపాదించిన విధానం భారతదేశం యొక్క మూడు దశల అణు విద్యుత్ కార్యక్రమంగా మారింది..1966 జనవరి 24 న మోంట్ బ్లాంక్ సమీపంలో ఎయిర్ ఇండియా ఫ్లైట్ 101 కూలిపోవడంతో హోమి జె. భాభా మరణించాడు.

# పలు చోట్ల తుపాను బీభత్సం



విజయవాడ రెండు తెలుగు రాష్ట్రాల్లో మొంథా తుపాను బీభత్సం సృష్టిస్తోంది. కొన్ని గంటల్లో తీవ్ర వాయుగుండం గా మారి తుపాన్ బలహీనపడ నుంది.శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖ, విజయనగరం అనకాపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు ఉదేరు నదికి వరద నీరు పెరిగింది.వరద నీరు తాకిడి కారణంగా ఉదేరు నదికి గండి పడి పంట పొలాల్లోకి వరద నీరు వస్తోంది. దింతో చాకిపల్లి రైతులు ఆందోళన చెందుతున్నారు.

## యారాడలో విరిగిపడిన కొండ చరియలు



గాజువాక మొంథా తుఫాను కారణంగా యారాడలో కొండ చరియాలు విరిగి పడ్డాయి. ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.మంగళవారం నుండి వర్షం కురస్తుండడంతో ప్రమాదం జరిగింది. యారాడ నుండి సింధియా వస్తున్న వాహనాలు కొద్దీ సేపు నిలిచి పోయాయి.

# వివాదాల్లో మంత్రి జూపల్లి



మహబూబ్ నగర్, అక్టోబరు 29, ఇటీవల తరుచుగా వివాదాల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు ఎందుకు ఉంటున్నారు. ఆయనకు ఆయనే వివాదాలను కోరి తెచ్చుకుంటున్నారా? లేక ఎవరైనా మంత్రిని టార్గెట్ చేశారా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఎందుకు అంటే.. ఇటీవల కొన్ని పత్రికలు మంత్రి జూపల్లి కొన్ని ప్రభుత్వ శాఖలపై ఆర్టీఐ దరఖాస్తులు వేసినట్లుగా వార్తలు ప్రచురించాయి. ప్రధానంగా భూముల కేటాయింపులు, టెండర్లపైనే ఆరా తీసినట్టు అందులో రాసుకొచ్చారు. ఏ భూములు ఎవరికి.. ఏ కంపెనీ ఎంతకు కోట్ చేసిందని కూపీ లాగారని కథనాలు రాశాయి కొన్ని వార్తా పత్రికలు. సమాచారం ఇవ్వకపోతే అధికారులకు దమ్కీలు కూడా ఇచ్చారని రాశాయి. అంతే కాదు భవిష్యత్ ప్రణాళికలో భాగంగానే వివరాలు సేకరిస్తున్నారని.. ప్రచురించాయి. ఇది ప్రభుత్వంలో చర్చకు దారి తీసిందట. సచివాలయంలోనూ దీనిపై గుసగుసలాడుకుంటున్నారట. ఆర్టీఐ అస్త్రాల ఆరోపణలపై రియాక్ట్ అయిన జూపల్లి:. అయితే ఆర్టీఐ అస్త్రాలు.. అనే ఆరోపణలపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్ట్రాంగ్‌గా రియాక్ట్ కావాల్సి వచ్చింది. తనపై పని కట్టుకుని ఒక వర్గం మీడియా, సోషల్ మీడియా దుష్ప్రచారం చేస్తోందని జూపల్లి మండిపడ్డారు. వికృత రాజకీయాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఆర్టీఐ ద్వారా కొన్ని శాఖలకు సంబంధించిన సమాచారాన్ని అడిగించినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని జూపల్లి ఫైర్ అయ్యారు. తన పరువుకు భంగం కలిగించేలా, అప్రతిష్ఠపాలు చేసేందుకు కొందరు ఉద్దేశపూర్వకంగా కుట్ర పన్నుతున్నారన్నారు. ఆ వార్తను ప్రచురించిన సంస్థలు, సోషల్ మీడియా పోస్టుల వెనుక ఉన్న బాధ్యులైన వ్యక్తులపై పరువు నష్టం దావా దాఖలు చేస్తానంటు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు మంత్రి జూపల్లి. టెండర్ల ప్రక్రియలో జూపల్లి, రిజ్వీకి మధ్య వార్ :. ఇలా వివాదాల నేపథ్యంలో మంత్రి జూపల్లిని టార్గెట్ చేస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎక్సైజ్ శాఖలో దాదాపు 100 కోట్ల విలువైన హై-సెక్యూరిటీ హోలోగ్రామ్ లేబుల్స్ టెండర్ల ప్రక్రియలో మంత్రి జూపల్లికి, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీకి మధ్య తీవ్ర విభేదాలు వచ్చాయి. రిజ్వీ ఉద్దేశపూర్వకంగా టెండర్ల ప్రక్రియను ఆలస్యం చేశారని, దాని వల్ల పాత వెండర్‌కే ప్రయోజనం కలుగుతోందని జూపల్లి ఆరోపించారు. మంత్రి ఆదేశాలను పట్టించుకోలేదనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, రిజ్వీ వీఆర్ఎస్ తీసుకున్నారు. ఈ వ్యవహారంలో మంత్రి పాలనాపరమైన జోక్యం, అధికారిపై చర్య తీసుకోవాలని పట్టుబట్టడం తీవ్ర చర్చకు దారితీసి వివాదానికి కారణమైంది. రిజ్వీ ఎఖీూ తీసుకున్న వివాదంలో, మంత్రి జూపల్లి కృష్ణారావు సీఎస్‌కు లేఖ రాయడం, వీఆర్ఎస్‌ను అడ్డుకోవాలని ప్రయత్నించడం వంటి చర్యలు చర్చనీయాంశమయ్యాయి. ఈ పరిణామంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులను వేధిస్తోందని, మంత్రి అవినీతి సొమ్ము పంపకాల విషయంలో గొడవ పడుతున్నారని తీవ్ర ఆరోపణలు చేసింది. మంత్రి నేరుగా ఆర్టీఐకి దరఖాస్తు చేయ వచ్చా? జనరల్‌గా ఓ మంత్రి ప్రభుత్వంలోని ఇతర శాఖలపై లేదా సొంత శాఖపై ఆర్టీఐ దరఖాస్తులు వేయడం అనేది జరగదు. ఎందుకు జరగదు అంటే.. మంత్రులు ప్రభుత్వంలో అంతర్భాగం. వారికి తమ శాఖలకు లేదా ఇతర శాఖలకు సంబంధించిన సమాచారాన్ని పొందడానికి ప్రత్యేక ఛానల్ ఉంటుంది. నేరుగా శాఖ కార్యదర్శులను పిలిచి, ఫైళ్లను అడిగి, లేదంటే అధికారిక నోట్ ఫైలింగ్ ద్వారా సమాచారాన్ని పొందవచ్చు. ఓ మంత్రి కామన్ పబ్లిక్‌లాగా ఆర్టీఐని ఆశ్రయించారంటే.. అది ఇంపాజిబుల్ అనే చెప్పాలి. దీన్నిబట్టి.. చూస్తే.. మంత్రి జూపల్లి ప్రభుత్వానికి భారీగా ఆదాయం తెచ్చిపెట్టే.. కీలకమైన శాఖలు నిర్వహిస్తున్నారు. మొన్నటి రిజ్వీ ఎఖీూ వివాదాన్ని బీఆర్ఎస్ పొలిటికల్ గా వాడుకుంది. మంత్రులపై అవినీతి ఆరోపణలు కూడా చేశారు. ఇలా మళ్లీ జూపల్లిని కార్నర్ చేయాలనే స్కెచ్ బీఆర్ఎసే వేసింది అంటున్నారు మంత్రి అనుచరులు. ఏదిఏమైనా మంత్రి జూపల్లి ఇలా.. వరుస వివాదాల్లో ఇరుక్కోవడం అటు పార్టీకి.. ఇటు ప్రభుత్వానికి కొంత ఇబ్బందిగా మారిందని మాత్రం చెప్పవచ్చు. దీనిపై జూపల్లి ఎంతవరకు వెళ్తారనేది తెలియాల్సి ఉంది

# వందేభారత్ స్లీపర్ రెడీ...

చెన్నై, అక్టోబరు 29, భారతదేశంలో మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ రైలు ప్రారంభానికి సిద్ధమవుతోంది. ప్రయాణికుల సౌకర్యార్థం భారత రైల్వే ఈ స్లీపర్ ట్రైన్‌ను అత్యానిధునిక హంగులతో తీర్చిదిద్దింది. దూర ప్రయాణాలు చేసే ప్రయాణికులకు విలాసవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించేలా విమానాల స్ఫూర్తితో కూడిన ఇంటీరియర్‌లు, ఆధునిక సౌకర్యాలు, మెరుగైన భద్రతా వ్యవస్థలతో ప్రీమియం అనుభవాన్ని అందిచేలా క్యాబిన్‌ను డిజైన్ చేసింది. అయితే వందేభారత్ స్లీపర్ కోచ్‌లోని ఫస్ట్‌క్లాస్ క్యాబిన్‌కు సంబంధించిన నమూనా వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈ నమూనా వీడియోలో ఫస్ట్-క్లాస్ స్లీపర్ క్యాబిన్‌లు, ఎర్గోనామిక్ సీటింగ్, ఆటోమేటిక్ డోర్లు, రీడింగ్ లైట్లు, వై-ఫై కనెక్టివిటీ, జూః ఛార్జింగ్ పాయింట్లు, డిజిటల్ డిస్‌ప్లే ప్యానెల్‌లు, సెన్సార్ ఆధారిత లైటింగ్ ఉన్నాయి. ఇవి నెటిజన్లను ఎంతగానో అకర్షించాయి. ఇది చూడ్డానికి చాలా ప్రీమియంగా కనిపిస్తున్నాయి. చాలా మంది నెటిజన్లు ఈ డిజైన్‌ను ప్రశంసిస్తూ, భారతదేశ ఇంజనీరింగ్ పురోగతిపై గర్వం వ్యక్తం చేశారు. మరికొందరు మాత్రం ప్రజా రవాణాలో అలాంటి లగ్జరీని క్యాబిన్‌లను ఏర్పాటు చేస్తే.. జనాలు వాటిని నాశనం చేస్తారని చెప్పుకొచ్చారు.మరికొందరు ఈ ప్రీమియం సేవలను పొందే అర్హతను నిర్ణయించడానికి క్రెడిట్ స్కోర్ మాదిరిగానే "పౌర స్కోర్" వ్యవస్థను ప్రవేశపెట్టాలని కామెంట్ చేశారు. ఇదిలా ఉండగా భారతదేశపు మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ ట్రైన్‌లో ప్రయాణించేందుకు చాలా మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని మరో వ్యక్తి కామెంట్ చేశారు.ఇక దేశంలో మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ ఢిల్లీ-పాట్నా మార్గంలో నడవనున్నట్టు తెలుస్తోంది. ఈ ట్రైన్ గంటకు 160 కి.మీ వేగంతో నడుస్తుంది. ఈ మొట్టమొదటి వందేభారత్ స్లీపర్ ట్రైన్ 16-కోచ్‌ల కాన్ఫిగరేషన్‌ను కలిగి ఉంటుంది, ఇందులో పదకొండు ౦అ 3-టైర్ కోచ్‌లు, నాలుగు ౦అ 2-టైర్ కోచ్‌లు, ఒక ౦అ ఫస్ట్ క్లాస్ కోచ్ ఉంటాయి, 823 స్లీపర్ బెర్త్‌లతో దాదాపు 1,128 మంది ప్రయాణికులకు వసతి కల్పిస్తుంది.

# పరకామణి కేసు రంగంలోకి దిగిన సీఐడీ

తిరుమల, అక్టోబరు 29, తిరుమల.. కోట్లాది మంది హిందువులకు.. అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం. కోరిన కోరికలు నెరవేర్చిన శ్రీనివాసుడికి.. అత్యంత భక్తిశ్రద్ధలతో కానుకలు సమర్పిస్తారు భక్తులు. వాటిని.. టీటీడీ అధికారుల పర్యవేక్షణలో.. పరకామణిలో లెక్కిస్తారు. ఇలాంటి చోట చోరీ జరగడం.. భక్తుల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. అంతేకాదు.. ఈ చోరీ కేసుని లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవడం సంచలనంగా మారింది. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరగాలని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు ఎప్పటి నుంచో వినిపిస్తున్నాయ్. మొత్తానికి.. మళ్లీ ఇన్నాళ్లకు ఈ కేసులో కదలిక వచ్చింది. ప్రకంపనలు సృష్టించిన పరకామణి వ్యవహారంపై.. సీఐడీ దర్యాప్తునకు ఏపీ హైకోర్టు ఆదేశించింది. చోరీపై నమోదైన కేసుని.. లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడంపై న్యాయస్థానం కీలక ఉత్తర్వులు ఇచ్చింది. చోరీకి పాల్పడిన రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు చేయాలని ఏసీబీని ఆదేశించింది. కేసు రాజీ వ్యవహారంలో టీటీడీ బోర్డు, అధికారుల పాత్రపై దర్యాప్తు చేయాలని స్పష్టం చేసింది. రవికుమార్, ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులు, బ్యాంకు ఖాతాలు పరిశీలించాలని సూచించింది. ఆస్తులు ఎవరి పేర్ల మీదకైనా బదిలీ చేశారా? అనే అంశంపైనా దర్యాప్తు చేయాలని ఆదేశించింది. దీనికి సంబంధించిన రిపోర్టుని.. తదుపరి విచారణలోగా అందించాలని సీఐడీ, ఏసీబీని ఆదేశించింది హైకోర్టు. పూర్తి స్థాయిలో దర్యాప్తు జరపకుండానే రాజీ చేయించారు:. వైసీపీ ప్రభుత్వ హయాంలో.. 2023లో తిరుమల పరకాణిలో చోరీ జరిగింది. దీనిపై.. కేసు నమోదైంది. ఈ ఘటనపై.. అదే ఏడాది టీటీడీ విజిలెన్స్‌కి కూడా ఫిర్యాదు అందింది. ఉద్యోగి రవికుమార్ పెద్దఎత్తున పరకామణిని కొల్లగొట్టారని అందులో తెలిపారు. దీనిపై.. అప్పటి టీటీడీ అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు జరపకుండా.. లోక్ అదాలత్‌లో హడావుడిగా రాజీ చేయించారు. ఈ ఘటనపై.. పిటిషన్ దాఖలు కావడంతో.. హైకోర్టు విచారణకు స్వీకరించింది. పరాకమణిలో భారీగా అక్రమాలు జరిగాయనడానికి.. ఈ ఘటనే ఉదాహరణ అనే వాదనలు కూడా వినిపిస్తున్నాయ్. ఇలా.. పరకామణి చోరీ వ్యవహారం మళ్లీ ప్రకంపనలు రేపుతోంది. తిరుమలలో ఇలాంటి దొంగతనం జరగడం, ఆ కేసుని పక్కదోవ పట్టించడంపై.. భక్తులతో పాటు పౌర సమాజంలోని ప్రముఖులు కూడా తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. ఈ ఒక్క ఘటనతో.. కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని చెబుతున్నారు. రవికుమార్ చేతివాటం ఎలా బయటపడింది? తిరుమల పెద్ద జియ్యంగార్ మఠంలో క్లర్క్‌గా పనిచేసే రవికుమార్.. 2023 ఏప్రిల్ 29న ఎప్పటిలాగే పరకామణిలో స్వామివారికి భక్తులు సమర్పించిన హుండీ కానుకలు లెక్కించేందుకు వెళ్లాడు. అక్కడ.. వెంకటేశ్వరస్వామికి కానుకగా వచ్చిన అమెరికన్ డాలర్లలో.. రవికుమార్ 900 డాలర్లు దొంగిలించాడు. వాటిని దాచుకొని బయటకు తీసుకెళ్తుండగా.. టీటీడీ విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్‌కు దొరికిపోయారు. రవికుమార్ దగ్గర్నుంచి 72 వేల విలువైన అమెరికన్ డాలర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీపై.. తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రవికుమార్‌పై.. ఒయూా సతీశ్ కుమార్ ఫిర్యాదు చేశారు. దాని ఆధారంగా.. అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తర్వాత విచారణలో భాగంగా రవి కుమార్ దగ్గర్నుంచి.. అమెరికన్ డాలర్లను స్వాధీనం చేసుకున్నారు. మే 19న టీటీడీకి తనకు చెందిన 7 ఆస్తులను దానం చేస్తానని ప్రతిపాదించారు. అయితే.. వాటి విలువ కోట్లలో ఉంది. ఆస్తులు దానం చేయాలంటే.. వాటి వివరాలను పత్రికల్లో ప్రచురించి.. ఎవరికీ అభ్యంతరం లేకపోతేనే తీసుకోవాల్సి ఉంటుంది. కానీ.. ప్రకటన ఇచ్చేంత సమయం లేదని, దాని నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరడంతో.. బోర్డు అంగీకారం తెలిపింది. త్వరగా ప్రక్రియ ముగించేందుకు కారణాలు మాత్రం చెప్పలేదు. ఆ ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువే 14 కోట్లు ఉంది. కానీ.. రవికుమార్ దొంగిలించింది కేవలం 70 వేల విలువైన.. అమెరికన్ డాలర్లు మాత్రమే. ఆ తర్వాత విజిలెన్స్ అధికారి సతీశ్, చోరీకి పాల్పడిన రవికుమార్ లోక్‌అదాలత్‌కు వెళ్లారు. సమస్యని తామే పరిష్కరించుకుంటామని అనుమతి తీసుకున్నారు. అయితే.. పోలీసుల ఒత్తిడితోనే తాను రాజీకి అంగీకరించినట్టు సతీశ్ చెబుతున్నారు. ఎవరి సాయం లేకుండానే రవికుమార్ చోరీ చేశాడా? లోక్ అదాలత్‌లో కాంప్రమైజ్ అయ్యేందుకు సతీశ్ కుమార్‌కి ఎలాంటి అధికారాలు లేవు. లోక్ అదాలత్‌లో కాంప్రమైజ్ అవ్వాలంటే.. నిందితుడు, ప్రాపర్టీ ఓనర్ ఇద్దరూ ఒప్పుకొని తీరాలనే వాదన బలంగా వినిపిస్తోంది. కానీ.. ఇక్కడ ఓనర్ సతీశ్ కాదు. అతను కేవలం విజిలెన్స్ అధికారి మాత్రమే. ఒరిజినల్ ఓనర్.. ఆ వేంకటేశ్వరస్వామియే. అలాంటప్పుడు.. సతీశ్ ఎలా కాంప్రమైజ్ అవుతారనే ప్రశ్నలు వస్తున్నాయి. సతీశ్ కుమార్‌కు కాంప్రమైజ్ చేసే అధికారమే లేదంటున్నారు. అందువల్ల.. ఈ చోరీ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయించాలనే డిమాండ్లు వస్తున్నాయి. 2023 ఏప్రిల్‌లో.. రవికుమార్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌లోనూ సాధారణ దొంగతనంగానే చూపారు. 2023 మే 30న.. ఈ కేసులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. రవికుమార్, ఆయన భార్య.. 2023 జూన్ 13న 7 ఆస్తులను స్వామివారికి దానం ఇచ్చారు. దాదాపు 20 ఏళ్లుగా శ్రీవారి సన్నిధిలో పనిచేస్తున్న వ్యక్తి దొంగతనానికి పాల్పడితే.. నమ్మకద్రోహం కింద కేసు పెట్టాలి కానీ.. ఎఫ్ఐఆర్ చాలా సాధారణంగా ఉందనే వాదన వినిపిస్తోంది. అసలు.. డబ్బు లెక్కించే స్థానంలో లేని రవికుమార్ దగ్గరకి డాలర్ల కట్ట ఎలా వచ్చింది? ఎవరి సాయం లేకుండానే ఇదంతా జరిగిందా? 2023 ఏప్రిల్‌లో దొంగతనం జరిగితే.. సెప్టెంబరు నాటికి ఎలా రాజీ చేశారు? పాలకవర్గం అనుమతి లేకుండా లోక్ అదాలత్‌తో.. ఎలా రాజీకి అనుమతి అడిగారు? అయినా.. వంద కోట్ల ఆస్తులున్న వ్యక్తి.. క్లర్క్‌గా పనిచేయడమేంటి? అనేది కూడా ఇప్పుడు చర్చకు వస్తోంది. పరకామణిలో చోరీ కేసును కదిలిస్తే.. లెక్కలేనన్ని డౌట్స్ వస్తున్నాయ్. స్వామివారి కానుకని దొంగిలించిన వ్యక్తితో.. రాజీ కుదర్చడమేంటి? నష్టపరిహారం కింద.. ఆస్తుల్ని రాసివ్వమనడమేంటి? చోరీ చేసిన వ్యక్తికి.. సరైన శిక్ష పడకుండా కేసు నుంచి తప్పించడమేంటి? ఇలా.. ఎన్నో సందేహాలున్నాయ్? అప్పట్లో.. కొందరు రాజకీయ పెద్దలు.. రవి కుమార్ కేసుల పాలవకుండా రక్షించారనేదే ఆరోపణలు కూడా ఉన్నాయ్. ఇలాంటి ఘటనలతో.. తిరుమలపై భక్తుల నమ్మకం సన్నగిల్లకుండా.. టీటీడీ ఎలాంటి చర్యలు చేపట్టాలి? హుండీ నుంచి ఎంత డబ్బు మాయమైందనే దానిపై దర్యాప్తు:. పరకామణిలో చోరీ వ్యవహారం సృష్టించిన ప్రకంపనలు అంతా ఇంతా కాదు. తిరుమల లాంటి గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంలోనే ఇలాంటి దొంగతనం జరిగితే.. మిగతా ఆలయాల్లో పరిస్థితులు ఎలా ఉంటాయనే ప్రశ్న తలెత్తుతోంది. హుండీ కానుకల లెక్కింపులో.. అన్ని రకాల పర్యవేక్షణ ఉండగా కూడా.. ఇలాంటి దొంగతనం ఎలా చేయగలిగారనేదే మేజర్ డౌట్. ఎందుకంటే.. తిరుమల శ్రీనివాసుడికి ప్రతిరోజూ భారీ ఎత్తున విరాళాలు వస్తుంటాయ్. అందులో.. ఇంకెన్ని అక్రమాలు జరుగుతున్నాయనే సందేహం తలెత్తుతోంది. అయినప్పటికీ.. రవికుమార్ ఈ దొంగతనం ఎలా చేయగలిగారు? ఎవరో సహకరిస్తేనే.. దొంగతనం చేశారనే అనుమానం బలపడుతోంది. దీని వెనక ఎవరున్నారు? స్వామివారి హుండీ నుంచి మొత్తం ఎంత డబ్బు మాయమైందనే దానిపైనా దర్యాప్తు జరగాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయ్. పరకామణి చోరీ వ్యవహారం పై పెద్ద కథే ఉందంటున్నారు:. పరకామణిలో చోరీ వ్యవహారం కేవలం.. 72 వేల విలువ చేసే డాలర్లకు సంబంధించింది కానే కాదు. దీని వెనుక.. చాలా పెద్ద కథే ఉందంటున్నారు. రవికుమార్ కొన్నేళ్లుగా పరకామణి నుంచి డాలర్లు దొంగిలిస్తున్నాడనే ఆరోపణలున్నాయ్. అతనికి మిగతా వాళ్లలా తనిఖీలు ఉండకపోవడం.. కలిసొచ్చింది. అలా.. డాలర్లను మార్చి.. కోట్లు వెనకేసినట్లు తెలుస్తోంది. కేవలం 72 వేల విలువైన అమెరికన్ డాలర్ల కోసమైతే.. తన ఆస్తుల్ని టీటీడీకి రాసివ్వడు. కేసును ఎదుర్కొంటాడు. బెయిల్ కూడా త్వరగానే వచ్చేస్తుంది. అయినప్పటికీ.. కోట్లు విలువ చేసే ఆస్తుల్ని రాసిచ్చేశాడంటే.. కచ్చితంగా లోపాయికారిగా కొందరు పెద్దలకు డబ్బులు, ఆస్తులు ముట్టజెప్పాడనే ప్రచారం జరుగుతోంది. చోరీకి పాల్పడిన వ్యక్తి ఆస్తుల్ని.. టీటీడీకి రాయించేశాం కాబట్టి.. అతని మీద కేసులవీ వద్దని.. లోక్ అదాలత్‌లో రాజీ చేశారు. అసలు.. ఓ నిందితుడు విరాళం ఇస్తే అప్పటి టీటీడీ పెద్దలు ఎలా తీసుకున్నారు? శ్రీనివాసుడి పరకామణిలో కొట్టేసిన విదేశీ కరెన్సీతో సంపాదించిన కోట్లు విలువ చేసే ఆస్తుల్ని.. మళ్లీ శ్రీవారికే విరాళం ఇవ్వడమేంటి? టీటీడీ విజిలెన్స్ అధికారులపై పోలీసులు ఎందుకు ఒత్తిడి తెచ్చారు? ఈ వ్యవహారాన్ని వెనకుండి నడిపించిందెవరు? అయినా.. ఓ దొంగతనం కేసులో నష్టపరిహారం కట్టించడమేంటి? పోలీసులు కూడా బలహీనమైన సెక్షన్లు ఎందుకు పెట్టాల్సి వచ్చింది? ఇవే ప్రశ్నలు.. అన్ని వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయ్. అధికారుల పాత్రపై దర్యాప్తు చేయాలని హైకోర్టు స్పష్టం:. టీటీడీ ఉద్యోగులు, అధికారులపై భక్తులు ఎంతో నమ్మకం ఉంచుతారు. అలాంటి చోట.. చోరీ జరగడం, లోక్ అదాలత్ ద్వారా కేసు రాజీ కుదర్చడం, పూర్తి స్థాయి విచారణ జరగకుండా అడ్డుకున్నారనే ఆరోపణలు రావడం.. టీటీడీ నైతికతపై ప్రశ్నల్ని లేవనెత్తుతాయ్. ఇలాంటి ఘటనలు.. ఆలయ నిర్వహణలో పారదర్శకత లోపించిందనే భావనని కలగజేస్తాయ్. పూర్తిగా దైవకార్యానికే అంకితం కావాల్సిన వ్యవస్థలో.. అవకతవకలు జరుగుతున్నాయంటే.. భక్తుల విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంటుందనే చర్చ జరుగుతోంది. ఈ కేసులో.. ఏపీ హైకోర్టు సీఐడీ దర్యాప్తునకు ఆదేశించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పవిత్ర క్షేత్రంలో జరిగిన వ్యవహారంలో.. చట్టం తన పని తాను చేస్తుందనే భరోసానిస్తుంది. చోరీకి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవడంతో పాటు, కేసుని లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవడంలో.. టీటీడీ బోర్డు సభ్యులు గానీ, అధికారుల పాత్ర గానీ ఏమైనా ఉందా? అనే విషయంపైనా.. దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. స్వామి వారి సేవ , హుండీ లెక్కింపులో పాల్గొనే వారికి ట్రైనింగ్:. ముఖ్యంగా.. పరకామణిలో చోరీ ఘటనతో ఒక విషయం మాత్రం క్లియర్‌గా అర్థమవుతోంది. టీటీడీ మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది. హుండీ లెక్కింపు ప్రక్రియ, ఉద్యోగుల పర్యవేక్షణ, అంతర్గత విజిలెన్స్ వ్యవస్థని.. మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాదు.. స్వామి వారికి సేవ చేసేవారికి, హుండీ లెక్కింపులో పాల్గొనే వారికి కచ్చితంగా ట్రైనింగ్ ఇవ్వాలనే సూచనలు కూడా చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని శ్రీనివాసుడి భక్తులు చెబుతున్నారు. స్వామివారి హుండీ డబ్బులు ముట్టుకోవాలంటేనే భయపడే విధంగా.. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలంటున్నారు. నేరచరిత్ర ఉన్నవాళ్లెవరూ.. ఆధ్యాత్మిక క్షేత్రాల్లో ఉండకూడదని చెబుతున్నారు. ఏదేమైనా.. భక్తుల మనోభావాలను పరిగణనలోకి తీసుకొని.. తిరుమల పవిత్రతని పునరుద్ధరించేందుకు.. సీఐడీ దర్యాప్తు ముఖ్యమైన చర్యగా భావిస్తున్నారు

# రజనీ రిటైర్మెంట్...

చెన్నై, అక్టోబరు 29, 74 ఏళ్ళ వయస్సు లో కూడా స్టార్ హీరోలతో సరిసమానంగా బాక్స్ ఆఫీస్ రికార్డ్స్ ని పాన్ ఇండియా లెవెల్ లో బద్దలు కొడుతూ ముందుకు దూసుకెళ్తున్న ఏకైక సూపర్ స్టార్ రజినీకాంత్ మాత్రమే. ఇండియా లో ఎంతో మంది సూపర్ స్టార్స్ రావొచ్చు, వెళ్లొచ్చు, కానీ రజినీకాంత్ లాంటి సూపర్ స్టార్ ని భవిష్యత్తులో మరొకరిని చూడలేము. అలాంటి హిస్టరీ ని క్రియేట్ చేసిన రజినీకాంత్ ఫిల్మోగ్రఫీ కి త్వరలోనే ఎండ్ కార్డు పడబోతుందా అంటే అవుననే అంటున్నాయి కోలీవుడ్ వర్గాలు. ప్రస్తుతం చేతిలో ఉన్న సినిమాలను పూర్తి చేసి, శాశ్వతంగా సినీ కెరీర్ నుండి తప్పుకొని, హిమాలయాల్లో శేష జీవితాన్ని గడపాలని రజినీకాంత్ నిర్ణయం తీసుకున్నట్టు కోలీవుడ్ వర్గాల్లో జోరుగా ఒక ప్రచారం జరుగుతుంది. ఈ ఏడాది రజినీకాంత్ నుండి 'కూలీ' అనే చిత్రం విడుదలైందిఈ సినిమాకు డివైడ్ టాక్ వచ్చినప్పటికీ కూడా 520 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం తర్వాత ఆయన 'జైలర్ 2' చేస్తున్నాడు. శరవేగంగా షూటింగ్ కార్యక్రమాలను జరుపుకుంటున్న ఈ చిత్రం కోసం ఇండియా మొత్తం ఎదురు చూస్తోంది. ఈ సినిమా పూర్తి అయ్యాక, కమల్ హాసన్ తో కలిసి ఆయన ఒక మల్టీస్టారర్ చిత్రం చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసాడు. కథ సిద్ధమైంది,కానీ దర్శకుడు ఎవరు అనే విషయం లో నిన్న మొన్నటి వరకు చిన్నపాటి అయోమయ్యం ఉండేది. మొదట్లో ఈ చిత్రాన్ని లోకేష్ కనకరాజ్ తెరకెక్కిస్తాడని అనుకున్నారు, కానీ ఆయన అందుకు అంగీకరించలేదు. ఆ తర్వాత డ్యూడ్ మూవీ హీరో ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తాడనే ప్రచారం జరిగింది. దీనికి ప్రదీప్ స్పందిస్తూ తన ఫోకస్ మొత్తం ఇప్పుడు నటన పైనే ఉంది, దర్శకత్వం వహించే ఛాన్స్ లేదని తేల్చి చెప్పాడు.ఇప్పుడు రీసెంట్ గా ఈ కాంబినేషన్ ని తెరకెక్కించేందుకు 'జైలర్ 2' డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ ముందుకు వచ్చినట్టు కోలీవుడ్ వర్గాల్లో బలంగా వినిపిస్తున్న వార్త. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. ఈ సినిమా తర్వాతే రజినీకాంత్ తన కెరీర్ కి ముగింపు పలకబోతున్నాడని టాక్. రజినీకాంత్ సినీ కెరీర్ కమల్ హాసన్ తోనే మొదలైంది. అప్పట్లో వీళ్లిద్దరు కలిసి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించాడు. కమల్ హాసన్ హీరో గా నటిస్తే, అందులో రజినీకాంత్ విలన్ గా నటించేవాడు. ఇప్పుడు అదే కమల్ హాసన్ తో కలిసి మల్టీస్టారర్ చిత్రం చేసి తన సినీ కెరీర్ కి టాటా చెప్పే ప్రయత్నం రజినీకాంత్ చేస్తున్నాడని టాక్. ఇదే కనుక నిజమైతే అభిమానుల గుండెలు బద్దలు అయిపోతాయి. చూడాలి మరి ఏమి జరగబోతుంది అనేది.

# ఎరుపు రంగు బట్టలు వేసుకోవద్దు.

అదిలాబాద్, అక్టోబరు 29, తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో పులి సంచారంతో అటవీ శాఖ అప్రమత్తమైంది. ప్రజలు ఎరుపు రంగు దుస్తులు ధరించవద్దని, ఉదయం 10 తర్వాతే బయటకు వెళ్లి, సాయంత్రం 5 లోపు ఇళ్లకు చేరాలని హెచ్చరికలు జారీ చేశారు. పులి దాడి ఘటనలు భయపెడుతుండటంతో, రైతులు, కూలీలు పొలం పనులకు వెళ్లడానికి జంకుతున్నారు. అధికారులు గస్తీ ముమ్మరం చేశారు. ప్రజలు ఒంటరిగా బయటకు వెళ్లవద్దని పులి కనిపిస్తే.. అరవాలని సూచిస్తున్నారు.తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని జిల్లాల ప్రజలకు అటవీ శాఖ అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. వారు ఎరుపు రంగు దుస్తులు ధరించవద్దని సూచించారు. అలానే ఉదయం 10 గంటల తర్వాతే బయటకు వెళ్లాలని.. సాయంత్రం 5 గంటల లోపు ఇళ్లకు చేరాలని సూచిస్తున్నారు. పలు ప్రాంతాల్లో అధికారులు రాత్రింబవళ్లు గస్తీ కాస్తున్నారు. మరి ఈ స్థాయిలో హెచ్చరికలు జారీ చేయడానికి కారణం ఏంటంటే.. ఈ పరిసర ప్రాంతాల్లో పులి సంచరించడం. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని మెట్ ఇంధాని అటవీ ప్రాంతానికి మహారాష్ట్ర సరిహద్దు నుంచి పులులు రాకపోకలు సాగిస్తున్నాయి. 2020 నుంచి ఇలా పత్తి పంట చేతికొచ్చే సమయానికి.. అటవీ ప్రాంతానికి దగ్గర ఉన్న గ్రామాల్లో పులి సంచారం కలకలం రేపుతోంది.పులి.. పశువుల మీదనే కాక.. పొలాల్లో పని చేసే కూలీల మీద కూడా దాడి చేసి చంపేస్తుంది ఈ ఏడాది ఆగస్టు 18న సిర్పూర్ (టి) రేంజి పరిధిలోకి ప్రవేశించిన పులి ఒకటి.. ఆవు మీద దాడి చేసింది. అప్పటి నుంచి ఈ ప్రాంతంలో పులి తన ఉనికిని చాటుకుంటూనే ఉంది. ఒక వారం రోజుల నుంచి ఇది మండలంలోని గెర్రెగూడ, రాస్పెల్లి, సార్సాల పరిసరాల్లో సంచరించిన ఆనవాళ్లు వెలుగులోకి వచ్చాయి.మూడు నెలల క్రితం ఈ ప్రాంతానికి వచ్చిన పులి.. వారం రోజుల నుంచి పెంచికల్‌పేట్, సిర్పూర్(టి), కాగజ్నగర్ అటవీ ప్రాంతంలోని పాతసార్సాల, గెర్రెగూడ, రాస్పెల్లి గ్రామ పరిసరాల్లో సంచరిస్తోంది. పత్తి పంట చేతికి వచ్చిన వేళ.. ఇలా పులి సంచరించడం.. రైతులను భయపెడుతోంది. గతంలో దాడి చేసిన ఘటనలు గుర్తు చేసుకుంటున్న రైతులు, కూలీలు పొలం పనులకు వెళ్లడానికే భయపడుతున్నారు. పులి సంచారం నేపథ్యంలో అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాల్లో రేయింబవళ్లు గస్తీ కాస్తున్నారు. అటవీశాఖ అధికారులు.. రైతులు, కూలీలకు పలు సూచనలు చేస్తున్నారు. జనాలు ఎవరూ ఒంటరిగా పొలాలకు వెళ్లరాదని సూచిస్తున్నారు. పొలం పనులకు, ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారు ఉదయం 10 గంటల తర్వాతే వెళ్లి, సాయంత్రం 5 గంటలలోపే ఇండ్లకు చేరుకోవాలని సూచిస్తున్నారు. అలానే ఎర్రని దుస్తులు ధరించడం వల్ల పులితో ప్రమాదం పొంచి ఉండే అవకాశం ఉంది కనక.. అలంటి రంగు దుస్తులకు దూరంగా ఉండమని చెబుతున్నారు. అలానే పులి కనిపిస్తే.. వెనక్కి తిరిగి పరిగెత్తకూడదని.. పులికి మన వీపు కనిపిస్తే.. వెంబడించే ప్రమాదం ఉంది కనుక.. అలా చేయవద్దని.. పులి కనిపిస్తే పెద్దగా అరవాలని సూచించారు. ప్రమాదం ఉందని, పెద్దగా అరుపులు చేయాలని సూచిస్తున్నారు. వారం రోజులుగా తమ ప్రాంతంలో పులి సంచరిస్తోందని.. పత్తి తీసే సమయంలో ఇలా పులి సంచారం వల్ల కూలీలు పనులకు రావడానికి భయపడుతున్నారని రాస్పెల్లికి చెందిన రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం అటవీ సిబ్బంది గ్రామాల పరిసరాల్లోనే గస్తీ కాస్తున్నట్టు తెలిపారు. ఒంటరిగా ఎవరూ బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు వహిస్తున్నామని అన్నారు.సుమారు 5 సంవత్సరాల క్రితం అనగా.. 2020 నవంబరు 11న చేపలు పట్టడానికి వెళ్లిన వ్యక్తి మీద పులి దాడి చేసి హతమార్చింది. అలానే గత సంవత్సరం అనగా 2024 నవంబర్ 29న గన్నారం గ్రామానికి లక్ష్మి అనే మహిళ చేలో పత్తి తీస్తుండగా.. పులి ఆమె మీద దాడి చేసింది.

# కట్టు, బొట్టు మార్చిన కవిత జయలలిత స్ఫూర్తితో కొత్త ఇమేజ్..?

హైదరాబాద్, అక్టోబరు 29, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె.. కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లిన తర్వాత.. రాజకీయంగా తన శైలిని మార్చుకున్నారు. ఆమె కట్టుబొట్టు, పబ్లిక్ అప్పియరెన్స్ జయలలితను పోలి ఉన్నాయనే చర్చ నడుస్తోంది. గెలుపే లక్ష్యంగా బలమైన మహిళా నాయకురాలిగా నిలదొక్కుకునేందుకు ఆమె ఈ వ్యూహాత్మక అడుగులు వేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. జాగృతి జనం బాట యాత్రలో పాల్గొంటూ.. మహిళా సాధికారత, బీసీ రాజ్యాధికారం అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ఇది ఆమె రాజకీయ భవిష్యత్తుకు కొత్త కోణాన్ని ప్రతిబింబిస్తోంది.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవిత .. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత తన రాజకీయ పయనాన్ని కొత్త కోణంలో ప్రారంభించారు. ఆమె ప్రస్తుత కట్టు, బొట్టు శైలి.. ప్రజా సమక్షంలో ఆమె ఆహార్యం చూస్తుంటే.. తమిళనాడు రాజకీయ చరిత్రలో అమ్మగా గుర్తింపు పొందిన దివంగత ముఖ్యమంత్రి జయలలితను తలపిస్తుందన్న చర్చ తెలంగాణ రాజకీయాల్లో నడుస్తోంది. ఈ మార్పు కేవలం సౌందర్యానికే పరిమితమా లేక జయలలిత తరహాలో బలమైన మహిళా నాయకురాలిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించుకునేందుకు వేసిన వ్యూహాత్మక అడుగా.. అన్నది ప్రస్తుతం రాజకీయ విశ్లేషకుల మధ్య ప్రధాన ప్రశ్నగా మారింది.రాజకీయాలలో దృష్టిపరమైన గుర్తింపు ఎంత ముఖ్యమో జయలలిత నిరూపించారు. ఆమె ప్రత్యేకమైన వస్త్రధారణ, బాడీ లాంగ్వేజ్.. ధైర్యంగా మాట్లాడే ధోరణి ఆమెను ఐకాన్‌గా మార్చాయి. తాజాగా 'జాగృతి జనం బాట యాత్ర'లో కవిత కట్టుబొట్టు, పబ్లిక్ ఇంటరాక్షన్ స్టైల్‌ను గమనించినవారు.. ఆమె జయలలిత ఆహార్యాన్ని రీక్రియేట్ చేస్తున్నారని భావిస్తున్నారు. ఈ విజువల్ పాలిటిక్స్ ద్వారా ఆమె ప్రేక్షకుల మనసుల్లో బలమైన నాయకురాలిగా నిలిచిపోవాలనే ప్రయత్నం చేస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా మహిళా ఓటు బ్యాంకులో బలమైన సెంటిమెంట్‌ను క్రియేట్ చేయాలనే ఉద్దేశంతోనే కవిత ఈ నాయకత్వ శైలిని ఎంచుకున్నారని చర్చ జరుగుతోంది. ఇది మహిళా సాధికారతకు ప్రతీకగా.. సాఫ్ట్ లీడర్ ఇమేజ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.కవిత వేస్తున్న ప్రతి అడుగు.. జనం బాటలో నేరుగా ప్రజలను కలవడం, సాఫ్ట్ స్పీచ్‌తో పాటు విమర్శలు చేయడం.. ఇవన్నీ కూడా 'తాను తిరిగి వచ్చాను.. రాజకీయ ఆట ఇంకా ముగియలేదు' అనే స్పష్టమైన సందేశాన్ని ఇస్తున్నాయి. కవిత తన రాజకీయ ప్రయాణంలో ఇమేజ్ గేమ్‌కే పరిమితం కాకుండా.. బలమైన సామాజిక అజెండాను ఎంచుకున్నారు. ఆమె ప్రధానంగా బీసీల అజెండాను భుజాన వేసుకుంటున్నట్టు కనిపిస్తోంది. రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారంపై ఉన్న బలమైన డిమాండ్‌ను ఉపయోగించుకోవాలని చూస్తున్నారు. తన తండ్రి కేసీఆర్‌తో రాజకీయ విభేదాలు వచ్చినా.. అవినీతి ఆరోపణలు ఎదురైనా, తెలంగాణ అస్తిత్వాన్ని , బీసీ వాదాన్ని ప్రచారం చేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందాలని ప్రయత్నిస్తున్నారు.కవిత గతంలో మహిళా రిజర్వేషన్ల కోసం కృషి చేశారు. ఇప్పుడు ఈ అంశాన్ని మళ్లీ తెరపైకి తీసుకువచ్చి.. బీసీ వాదంతో కలిపి సమపాలనలో ముందుకు తీసుకువెళితే.. మహిళా లోకాన్ని రాజకీయంగా చైతన్యం చేయగలుగుతారని భావిస్తున్నారు. ఏ ఇతర పార్టీలో చేరినా తగిన ప్రాధాన్యత లభించకపోవచ్చు.. అలాగే తండ్రిని విమర్శించాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు. కాబట్టి.. సొంత పార్టీని ఏర్పాటు చేయడం ద్వారా తను అనుకున్న రాజకీయ మార్గంలో వెళ్లడానికి.. రాజకీయ ఉనికిని చాటుకోవడానికి ఇది సరైన మార్గం అని కవిత విశ్వసిస్తున్నట్టు కనిపిస్తోంది.అయితే.. జయలలితకు ఉన్న మాస్ ఇమేజ్ రావాలంటే.. కేవలం కట్టుబొట్టు సరిపోదు, నేరుగా గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి.. ప్రజల కష్ట సుఖాలను పంచుకొని, వారికి కొత్త పరిష్కారాలను చూపించగలిగితేనే మాస్ లీడర్‌గా స్థిరపడగలుగుతారని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా.. ఆమె జయలలితను గుర్తు చేసే విధంగా అప్పియరెన్స్ ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# శ్రీశైలం ఘాట్ రోడ్డులో విరిగిపడిన భారీ కొండచరియలు!





శ్రీశైలంలో మొంథా తుఫాను ప్రభావంతో ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. డ్యామ్ ఘాట్ రోడ్డుపై భారీ కొండచరియలు విరిగిపడటంతో హైదరాబాద్-శ్రీశైలం బస్సుల రాకపోకలకు అంతరాయం కలిగింది. పోలీసులు జేసీబీతో వాటిని తొలగిస్తున్నారు. లింగాలగట్టు చెక్ పోస్ట్ వద్ద వాగు ఉప్పొంగి ప్రవహించడంతో భవనం కోతకు గురైంది.

# రేవంత్ కు ఇంటిపోరు ఇంతింత కాదయా...

హైదరాబాద్, అక్టోబరు 29, లంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే అంతర్గత కుమ్ములాటలు బయటపడుతున్నాయి. మంత్రులు, కీలక నేతలు బహిరంగంగా కామెంట్స్ చేసుకోవడం హైకమాండ్‌కు తలనొప్పిగా మారింది. తెలంగాణ కాంగ్రెస్‌లో పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉందా? అన్న చర్చ ఇప్పుడు సాగుతోంది. ఇందుకు ఇటీవల జరిగిన వరుస సంఘటనలే కాంగ్రెస్ పార్టీ తీరును బయటపెడుతున్నాయి.దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య వివాదం కాంగ్రెస్‌లో సంచలనంగా మారింది. బీసీ మంత్రిగా కొండా సురేఖ, రెడ్డి సామాజిక వర్గం మంత్రిగా పొంగులేటి మధ్య వివాదంగా ఇది రూపుదిద్దుకుంది. తన శాఖలోని పనులకు టెండర్లను తమ వారిని కాదని, మంత్రి పొంగులేటి తన మనుషులకు ఎలా ఇప్పించుకుంటారని, ఈ జోక్యం తగదన్నది కొండా సురేఖ వాదనగా ఉంది. ఈ విషయంలో ఇరు మంత్రుల మధ్య తలెత్తిన వివాదం రాజుకుని పార్టీలో బీసీ, రెడ్డి వర్గాల మధ్య సంఘర్షణగా మారింది. బీసీ మంత్రి అయిన తనను కొందరు రెడ్డి మంత్రులు పదవి నుంచి తొలగించడానికి కుట్రలు పన్నుతున్నారని మీడియా చిట్ చాట్‌లో కొండా సురేఖ చెప్పడం సంచలనం సృష్టించింది. దీంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో హైకమాండ్ తలపట్టుకుంటోంది. ఇలా క్యాబినెట్ మంత్రుల మధ్య పోరు ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌ను పలుచన చేసే పరిస్థితి ఏర్పడింది. అంతేకాదు, టెండర్లలో మంత్రుల జోక్యం ఈ వివాదం వల్ల బహిర్గతమైంది (లేదా బహిర్గతం అవుతోంది).కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్‌ను జూబ్లీహిల్స్‌లోని కొండా సురేఖ ఇంటి వద్ద అరెస్టుకు పోలీసులు ప్రయత్నించడం, ఈ అరెస్టును కొండా సురేఖ కుమార్తె సుష్మిత అడ్డుకోవడం పెద్ద వివాదానికి దారి తీసింది. దక్కన్ సిమెంట్ కంపెనీ యాజమాన్యాన్ని గన్‌తో సుమంత్ బెదిరించారన్నది పోలీసుల ఆరోపణ. దీనిపై మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారని, సీఎం ఆదేశాల మేరకు అధికారులు సుమంత్‌ను ఓఎస్డీ పదవి నుంచి తొలగించడం జరిగింది. అంతే కాకుండా పోలీసులు కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్‌ను మంత్రి ఇంటి వద్దే అరెస్టు చేసేందుకు వెళ్లడం వివాదానికి మరింత ఆజ్యం పోసినట్లయింది. ఈ సందర్భంగా కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత సీఎంపై చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. గన్ బెదిరింపు విషయంలో సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి ఉన్నారని, ఆయనకు సీఎం గన్ ఇచ్చి పంపారని సుష్మిత ఆరోపణలు చేశారు. అంతే కాకుండా సీఎం సోదరులు భూదందాలు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. దీంతో హైకమాండ్ రంగంలోకి దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏకంగా సీఎంపై క్యాబినెట్ మంత్రి కూతురు ఇలాంటి ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. ఈ వివాదం పరిష్కారం అయినప్పటికీ సుష్మిత చేసిన ఆరోపణలు ఇప్పుడు సీఎం రేవంత్‌కు ఓ మచ్చగా మారాయి. క్యాబినెట్ మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. తొలగిస్తే బీసీ మంత్రిని తొలగించారన్న అపవాదు కాంగ్రెస్ సర్కార్‌పై పడి ఉండేది. ఇక ఏం చేయలేని పరిస్థితుల్లో కొండా సురేఖ క్షమాపణలతో ఈ వివాదం ముగిసింది. అయినా గన్ పెట్టిన కేసు వివాదం తేలలేదు. సీఎంపై ఆరోపణల్లో వాస్తవాలు ఎంత అన్న దానిపై క్లారిటీ లేదు. ఇవన్నీ ఇప్పుడు ప్రజల్లో ప్రశ్నలుగా మిగిలిపోయాయి. ఇవి ఇప్పుడు ప్రతిపక్షాలకు అస్త్రాలుగా మారాయి.కొండా వివాదం బీసీల రంగు పూసుకుంటే, ఇక మంత్రులు పొన్నం ప్రభాకర్ – అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల మధ్య వాగ్వాదం మాదిగ సామాజిక వర్గం కినుక వహించేలా చేసింది. ఓ సమావేశంలో పొన్నం ప్రభాకర్ మంత్రి అడ్లూరిని అనుచితంగా సంబోధించారని ఆరోపణలు వచ్చాయి. దానికి సంబంధించిన వీడియో హల్ చల్ చేసింది. అయితే దీంతో పొన్నం బేషరతుగా క్షమాపణ చెప్పాలని, తను మాదిగ సామాజిక వర్గం నుంచి మంత్రి అయ్యాను కాబట్టే అలా విలువ లేకుండా మాట్లాడుతున్నారని అడ్లూరి డిమాండ్ చేయడం జరిగింది. అయితే తాను తన సిబ్బందిని సంబోధించానే తప్ప, మంత్రి అడ్లూరిని కాదని పొన్నం వివరణ ఇచ్చారు. అయినా దీనికి మంత్రి అడ్లూరి, ఆయన మద్దతుదారులు, మాదిగ సామాజిక వర్గ సంఘాలు మాత్రం సంతృప్తి చెందలేదు. ఈ పరిస్థితుల్లో హైకమాండ్ జోక్యం చేసుకుంది. సీఎం రేవంత్ సూచనల మేరకు దీనిపై మంత్రి పొన్నం విచారం వ్యక్తం చేస్తూ మీడియా ప్రకటన విడుదల చేయడం జరిగింది. అయినప్పటికీ మంత్రి అడ్లూరి మాత్రం తనకు క్షమాపణ చెప్పకుండా విచారం వ్యక్తం చేయడం ఏంటని బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు.

అయితే కాంగ్రెస్ పెద్దల సూచనల మేరకు ఇష్టం లేకున్నా అడ్లూరి ఈ వివాదాన్ని ముగించారు. అయితే ఈ ఉదంతం క్యాబినెట్‌లో మంత్రుల మధ్య సయోధ్య లేదన్న అంశాన్ని రూఢీపరుస్తోంది. సామాజిక వర్గాల వారీగా విడిపోయారా అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి వ్యాఖ్యలు పార్టీకి నష్టం చేస్తాయన్న ఆందోళనలో హైకమాండ్ ఉంది.సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి మధ్య అంతర్గతంగా విభేదాలు ఉన్నాయన్న వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. మద్యం బాటిళ్లపై అంటించడానికి ఈ హోలోగ్రామ్ లేబుల్స్‌ను ఉపయోగిస్తారు. హై-సెక్యూరిటీ హోలోగ్రామ్ లేబుల్స్ వేయాల్సి ఉంటుంది. నకిలీ మద్యం, అక్రమ మద్యం రవాణా మరియు ఎక్సైజ్ పన్ను ఎగవేతలను అరికట్టడానికి ఈ లేబుల్స్‌లో బార్‌కోడ్, ఐటీ ట్రాకింగ్ సిస్టమ్ వంటి భద్రతా అంశాలు ఇందులో ఉంటాయి. దీనికి సంబంధించిన 500 కోట్ల విలువైన టెండర్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అల్లుడికి ఇప్పించాలని ప్రయత్నించారని, జూపల్లి తన కొడుకుకు ఆ టెండర్లు దక్కాలని ప్రయత్నించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు చేయడం గమనార్హం. ఈ విషయంలో ఆ శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ నలిగిపోయారని ఈ క్రమంలోనే ఆయన వీఆర్ఎస్ తీసుకున్నారన్న వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే రిజ్వీ వీఆర్ఎస్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అయితే తన శాఖలో తన ఆదేశాలు పాటించకుండా ప్రభుత్వానికి నష్టం చేసిన రిజ్వీపై చర్య తీసుకోమని ప్రభుత్వానికి సిఫారసు చేసినా పట్టించుకోకుండా ఎలా వీఆర్ఎస్ ఇస్తారని మంత్రి జూపల్లి ప్రభుత్వాన్నే ప్రశ్నించడం విశేషం. ఈ వివాదం వల్ల ప్రభుత్వ పనుల్లో సీఎం, మంత్రులు, వారి కుటుంబ సభ్యుల జోక్యం వల్ల అధికారులు ఇబ్బందులు పడుతున్నారన్న చర్చ సాగుతోంది. టెండర్లలో సీఎం- మంత్రుల జోక్యం అనే ఆరోపణలు ఇప్పుడు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నాయి. ఇది ప్రతిపక్షాలకు కాంగ్రెస్ సర్కార్‌పై దాడి చేసేందుకు పదునైన అస్త్రంగా మారింది. మరో వైపు మంత్రి జూపల్లి సైతం ఆయా శాఖల్లో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు తెప్పించుకుంటున్నారని సచివాలయంలో చర్చ సాగుతోంది. ఈ పరిస్థితి కాంగ్రెస్ హై కమాండ్‌కు చిక్కులు తెచ్చిపెడుతోందని కాంగ్రెస్ వర్గాలే చెప్పుకుంటున్నాయి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినంత మాత్రాన పార్టీలో నేతల మధ్య పూర్తి సమన్వయం లేదని, విభేదాలు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయని పై ఉదంతాలు రుజువు చేస్తున్నాయి. మంత్రుల మధ్య ఈ అంతర్గత పోరు, విమర్శలు, ఆరోపణలు ప్రతిపక్షాలకు ప్రధానాస్త్రాలుగా మారుతున్నాయి. వీటిపై తక్షణం చర్యలు తీసుకోకపోతే ఇది పార్టీకి తీవ్ర నష్టం చేస్తుందన్న ఆలోచనలో కాంగ్రెస్ హైకమాండ్ ఉంది. తక్షణ నష్ట నివారణకు హైకమాండ్ ప్రయత్నిస్తోంది. గొడవలు సద్దుమణిగేలా చర్యలు తీసుకుంటోంది. అందులో భాగమే సీఎం రేవంత్‌కు కొండా సురేఖ బహిరంగ క్షమాపణ, అడ్లూరి వివాదం విషయంలో మంత్రి పొన్నం వివరణ- విచారం వ్యక్తం చేయడం వంటివి జరిగాయి. అయితే మంత్రుల మధ్య వ్యక్తిగత ఆధిపత్య విభేదాలు ముదిరితే రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఇబ్బందులు తప్పవని హైకమాండ్ గ్రహించిందని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లోగా ఈ పరిస్థితిని తమ నియంత్రణలోకి తెచ్చుకునే ప్రయత్నాలు ప్రారంభించిందని, అందులో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి, ఇతర ముఖ్య నేతల ఢిల్లీ పర్యటన అని కాంగ్రెస్ సీనియర్లు చెబుతున్నారు. అయితే ఈ పరిస్థితిని అదుపు చేయడం మాత్రం హైకమాండ్‌కు కత్తిమీద సాములాంటిదేనని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

# జూబ్లీహిల్స్ ఎలక్షన్స్ సీన్.. మళ్లీ రిపీట్ అవుతుందా

హైదరాబాద్, అక్టోబరు 29, తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ ఎస్, బీజేపి కోటి ఆశలు పెట్టుకున్నాయి. భవిష్యత్ వ్యూహాలకు ఈ ఫలితాలే ఊతం కాబోతున్నాయి. ఇక్కడ గెలుపు లెక్కలు రాబోయే రోజుల్లో తెలంగాణలో ఆయా పార్టీల భవిష్యత్ ను డిసైడ్ చేయబోతున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీ పని తీరుకు కొలమానం కాబోతున్నాయి. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు రేటింగ్ ఇవ్వబోతున్నాయి. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఖైరతాబాద్ నుంచి విడిపోయిన ప్రత్యేక నియోజకవర్గంగా జూబ్లీహిల్స్ ఏర్పడింది.

2009లో అప్పటి ఎమ్మెల్యే పీజేఆర్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికలు రావడంతో పీజేఆర్ కొడుకు విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేయడం, తండ్రికి ఉన్న అపారమైన పొలిటికల్ మైలేజ్, మాస్ ఫాలోయింగ్ తోడు సానుభూతి కలిసిరావడంతో విష్ణువర్ధన్ రెడ్డి విజయం సాధించారు. ఆ తరువాత 2014లో వచ్చిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి పొత్తులో భాగంగా టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగిన మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్ 30.78శాతం ఓట్ షేర్‌తో అంటే 50,898 ఓట్లు సాధించారు.ఇదే ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థిగా బరిలోకి దిగిన నవీన్ కుమార్ యాదవ్ 25.19 ఓట్ షేర్ తో 41,656 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచారు. ఒక్కమాటలో చెప్పాలంటే మాగంటి గోపీనాథ్‌కు గట్టిపోటీ ఇచ్చారు నవీన్ కుమార్. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీపడుతున్నారు.2014 ఎన్నికల తరువాత టీడీపీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు మాగంటి గోపీనాథ్. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, ఎంఐఎం పొత్తులో భాగంగా తిరిగి ఇదే నియోజకవర్గంలో మాగంటి గోపీనాథ్ ఈ రెండు పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీపడ్డారు. 44.3శాతం ఓట్ షేర్‌తో 68,979 ఓట్లు సాధించి ఎమ్మెల్యేగా రెండోసారి జూబ్లీహిల్స్ నుంచి గెలుపొందారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్, వామపక్షాల అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన విష్ణువర్ధన్ రెడ్డి 52,975 ఓట్లతో రెండవ స్థానానికి పరిమితం కాగా, స్వతంత్ర అభ్యర్థిగా పోటీపడ్డ నవీన్ కుమార్ 18,817 ఓట్లతో మూడవ స్థానంలో నిలిచారు. ఇలా 2014 ఎన్నికల్లో ఎంఐఎం ,బీఆర్ ఎస్ ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేయడంతో ఓట్ షేర్ భారీగా పెరిగింది. 2023 ఎన్నికల్లో మూడోసారి బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీచేయగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ క్రికెటర్ అజారుద్దీన్ బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో నవీన్ కుమార్ కాంగ్రెస్ సీటు కోసిన విశ్వప్రయత్నాలు చేసినా, ఫలితం లేకపోవడంతో సైలెంట్ అయ్యారు. ప్రధానంగా బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల మధ్య హోరాహోరీగా సాగిన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నిలిచారు బీఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్. ఇలా గడచిన ఎన్నికల్లో బీఆర్ ఎస్ 43.94శాతం ఓట్ షేర్ సాధించి గెలుపొందితే, 35. 03శాతం ఓటింగ్ శాతం సాధించి రెండోస్థానంలో నిలిచింది.ఇలా 2009 నుండి 2023 ఎన్నికల వరకూ జూబ్లీహిల్స్ లో ఫలితాల సరళిని ఓ సారి పరిశీలిస్తే, ఎంఐఎంతో దోస్తీ కట్టిన, లేదా బలపరిచిన పార్టీ అభ్యర్థి విజయం సాధించడం జరుగుతోంది. ఇలా మాగంటి గోపీనాధ్ ఇక్కడ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డ్ సృష్టించారు. 2014లో ఎఐఎం అభ్యర్థిగా నిలబడ్డ నవీన్ కుమార్ యాదవ్ సైతం దాదాపు గెలుపుకు చేరువలోకి వెళ్లిన పరిస్థితి. ఇలా ఎంఐఎం ప్రాబల్యం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్పష్టంగా కనిపిస్తోంది. మాగంటి గోపీనాధ్ అకాల మరణం తరువాత తాజాగా జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ కు ఎంఐఎం మద్దతు తెలుపుతోంది. బీఆర్ ఎస్ ఈ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగింది.బీజేపి సైతం సింగిల్ గా గెలుపు అదృష్టం పరీక్షించుకోబోతోంది.

అండ దండిగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ గెలుపొందితే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో హిస్టరీ మళ్లీ రిపీట్ అయినట్లే. అలా కాకుండా బీఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విజయం సాధించినా, లేక బీజేపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపొందినా, వీరిద్దరిలో ఎవరు గెలిచినా, ఇక్కడ ఎంఐఎం హవాకు బ్రేక్ పడినట్లేనంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇదిలా ఉంటే ప్రధాన పార్టీలు సైతం ఈ ఉపఎన్నికల్లో ఓటర్ల పల్స్ అందక అయోమయంలో ఉన్నాయట, పైకి మాదే విజయం అనే ధీమాతో ఉన్నా లోలోపల మాత్రం నరాలు తెగే టెన్షన్ వెంటాడుతోందట


# యోగి మార్క్ ప్రచారంలో కమలం

హైదరాబాద్, అక్టోబరు 29, తెలంగాణలో యోగి ఆదిత్యనాథ్ మార్క్ ప్రచారం:. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ గేర్ మార్చింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రచారంలో దూకుడు పెంచింది. అందులో భాగంగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ మార్క్ ప్రచారాన్ని తెలంగాణలోనూ చేపట్టి ప్రజలకు చేరువవ్వాలని ప్లాన్ చేసి.. దాన్ని ఇంప్లిమెంట్ చేసింది. ఈ ప్రచారంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లంతా పాల్గొన్నారు. పోలింగ్ బూత్ డివిజన్లను 78 శక్తి కేంద్రాలుగా విభజించుకుంది బీజేపీ. ఒక్కో శక్తి కేంద్రంలో 6 నుంచి 8 పోలింగ్ బూత్ లు ఉన్నాయి. ఏ పోలింగ్ బూత్ లో ఎవరు ప్రచారంలో పాల్గొనాలనే అంశంపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం జాబితా సిద్ధం చేయగా.. దాని ప్రకారం క్యాంపెయిన్ చేశారు. తెలంగాణలో కార్పెట్ బాంబింగ్ :. గతంలో ఎన్నడూ లేనివిధంగా జూబ్లీహిల్స్ బైపోల్ లో కమల దళం కొత్త తరహా ప్రచారానికి శ్రీకారం చుట్టింది. తెలంగాణ రాజకీయాల్లో మొదటిసారిగా కార్పెట్ బాంబింగ్ కార్యక్రమం నిర్వహించింది. కుండపోత వర్షానికి క్లౌడ్ బరెస్ట్ అన్నట్లు రాజకీయాల్లో ఒక్కసారిగా అలాంటి ప్రభావవంతమైన ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడాన్ని కార్పెట్ బాంబింగ్ అంటారట. ఇది ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రాచుర్యంలో ఉన్నా తెలుగు రాష్ట్రాల్లో ఇదే మొదటిసారి అని బీజేపీ నేతలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్టార్ క్యాంపెయినర్స్ 40 మందితో పాటు రాష్ట్ర నేతలందరూ ప్రచారంలో పాల్గొన్నారు. దీంతో ప్రచారంలో వెనకబడ్డారు అనే ఆరోపణలను పటాపంచలు చేసినట్లైందంటున్నారు కమలం పార్టీ నేతలు. సరే అది అలా ఉంచితే? జూబ్లీహిల్స్ బైపోల్‌లో కమలం పార్టీ గెలుపు బాధ్యతను కిషన్‌రెడ్డి ఒక్కడే తన భుజాలపై మోస్తున్నాడా? అంటే ఔననే సమాధానం వస్తోంది. సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో జూబ్లీహిల్స్:. ఎన్నికల ప్రచారంలో ముఖ్య నేతలు ఎక్కువ సంఖ్యలోనే పాల్గొంటున్నా.. ఇదంతా ప్రణాళికాబద్ధంగా జరుగుతుందా లేదా అన్న సందేహాలు పార్టీ నాయకుల్లో వ్యక్తమౌతున్నాయట. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉండడంతో ఇక్కడ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునే భారమంతా ఆయనపైనే పడుతోంది. పార్టీ గెలిచినా ఓడినా బాధ్యత అంతా కిషన్‌రెడ్డిదే అనే ప్రచారం పార్టీలో సాగుతోందట. దీంతో కిషన్‌రెడ్డి ఈ ఎన్నికను సవాల్‌గా తీసుకున్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రస్తుతం కిషన్‌రెడ్డి మార్గదర్శనంలోనే ఎన్నికల ప్రచారం జరుగుతోంది. కొన్ని నెలలుగా కిషన్‌రెడ్డి ఈ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టడంతో పాటు పలు కార్యక్రమాలను ఇక్కడి నుంచే ప్రారంభించారు. డివిజన్లవారీగా ఇన్‌చార్జిలను నియమించి ప్రచారం చేపడుతున్నారు. గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన లంకల దీపక్‌రెడ్డికి 25 వేలకు పైగా ఓట్లు వచ్చాయి. ఉప ఎన్నికల్లో కూడా ఆయనకే పార్టీ టికెట్ ఇవ్వటంతో ఈసారి కచ్చితంగా మెరుగైన ప్రదర్శన చూపడంతోపాటు గెలుపు వాకిట నిలిచే అవకాశాలు కొట్టిపారేయలేమని కమలం నేతలు అంటున్నారు. గెలిచినా.. ఓడినా బాధ్యత ఆయనదే:. ఇక జూబ్లీహిల్స్ బైపోల్ అభ్యర్థి ఎంపిక నుంచి గెలుపు వరకు అన్నీ కిషన్ రెడ్డి భుజాలపై ఉన్నాయి. ఇదే అంశంపై ఇటీవల నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కామెంట్ కూడా చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తమకెలాంటి బాధ్యత లేదని, పూర్తి బాధ్యత కిషన్ రెడ్డిదేనని చెప్పుకొచ్చారు. అయితే జూబ్లీహిల్స్ టికెట్ విషయంపై కిషన్ రెడ్డి, రాంచందర్ రావుల మధ్య వార్ నడిచిందనే ప్రచారం జరిగింది. కిషన్ రెడ్డి ఫైనల్ చేసిన అభ్యర్థిని రాంచందర్ రావు తిరస్కరించడంతో ఆ పంచాయితీ కాస్త హైకమాండ్ కు చేరినట్లుగా కూడా పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అభ్యర్థి అంశంలో ఎన్ని ప్రచారాలు జరిగినప్పటికి ఫైనల్ గా కిషన్ రెడ్డి పంతమే నెగ్గిందనే టాక్ నడిచింది. ఏమైనా కిషన్ రెడ్డికి ఈ బైపోల్ ప్రతిష్టాత్మకంగానే మారనుంది. అభ్యర్థి ఎంపిక నుంచి గెలుపు వరకు పార్టీ అన్ని బాధ్యతలు కిషన్ రెడ్డిపైనే మోపడం వెనక ఏం జరిగిందనే టాక్ నడుస్తోంది. సెమీ ఫైనల్ అంటూ బీజేపీ నేతల ప్రచారం:. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వచ్చే శాసన సభ ఎన్నికలకు సెమీ ఫైనల్ అంటూ నేతలు బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ అధికారంలోకి రావాలంటే జూబ్లీహిల్స్ విజయంతో నాంధి పలకాలని పార్టీ నాయకత్వం చెబుతోంది. జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్‌కు ఎమ్మెల్యేలు లేరు, కార్పొరేటర్లు అంతంతే. బీఆర్ఎస్‌కు ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు ఉన్నా ప్రస్తుతం ఆ పార్టీ అధికారంలో లేదు. దీంతో వచ్చే ఏడాది జీహెచ్ఎంసీలో బీజేపీ జెండా ఎగురవేయాలని క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారట. జీహెచ్ఎంసీలో, రాష్ట్రంలో బీజేపీ కుర్చీ దక్కించుకోవాలంటే జూబ్లీహిల్స్‌లో విజయం సాధించాలని నేతలు భావిస్తున్నారట.

# తుఫాను నష్ట నివారణ చర్యలను వెంటనే ప్రారంభించండి

## అన్ని గ్రామాల్లో పరిస్థితులను చక్కదిద్దండి

## మంత్రి ఆనం నారాయణరెడ్డి




నెల్లూరు తుఫాన్ అనంతరం తీసుకోవలసిన చర్యలపై ఆత్మకూరు నియోజకవర్గ అధికారులతో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

అన్ని గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా పంచాయతీ అధికారులు శానిటేషన్ కార్యక్రమాలు వెంటనే ప్రారంభించాలి. గ్రామాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడి కలిగిన విద్యుత్ అంతరాయాన్ని వెంటనే పునరుద్ధరించాలి.

నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల వద్ద పోలీసు సిబ్బందిని నియమించి ఎవరు కూడా అటు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. డ్రోన్ విజువల్స్ తీసి బ్లాక్ అయిన రోడ్లను గుర్తించి వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలి. ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రధాన ఆసుపత్రి తో పాటు అన్ని పిహెచ్సిలలో వైద్యులు అందుబాటులో ఉండాలి. ఎక్కడైనా తాగునీరు కలుషితమైతే ఆ ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలి. పోలీసు, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తుఫాన్ అనంతర నష్ట నివారణ చర్యలపై దృష్టి పెట్టాలని అన్నారు.

# సిలిండర్ పేలి ఇల్లు ధ్వంసం



కాణిపాకంలోని ఒక ఇంట్లో సిలిండర్ పేలడంతో ఆ ఇల్లు ధ్వంసమయింది. ఘటనలో చిన పాపమ్మ అనే మహిళ గాయపడింది. కాణిపాకం లోని హరిజనవాడలో ఘటన జరిగింది. బుధవారం ఉదయం వంట రూమ్ లో స్టవ్ ముట్టించగా సిలిండర్ పేలింది. సిలిండర్ పేలడంతో చిన్న పాపమ్మ బట్టలకు నిప్పంటుకోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం స్థానికుల సహాయంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కాణిపాకం పోలీసులు ప్రమాద ఘటనపై విచారిస్తున్నారు.

# మధ్య భారత్ లో ఆదివాసి ప్రజల చంపడం ఆపండి

## మావోయిస్టు పార్టీకి విజ్ఞప్తి

## మాజీ మావోయిస్టునేత దేవన్న



కమాన్ పూర్ మిత్రులారా కామ్రేడ్స్ ఈ వార్త కొన్ని భయంకరమైన పెద్ద పెద్ద ఘటనలు నేను పరిశీలించినప్పుడు ఈ వార్త రాయవలసి వస్తుంది అని మాజీ మావోయిస్టు నేత ఉమ్మడి కమాన్ పూర్ రానాపూర్ కు చెందిన ఎన్నికల రాజయ్య ఎలియాస్ దేవన్న పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ శాంతి చర్చలు పార్టీ స్వయానా ముందస్తు ప్రకటించుకోన గన్ డౌన్ చేయడం జరిగింది గన్ డౌన్ చేసిన కాలమంతా పోలీస్ ల పై దాడుల రాజకీయ హత్యలు పార్టీ వైపు నుంచి ఒక్కటి కూడా జరగలేదు అని తెలిపారు. పార్టీ అనుకున్నట్టు ఈ విషయంలో బాగానే ఉంది ఈ విషయాల పట్ల నాకు కూడా ఏం అభ్యంతరం లేదు అదంతా పార్టీ వ్యవహారం కాబట్టి అందులో నేను జోక్యం చేసుకో తలుచుకోలేదు అన్నారు , కానీ మధ్య భారతంలో ఇన్ ఫార్మర్స్ పేరుతో కొట్టడం చంపడం అది ఆగలేదు అది కొనసాగింది అని తెలిపారు. ఇన్ ఫార్మర్స్ ఇచ్చే సమాచారం మూలంగా పార్టీకి నష్టాల నుండి పెద్ద ప్రాణ నష్టాలు జరిగిన చరిత్ర మన ముందు చాలా ఉంది కానీ మిత్రులారా. పోలీసులు పెట్టే ప్రలోభాలు వాళ్ళ బెదిరింపులు డబ్బులు ఆశతో వారిచ్చే సమాచారంతో నష్టం జరుగుతుంది , కాబట్టి పార్టీ వాళ్లను కొట్టడం చంపడం జరుగుతున్న ప్రక్రియ , ఇదంతా బాగానే ఉంది ఒక విషయాన్ని గమనించండి అన్ని తెలిసి రాజకీయ అవగాహన ఉండి కావాలని ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న విషయాల పట్ల పార్టీ ఎందుకు ఆదివాసీలకు శిక్షలు విధించినట్లు పార్టీ నుంచి ద్రోహం చేసి బయటకు వచ్చిన వ్యక్తుల పట్ల ఎందుకు శిక్షలు వేయడం లేదు అని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు అని పేర్కొన్నారు ! ఒక విషయాన్ని ఈ మధ్యకాలంలో చాలామంది ప్రజాసంఘాల మిత్రులు సామాన్య ప్రజలు ఈ విషయాలు కొన్ని చర్చించుకుంటున్నారు , . వేణుగోపాల్ భార్య ఒక బాధ్యత గల నాయకుని భార్య తను కూడా ఒక బాధ్యతల్లో ఉండి పార్టీ తుపాకులు పార్టీ సొమ్ములతో పారిపోయి నడిపించిన తతంగం పార్టీకి తెలిసిందే , తుపాకులు ఎత్తుకొని పోయిన మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ సోను భార్య ను శిక్షిస్తామని ఎందుకు పార్టీ ప్రకటన చేయలేదని ప్రజలు మాట్లాడుకుంటున్నారు ! అట్లాగే మిత్రులారా సీసీ మెంబెర్స్ , రాష్ట్ర కమిటీ సభ్యులు , జిల్లా కమిటీ సభ్యులు , కమాండర్స్ పార్టీ ఆయుధాలతో లొంగిపోవడం విషయంపై పార్టీ ప్రజా ద్రోహులుగా విప్లవ ప్రతిఘాత్మ వ్యక్తులుగా పార్టీ ఖండించింది. అందుకే . ఒక చిన్న ఆదివాసి పేదవాడు ఇచ్చే పోలీస్ ఇన్ఫర్మేషన్ గ భావించి పార్టీ అనేకమంది పై మరణశిక్షలు విధిస్తున్నారు , విప్లవ ద్రోహులు చేసిన నష్టం ఎంత గోరంగా ఉంటుందో రేపు ఇక ఎంత ఘోరంగా ఉంటుందో పార్టీకి తెలుసు విప్లవ ద్రోహం చేసిన చేయాలని చూస్తున్న పెద్ద నాయకులను వదిలిపెట్టి ఆదివాసులపై మరణ దండలు కొనసాగిస్తే ఇది ఏ న్యాయం కిందికి వస్తుంది అని ప్రశ్నించారు. ఈ విషయం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ లోతుగా ఆలోచించవలసిన అవసరం తప్పకుండా ఉంది అని సూచించారు ! ప్రస్తుతం విప్లవ సంక్షోభం గందరగోళం నాయకత్వమే పార్టీకి ద్రోహం తలపెడుతున్న ఈ కాలంలో ఆదివాసి ప్రజలు తెలిసి తెల్వక జరుగుతున్న తప్పులను కొంత సడలిస్తూ వారు నిజంగానే ఇన్ఫార్మర్స్ గ మారి ఉన్నాడనుకుంటే గ్రామాల నుండి ప్రాంతాల నుండి వారిని బహిష్కరిస్తే మంచిది , కానీ విషయం కొంత ఇబ్బందిగా ఉన్నప్పటికీ అట్లా ఆలోచిస్తే ఈ ప్రత్యేక పరిస్థితులలో ఆదివాసి ప్రజల నుండి పార్టీపై గొప్ప విశ్వాసం పెరిగే అవకాశం ఉంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# జమ్మికుంటలో దొంగల బీభత్సం..

## ఒకేరోజు వరుస దొంగతనాలు..






జమ్మికుంట పట్టణంలో స్థానిక గాంధీ చౌరస్తా నుండి వీణవంక వెళ్ళు ప్రధాన రహదారి పక్కన పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలో గల ఎస్ ఎల్ ఎస్ జువెల్లరీ షాపులో బుధవారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో గాంధీ చౌరస్తా నుండి 100 మీటర్ల దూరంలో గల బంగారం షాపులో దొంగలు పడ్డారు. గడ్డపారలతో సెట్టర్ను పగలగొట్టి దొంగతనం జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. అదేవిధంగా సిటీ కేబుల్ లైన్ లో గల డిస్కౌంట్ స్టోర్ మొబైల్ షాప్ లో కూడా చోరీ జరిగిందని స్థానికులు చెప్తున్నారు. ఒకేరోజు పట్టణంలో గల రెండు దుకాణాలలో చోరీ జరగడం స్థానిక వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురిచేసింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ లతో విచారణ చేస్తున్నారు. పూర్తి విచారణ చేసిన తర్వాత ఎంత సొత్తు దొంగతనం జరిగిందనే విషయాన్ని వివరాలు వెల్లడిస్తామని జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, తెలిపారు..

# కురుస్తున్న వర్షాలు... బెంబేలెత్తుతున్న రైతన్నలు...

## ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు.



కమాన్ పూర్ ఆరుగాలం కష్టపడ్డ రైతన్నలకు మళ్లీ వాయుగుండం రూపంలో రైతన్నలకు నష్టం వాటిలే పరిస్థితి నెలకొంది.వాయుగుండంతో కురుస్తున్న వర్షాలతో రైతులు బెంబేలెత్తుతున్నారు. మంగళవారం సాయంత్రం నుండి వర్షాలు ప్రారంభం కాగా కొన్నిచోట్ల వరి కోతలు ప్రారంభమై ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో వేయడం జరిగింది. కమాన్ పూర్ మండలంలో 7600 ఎకరాల్లో వరి పంటను వేశారు. ప్రస్తుతం అవి పూర్తిగా కోత దశలో ఉన్నాయి. అకాల వర్షం కారణంగా రైతన్నల గుండెల్లో గుబులు ప్రారంభమైంది. ఇప్పటికే చాలా చోట్ల వరి కోతలు కాగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతన్నలు ముందస్తుగానే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వేశారు. కమాన్ పూర్ మండలంలోని నాగారం, లింగాల గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రంలో ముందస్తుగానే వేయడంతో భారీ వర్షం కారణంగా ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. అలాగే లింగాల శివారులోని 84 సర్వే నెంబర్లు 15 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని దీన్ని ఐకెపి వరి కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వం కేటాయించాలని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తున్నట్లు నాగారం మాజీ సర్పంచ్ సాగే శ్రీధర్ రావు తెలిపారు. అలాగే ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని పాక్స్ కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్,ఐకెపి ఎపిఎం పద్మ తెలిపారు. రైతుల వరి ధాన్యం నల్లబడక ముందే వెంటనే వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. కాగా సింగల్ విండో మరియు ఐజేపీ ఆధ్వర్యంలో వెంటనే వారి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని పేర్కొన్నారు.

# సైక్లోన్ డ్యూటీ చేయకుండా వెళ్లిన

## నలుగురు సిబ్బంది సస్పెండ్

మన్యం సీతానగరం మండలం పెదభోగిల సెక్రటేరియట్కు చెందిన నలుగురు ఉద్యోగులను, మొంథా తుఫాన్ కారణంగా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉన్న సమయంలో విధులు నిర్వర్తించకుండా సెక్రటేరియట్ను విడిచిపెట్టి ఇంటికి వెళ్లినందుకు జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయిన వారిలో డిజిటల్ అసిస్టెంట్ బి. శంకరరావు, మహిళా సంక్షేమ సహాయకురాలు జి.సుమతి, ఆరోగ్య సహాయకురాలు జి. జానకి, మహిళా పోలీస్ ఆర్. అప్పలనరసమ్మ ఉన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# దివిసీమలో తుఫాను బీభత్సం

అవనిగడ్డ తుఫాను ప్రభావంతో దివిసీమలో ఈదురు గాలులకు రోడ్లపై న భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. మంగళవారం సాయంత్రం నుంచి విద్యుత్ అంతరాయంలోనే కొన్ని గ్రామాలు వుండిపోయాయి. తుఫాను దాటికి నాగాయలంక లో బోట్లు నీట మునిగాయి. వలలు తెగిపోయాయి. అధికారులు యుద్ధ ప్రాతిపదికన జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. సాంకేతిక లోపంతో అవనిగడ్డ నుంచి వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులను రద్దు చేసారు. పలుచోట్ల పంట పొలాలు, పండ్ల తోటలు ధ్వంసమయ్యాయి. నియోజకవర్గ వ్యాప్తంగా పునరావస కేంద్రాలు కొనసాగుతున్నాయి.

# నర్సాపురం తీరం అతలాకుతలం

నర్సాపురం తుఫాన్ నర్సాపురం తీర ప్రాంతాన్ని అతలాకుతలం చేసింది తీరం దాటేటప్పుడు వేసిన గాలులకు బలమైన వృక్షాలు పై నేలకొరిగాయి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. నర్సాపురం మండలం పెదమైన వాళ్ళంకు ఇళ్లలోకి నీరు చేరాయి చిన్నలంక వంతెన కోత గురైంది దీంతో సముద్రానికి వెళ్లే రోడ్డుకు మార్గం లేకుండా పోయింది నరసాపురం పట్టణం మండలం మొగల్తూరు ప్రాంతాల్లో చాలాచోట్ల ఇంకా అంధకారం నెలకొనీది పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో ఉదయం విద్యుత్తును పునరుద్ధరించారు. సముద్రం ఇంకా అల్ల కులాలంగానే ఉంది కెరటా లు ఎగిసిపడుతున్నాయి. పునరావస కేంద్రాల నుంచి చాలామంది ఉదయం వెళ్ళకు వెళ్లిపోయారు నర్సాపురం నియోజకవర్గ ఇన్చార్జి మంత్రి రవికుమార్ ,కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ,స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ,టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు కేంద్రాలను పరిశీలన చేయడం జరిగింది.

# భారీ వర్షంతో డోర్నకల్ లో నిలిచిపోయిన

## గోల్కొండ ఎక్స్ ప్రెస్



డోర్నకల్ మొంథా ప్రభావంతో విస్తారంగా వానలు కురవడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. పట్టాలపైకి వరద నీరు డోర్నకల్ స్టేషన్ లో గోల్కొండ ఎక్స్ప్రెస్ నిలిచిపోయింది. దీంతో డోర్నకల్ రైల్వే స్టేషన్లో పలు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. మహబూబాబాద్లో కోణార్క్ ఎక్స్ప్రెస్ను ఆపేశారు. కాజీపేట-విజయవాడ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు వర్షం కారణంగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్కు అధికారులు సెలవు ప్రకటించారు.

# ఇంటి శిథిలాల కింద చిక్కుకున్న మహిళను

## రక్షించిన నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు




నారాయణపేట జిల్లా కేంద్రంలోని హాజికన్పేటకు చెందిన చింతామణి (45) ఇల్లు తీవ్ర వర్షాల కారణంగా మంగళవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో కూలిపోయింది. ఈ ఘటనలో చింతామణి శిథిలాల కింద చిక్కుకొని, కేవలం తల మాత్రమే బయటకు కనిపించింది. ఈ విషయం స్థానిక యువకులు వెంటనే నారాయణపేట టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు రు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో ఎంతో కష్టపడి సుమారు అరగంటపాటు శ్రమించి చింతామణిని సురక్షితంగా బయటకు తీసారు.

తరువాత ఆమెను పోలీసు వాహనంలో నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. ప్రస్తుతం ఆమె ప్రాణాపాయం లేకుండా చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు. ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... వర్షాల సమయంలో పాత, బలహీనమైన ఇళ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# వెలిగొండ సొరంగంలో చిక్కుకున్న

## 200 మంది కార్మికులు

## తక్షణం స్పందించి కాపాడిన అధికారులు

ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్టు సొరంగంలో పెను ప్రమాదం తప్పింది. సొరంగంలో పనులు నిర్వహిస్తున్న సుమారు 200 మంది కార్మికులు ఆకస్మిక వరదలో చిక్కుకోగా, అధికారులు వెంటనే స్పందించి వారిని సురక్షితంగా వెలుపలికి తీసుకొచ్చారు.

పెద్ద డోర్నాల మండలం కొత్తూరు సమీపంలోని వెలిగొండ ప్రాజెక్టు రెండో సొరంగంలో లైనింగ్ పనులు జరుగుతున్నాయి. బుధవారం కార్మికులు విధుల్లో నిమగ్నమై ఉండగా, ఒక్కసారిగా సొరంగంలోకి భారీగా వరద నీరు చేరింది. దీంతో లోపల ఉన్న 200 మంది కార్మికులు బయటకు వచ్చే మార్గం లేక చిక్కుకుపోయారు.

ఈ సమాచారం అందుకున్న ప్రాజెక్టు అధికారులు తక్షణమే సహాయక చర్యలు చేపట్టారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులందరినీ కృష్ణా నది సమీపంలోని కొల్లం వాగు వద్దకు సురక్షితంగా చేర్చారు. వారంతా క్షేమంగా ఉన్నారని వెలిగొండ ప్రాజెక్టు ఈఈ కృష్ణారెడ్డి తెలిపారు. వారిని అక్కడి నుంచి ప్రత్యేక బోట్ల ద్వారా శ్రీశైలానికి తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ ఘటన లో ఎవరికీ ఎలాంటి హాని జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తుల పరిష్కారం కోసం 3 నెలల ప్రచారం

### మీ డబ్బు, మీ హక్కు




భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా ఆర్థిక రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తుల పరిష్కారం కోసం "మీ డబ్బు, మీ హక్కు" అనే ట్యాగ్‌లైన్‌తో జాతీయ స్థాయి ప్రచారం ప్రారంభమైంది. గౌరవనీయ కేంద్ర ఆర్థిక మంత్రి గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి ఈ నెల 4న ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. ఇది 01.10.2025 నుంచి 31.12.2025 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుంది.

పౌరులు క్లెయిమ్ చేయని వారి బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా ఆదాయాలు మొదలైన వాటిని క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించడమే ఈ ప్రచార లక్ష్యం. ఈ కార్యక్రమం జాతీయ ప్రాముఖ్యత కలిగినది. పౌరులు క్లెయిమ్ చేయని తమ ఆర్థిక ఆస్తులను న్యాయబద్ధంగా క్లెయిమ్ చేసుకునేలా చేయడానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రచారంలో భాగంగా ఎమ్‌సీఏ, ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏలతో కలిసి బ్యాంకులు సంయుక్త శిబిరాలను నిర్వహిస్తాయి.

ఈ ప్రచారాన్ని తెలంగాణ రాష్ట్రంలోనూ ప్రారంభించారు. జిల్లా స్థాయిలో ఈ శిబిరాలను దశలవారీగా నిర్వహిస్తున్నారు.

క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తుల వాస్తవ యజమానులు నేరుగా లేదా ఆన్‌లైన్ మార్గాల ద్వారా వారి సంబంధిత బ్యాంకు, బీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ హౌస్, స్టాక్ బ్రోకర్ శాఖను సంప్రదించి ఆదాయాన్ని క్లెయిమ్ చేసుకోవడం ద్వారా ఈ ప్రచారాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్లను గుర్తించడం కోసం వినియోగదారులు ఆర్‌బీఐ ఉద్గమ్ పోర్టల్ (https://udgam.rbi.org.in) ని యాక్సెస్ చేయవచ్చు.

## గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలి

## – జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామాల్లో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయరాదని, అక్రమ నిర్మాణాల చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. నవంబర్ 1నుంచి నవంబర్ 7 వరకు పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని , గ్రామాలలో ప్లాస్టిక్ ఎక్కడ ఉండడానికి వీలు లేదని, చిన్న కవర్ కూడా ఉండవద్దని, ఆ రితీలో పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఖాళీ స్థలాలు ఎక్కడ చెత్త ఉండకుండా చూసుకోవాలని, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణకు నిర్దిష్ట షెడ్యూలు ఫాలో కావాలని, ప్రజలు ఎవరు బయట చెత్త వేయడానికి వీలు లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఉన్న పిచ్చి మొక్కలను, పోదలను పూర్తి స్థాయిలో తొలగించాల ని , కాల్వల పక్కన ఉన్న చెత్త శుభ్రం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, పంచాయతీ భవనం, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, గ్రామాలలో అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్పష్టమైన మార్పు కనిపించేలా గా పారిశుధ్య నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో పన్ను వసూలు చాలా తక్కువగా ఉందని , నవంబర్ 7 నాటికి కనీసం నిర్దేశించుకున్న లక్ష్యం లో 60% పన్ను వసూలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించా రు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరా వ్యవస్థను చెక్ చేసుకోవాలని ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించా రు. ఈ సమావేశం లో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , ఎంపిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చేపలు పెంపకం ద్వారా మత్స్యకారుల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నాము : మంత్రి వాకిటి శ్రీహరి





ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మండలం బొల్లారం గ్రామంలో కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కోయిల సాగర్ రిజర్వాయర్లో 12 లక్షల రూపాయలతో 7లక్షల 77 వేల చేప పిల్లలకు గాను మొదటి విడతగా 2 లక్షల 50 వేల చేప పిల్లలను పంపిణీ చేశారు. మిగతావి రెండు దశల్లో విడుదల చేస్తారు.ఈ సందర్భంగా కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్య సంపద అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం దాదాపుగా 123 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.94 కోట్ల రూపాయలతో 84 కోట్ల చేప పిల్లలను రాష్ట్రంలోని దాదాపుగా 26000 నీటి వనరుల్లో,29 కోట్ల రూపాయలతో 300 చెరువులలో 10 కోట్ల రొయ్యలను వంద శాతం సబ్సిడీ తో విడుదల చేస్తున్నామని తెలిపారు.చేపల పెంపకంతో మత్స్యరంగంపై ఆధారపడ్డ 5 లక్షల మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధి,జీవనోపాధి కలుగనున్నట్లు తెలిపారు.మక్తల్ నియోజకవర్గంతో పాటు దేవరకద్ర,నారాయణపేట నియోజకవర్గాల అభివృద్ధికి తాను ప్రాధాన్యతనిస్తానని తెలిపారు.గత పాలకులు 10 సంవత్సరాల్లో చేప పిల్లల ఉత్పత్తి పై దృష్టి పెట్టలేదని అన్నారు.రాష్ట్ర క్యాబినెట్లో మొట్ట మొదటి సారి ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన తనకు మంత్రి పదవి ఇచ్చారని అన్నారు.తాను క్యాబినెట్ మంత్రి అయిన తర్వాత మత్స్య శాఖకు కేటాయించిన బడ్జెట్ పెంచాలని అడిగిన వెంటనే దాదాపుగా 123 కోట్ల రూపాయలు చేపల ఉత్పత్తికి కేటాయించారని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి కృత్ఞతలు తెలిపారు.చెరువుల్లో చేప పిల్లలు విడుదల చేయడంతో పాటు చేపల సంఖ్య,చేపల రకాలు,సైజు,మత్స్య సహకార సంఘం అధ్యక్షులు,డైరెక్టర్లు,అధికారి పేర్లు,ఫోన్ నెంబర్లతో కూడిన బోర్డును చెరువు వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.దేవరకద్ర శాసన శాసనసభ్యులు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గెలిచిన రెండు సంవత్సరాలలో సుమారు 500 కోట్ల రూపాయల వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు.గత పాలకుల వల్ల రాష్ట్రంలో అన్ని విభాగాలు విధ్వంసం అయిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యా,ఉద్యోగాలు,ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తున్నామని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు, 200యూనిట్లులోపు విద్యుత్ తో పాటు పేదలకు సన్నబియ్యం,రైతులకు రుణమాఫీ, రైతుభరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.వెనుకబడిన వ్యవసాయారాధిత దేవరకద్ర నియోజకవర్గంలో ఇప్పటివరకు 270 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేసామని అంతేకాకుండా నియోజకవర్గంలో 175 కోట్ల రూపాయలతో 3500 ఇందిరమ్మ ఇండ్లు పేదలకు నిర్మాణం చేస్తున్నాం.రెండవ విడతలో మరో 3500 ఇండ్లు మంజూరు కానున్నయన్నారు. గత ప్రభుత్వం పాలకులు వరి వేస్తే ఉరి అన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం వరికి మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అంద చేస్తున్నట్లు తెలిపారు.

అంతేకాకుండా పండిన పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు రేషన్ ద్వారా ప్రతి పేదవానికి కుటుంబంలో ఒక్కరికి 6కిలోల చొప్పున సన్నబియ్యం అంద చేస్తున్నట్లు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని మహిళా సంఘాల మహిళలకు పెట్రోల్ బంక్ లు ,ఆర్. టి.సి. బస్సులు ,వడ్డీలేని రుణాలు అందచేస్తున్నట్లు తెలిపారు.బొల్లారం గ్రామంలో ఉన్న చేపల పెంపకకేంద్రం ఆధునీకరణ పనులకు ఒక కోటి రూ.మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు.

అదే విధంగా కొత్త కోట,మదనాపురం,దేవరకద్రలో చేపల మార్కెట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.అభివృద్ధి అజెండాతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో ప్రజలందరు ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక దేవరకద్ర శాసన సభ్యులు జి.మధు సూదన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మత్స్య శాఖ డి.డి.ఖదీర్ అహ్మద్,మత్స్య శాఖ ఏ .డి. రాధా రోహిణి,మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో పాలన పడకేసిందని మండిపడ్డ కేటీఆర్.



రాష్ట్రంలో పాలన పడకేసిందని మండిపడ్డారు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తెలంగాణ భవన్‌లో జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన ప్రభుత్వం, మంత్రుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని ఆయన ఫైరయ్యారు. రైతులు పండించిన ధాన్యం, పత్తి కొనుగోలు చేసే పరిస్థితే లేదని చెప్పారు. అన్నదాతలకు బోనస్, పెట్టుబడి సాయం, విత్తనాలు, ఎరువులు కూడా అందట్లేదని అన్నారు. ఎరువుల కోసం లైన్‌లో నిలబడి రైతు చనిపోయిన దుస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 73వేల కోట్లు రైతుబంధు రూపంలో రైతుల అకౌంట్లు వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదైతే.. ఆ రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు కేటీఆర్.

అటు.. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను కూడా రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మొత్తం మీద ఇప్పటి వరకు ఇచ్చినవి ఆరు, ఏడు వేల ఉద్యోగాలు కూడా లేవని ఎద్దేవా చేశారు. దీనిపై మంత్రులు అబద్ధాలు చెబుతున్నారని.. కానీ వారు కూడా ఒకరికి ఒకరు పొంతన లేని నెంబర్లు చెబుతున్నారంటూ సెటైర్లు వేశారు. యువతులకు స్కూటీ, మహిళలకు నెలకు రూ. 2500, తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ మాట తప్పిందంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ పేరు చెప్పి.. ఆ డబ్బులు పురుషుల నుంచి లాక్కుంటున్నారని గుర్తుచేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్.. ఆ ఇందిరమ్మ రాజ్యంలో ఒక్క ఇల్లు కూడా కట్టకపోగా.. వేలాది ఇళ్లను నేలమట్టం చేసిందని ఆయన మండిపడ్డారు. పెద్దల ఇండ్ల జోలికి వెళ్లిన హైడ్రా.. పేదల ఇల్లు కనిపిస్తే కూల్చివేస్తోందంటూ మండిపడ్డారు. మంత్రులు జూబ్లీహిల్స్‌లో గల్లీ లీడర్లలా తిరుగుతూ.. పాలనను పక్కన పెట్టేశారని ఫైరయ్యారు.

మరోవైపు.. మున్నూరు కాపులకు కేసీఆర్ ఎంతో చేశారని గుర్తు చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మున్నూరు కాపులకు సముచిత గౌరవం, సముచిత ప్రాధాన్యం ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ బీసీలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని ఫైరయ్యారు. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేస్తేనే ఇది జరుగుతుందని తాము ముందే చెప్పినా.. ఈ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని మండిపడ్డారు. కనీసం.. ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన హామీలనైనా అమలు చేయాలని ఆయన హితవు పలికారు. బీసీలకు ఏడాదికి రూ. 20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడెందుకు ఇవ్వట్లేదో చెప్పాలని నిలదీశారు. బీసీలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు కేటీఆర్.

ఇక.. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబితేనే వారిచ్చిన హామీలు అమలవుతాయని సూచించారు కేటీఆర్. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలను నమ్మవద్దని హితవుపలికారు. రెండేళ్ల కిందట ఇలాంటి హామీలనే నమ్మి ప్రజలు మోసపోయారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ప్రజలకు డబ్బులు ఇచ్చి ఓట్లు కొనుగోలు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు కేటీఆర్. అయితే.. పైసలు ఇస్తే తీసుకొని.. ఓటు మాత్రం బీఆర్ఎస్‌కు వేయాలని చెప్పారు. వారిచ్చే

**బీసీలను**
**కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందన్న**
**కేటీఆర్**
**జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చింది**
**ప్రభుత్వానికి బుద్ధి చెబితేనే వారిచ్చిన హామీలు అమలవుతాయన్న**
**కేటీఆర్**
**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో**
**బీఆర్ఎస్‌ను గెలిపించి**
**కాంగ్రెస్‌కు తగిన**
**గుణపాఠం చెప్పాలని పిలుపు**




రెండు వేలు తీసుకొని.. మిగితా 58వేలు ఎప్పుడిస్తారని ప్రశ్నించాలంటూ ప్రజలకు సూచించారు. మరోవైపు.. దొంగ ఓట్లతో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు కేటీఆర్. ఇప్పటికే కాంగ్రెస్ 12, 13వేల దొంగ ఓట్లు సృష్టించినట్లు తెలుస్తోందని.. ప్రజలు స్వయంగా బూత్‌లకు వెళ్లి ఓటు వేసి.. వాళ్లకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఇది కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలన్న ఆయన.. బీఆర్ఎస్‌ను గెలిపించి.. బుల్డోజర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ప్రజలకు పిలుపునిచ్చారు.



## జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి. జిల్లా వ్యాప్తంగా ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, వ్యవసాయ, సహకార, రవాణా, గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలు మరియు ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుసరించి ధాన్యం కొనుగోలు నిర్వహించాలని సూచించారు. ఈ సీజన్‌లో మొత్తం 44,396 హెక్టార్లలో వరి పంట సాగు జరిగిందని, దాదాపు 1.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరే అవకాశం ఉన్నందున, గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు, మిల్లర్లకు సూచించారు.జిల్లాలో సహకార సంఘాలు, డిఆర్డీఏ ద్వారా 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి కోతలు ప్రారంభం అవుతున్నందున నిర్దేశించిన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లుపై ధ్రువీకరణ నివేదికలు ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించేలా తగిన సంఖ్యలో లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు తదుపరి తక్షణమే ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడ గన్నిసంచులు, టర్పాలిన్‌లు,ఎలక్ట్రానిక్ కాంటాలు, ఎఫ్.ఏ.క్యూ నిబంధనలు, కనీస మద్దతు ధర వివరాలతో రెండు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యంలో రాళ్లు, మట్టి గుల్లలు లేకుండా ప్యాడి క్లీనింగ్ మిషన్లతో శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలన్నారు.కొనుగోలు జరిగిన వెంటనే ఏపీఎంలు, సహకార సంఘాల సీసీలు రైతుల వివరాలను ట్యాబ్‌లో నమోదు చేయాలని, గరిష్ఠంగా 48 గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు జమయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకున్నా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు సమన్వయం పాటిస్తూ ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పవర్ పాయింట్ ద్వారా అవగహన కల్పించారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియానాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు చేపట్టండి.

## కమిషనర్ ఎన్.మౌర్య.



తిరుపతి, వర్షాల వలన నగరంలోని ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులు ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని స్కావేంజర్స్ కాలనీ, అబ్బన్న కాలనీ, మారుతినగర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. తుఫాన్ వలన గుంతలు పడ్డ రోడ్లు, మురుగునీటి కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాల వలన అక్కడక్కడా నిలబడ్డ వర్షపు నీటి వలన అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఎక్కడ వర్షపునీరు, చెత్త లేకుండా శుభ్రం చేయాలని తెలిపారు. వర్షపు నీరు ఆగిన్న ప్రాంతాల్లో మలాథిన్ పిచికారీ చేయాలని, ఆయిల్ బాల్స్ వేసి గోమల లార్వా వృద్ధి చెందకుండా చూడాలని తెలిపారు. శుభ్రం చేరిన ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లాలని తెలిపారు. దోమలు వృద్ధి చెందకుండా అన్ని వార్డుల్లో ప్రతిరోజూ పాగింగ్ చేయాలని అధికారులకు సూచించారు. వర్షం వలన పాడైనా రోడ్లు, మురుగునీటి కాలువల ను మరమ్మత్తు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట 33 వ వార్డు కార్పొరేటర్ దూది కుమారి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసిపి మూర్తి, డి.ఈ లు రాజు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వరరావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

## సబ్సిడీపై పశుగ్రాస విత్తనాల పంపిణీ




సి.బెళగల్ మండలం కొత్తకోట గ్రామంలోని స్థానిక పశువైద్య కేంద్రంలో పశువైద్యాధికారి సుంకన్న, పశు వైద్య అసిస్టెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో రైతులకు పశు గ్రాస విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 శాతం సబ్సిడీతో 5 కేజీల జొన్నల మినీ కిట్ 115 రూపాయలకే లభిస్తుందని, 5 కేజీల మొక్కజొన్న విత్తనాల మినీ కిట్ 85 రూపాయలకే రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని, ఈ గడ్డి విత్తనాల మేత పశువులకు ఎంతో శ్రేష్టమని, ఈ మేత ద్వారా పశువులకు పాల ఉత్పత్తి పెరిగి, రైతులకు లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. పాడి రైతుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా గడ్డి విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపడుతోందని వారు తెలిపారు.

## నల్లిక్రీక్ వంతెనకు గండి

నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం వేములదీవి వెస్ట్ గ్రామంలోని చినమైన వాని లంక గ్రామంలో మొంథా తుఫాను తాకిడికి నల్లిక్రీక్ వంతెనకు తెల్లవారు జామున 2 గంటలకు గండి పడింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బలరాం మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎన్ని ప్రభుత్వాలు మారినా నల్లిక్రిక్ వంతెన నిర్మాణం మాటలకే మాటలకే పరిమితం అవుతుందే తప్ప ఏ ప్రభుత్వం కూడా పనులను చేపట్టలేదు అన్నారు. ఈ నియోజకవర్గంలోని వందల ఎకరాల రొయ్యల చెరువులు నీట మునిగాయి అన్నారు. రైతులకు కోట్లలో నష్టం కలిగింది. ఇకనైనా వంతెన నిర్మాణం చేపట్టాలని సిపిఎం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రొయ్యల చెరువులు నీట మునిగిపోవడంతో ఆక్వా రైతులు ఆవేదన చెందుతున్నారు.

## హైవే పై పల్టీలు కొట్టిన కారు

## ప్రయాణికులకు స్వల్ప గాయాలు

విశాఖపట్నం కేరళ నుంచి భువనేశ్వర్ వెళ్తున్న కారు విశాఖ పెందుర్తి సమీపంలో రాంపురం, కరకవానిపాలెం మధ్య హైవేపై పల్టీలు కొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఇద్ద రు ప్రయాణం చేస్తున్నారు. అయితే అదృష్టవశాత్తు వారిరువురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కుండ పోత వర్షానికి కారు వేగం తోడై, హైవే పక్కన ఉన్న ఇనుప రైలింగ్ పై కారు దూసుకొచ్చి బోల్తాపడినట్టు తెలుస్తుంది. సమాచారం అందుకు న్న వెంటనే అక్కడకి దగ్గర్లో గస్తీ కాస్తున్న పెందుర్తి పోలీస్ స్టేషన్ గెట్ వే మొబైల్ వాహన ట్రాఫిక్ పోలీసు లు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తగరలించి, రోడ్డుకి అడ్డుగా పడి ఉన్న కారుని క్రైన్ సాయంతో పక్కకు తరలించి, ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.


## మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ లో భారీ వర్షాలు

హైదరాబాద్ హైదరాబాద్ అంబర్ పేటలో రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో వరద పోటెత్తింది. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ 10 గేట్లు ఎత్తివేసారు. హిమాయత్ సాగర్ 5వేల క్యూసెక్కులు అవుట్ ఫ్లో. ఉస్మాన్ సాగర్ 2వేల క్యూసెక్కుల వరద మూసి లోకి విడుదల చేసారు. దాంతో అధికారులు మూసి పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసారు. ముసరాంబాగ్ వంతెన వద్ద వరద ప్రవాహం గంట గంటకు పెరుగుతుంది. ముసరాంబాగ్ బ్రిడ్జ్ పైనుంచి రాకపోకలు అధికారులు నిలిపి వేశారు.

## గాజులదిన్నె ప్రాజెక్ట్ ను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు గోనేగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ ను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పరిశీలించారు..బుధవారం ఉదయం గోనేగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ ను కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ప్రాజెక్ట్ వద్ద సాగు నీటి సరఫరా పరిస్థితులు, జలాశయం నీటి నిల్వ స్థాయి, సాగు కాల్వల నిర్వహణ పనులు, మరమ్మత్తులు తదితర అంశాల గురించి ఇరిగేషన్ ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు.. 4.5 టి ఎం సి సామర్థ్యం ఉన్న వాటిని 5.5 టి ఎం సి సామర్థ్యం పెంచినందుకు గాను బండ్ ఎత్తు, విస్తీర్ణం పెంచుకుంటూ వెళ్ళారని అందుకు సంబంధించిన పనులు, ఇంకా కొని మరమ్మతుల పనులు నిధులు విడుదల కాక ఆగిపోయాయని ఇరిగేషన్ ఎస్ఈ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సంబంధిత సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు..కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి ఆర్డీఓ అజయ్, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండురంగయ్య, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..



## ఉపముఖ్యమంత్రి భట్టిని కలిసిన ఎంపి అరవింద్



హైదరాబాద్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత కొన్ని నెలలుగా పెండింగ్ లో ఉన్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మాధవ్ నగర్, అర్సపల్లి మరియు అడవి మామిడిపల్లి ఆర్వోబీలకు సంబంధించి సుమారు 13.5 కోట్ల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. మంత్రి భట్టి సానుకూలంగా స్పందించి, పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అయనకు అరవింద్ ధన్యవాదాలు తెలియజేశారు.

## హరీష్ రావును పరామర్శించిన

## కేంద్రమంత్రి బండి సంజయ్



హైదరాబాద్ రంగారెడ్డి పుప్పాలగూడలోని మాజీ మంత్రి హరీష్ రావు నివాసానికి కేంద్రమంత్రి బండి సంజయ్ వచ్చారు. పితృ వియోగంతో బాధ పడుతున్న హరీష్ రావును పరామర్శించారు. ఈసందర్భంగా బండి సంజయ్, హరీష్ రావు తండ్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## తెలంగాణలో భారీ వర్ష సూచన

విశాఖపట్నం ఎన్ టీఆర్, పల్నాడు, నంద్యాల, ప్రకాశం జిల్లాలో ఫ్లాష్ ఫ్లడ్ అలెర్ట్ ప్రకటించారు.మొంథా తీవ్ర తుఫాన్ నరసాపురం కు దగ్గర తీరం దాటింది. నరసాపురం సమీప నది పరివాహక ప్రాంతంలో తీరం దాటింది. నిన్న రాత్రి 1130 బి12: 30 మధ్య తీరం దాటింది. వాయువ్య దిశగా ప్రయాణం చేస్తోంది.. ఇప్పుడు ఉత్తర వాయువ్య దిశగా ప్రయాణించి భూభాగం మీద తీవ్ర వాయుగుండంగా ఉందని ఇది మరింత బలహీన పడుతుంది. ఈ ప్రభావం వల్ల సముద్రంలో తీరం వెంబడి 45 నుంచి 65 కిలోమీటర్లు వేగంతో ఉంటాయి. ఈ రోజు ఉత్తర కోస్తా లో ఎల్లో అలెర్ట్, మధ్య కోస్తా ప్రాంతాలు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. తెలంగాణ లో భారీ వర్షాలుంటాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు

## చిన్నారులను అమ్మిన ముఠా అరెస్టు

నల్గొండ జిల్లాలో ఇద్దరు శిశువుల విక్రయాల వ్యవహారంలో ఏడుగురు నిందితులను నల్గొండ పోలీసులు అరెస్ట్ చేసారు. తిరుమలగిరి సాగర్ మండలం ఎల్లపురం తండాలో పార్వతి, బాబు అనే దంపతులు నలుగురు చిన్నారులు పుట్టారని, అందులో ఇద్దరు చిన్నారులను అమ్ముకున్నారు. విషయం తెలిసి పోలీసులు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకున్నారు. ఏలూరు జిల్లాకు చెందిన ఓ ముఠా ఈ పిల్లల అమ్మకాల వ్యవహారం నడిపినట్లు పోలీసులు వెల్లడించారు. అందులో ఓ డాక్టర్ పై కూడా కేసు నమోదు చేసి అరెస్టు చేసారు. ఇద్దరు చిన్నారులు రెస్క్యూ చేసి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పజెప్పారు.

## హైదరాబాద్ లో మొంథా తుఫాన్ ఎఫెక్ట్

హైదరాబాద్ హైదరాబాద్ ను నల్లటి మబ్బులు కమ్మేశాయి, మెంతా తుఫాను కారణంగా అర్ధరాత్రి నుంచి వర్షం పలు దపాలుగా పడుతుండగా, బుధవారం ఉదయం నుంచి దీని తీవ్రత పెరిగి పలుచోట్ల ఎడతెరిపిలేని వర్షం కురుస్తుంది. దీని కారణంగా రోడ్లపై వర్షపు నీరు చేరి వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. కూకట్ పల్లి, భాగ్యనగర్ కాలనీ, బాలానగర్, మూసాపేట్ పరిసర ప్రాంతాల నుండి సాయంత్రం ఆఫీసులు, స్కూళ్ల నుండి ఇంటికి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీలో చేరికలు మొదలు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 29 అక్టోబర్ 2025**మణికొండ పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు సముద్రాల వాణి మరియు ముత్తారం గ్రామ మాజీ సర్పంచ్, అభ్యుదయ భావాలుగల సామాజిక సేవా పరుడు సముద్రాల రమేశ్ తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పరి పాలన దక్షతకు ఆకర్షితులై కే.టీ.ఆర్ ని ఆదర్శంగా తీసుకొని పట్లొల్ల కార్తీక్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ భారత రాష్ట సమితి పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగినదనీ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ జేసినారు.

## సింగూరు ప్రాజెక్టుకు మళ్ళీ పెరిగిన వరద
## ప్రాజెక్టులోకి 10000, వేల క్యూసెక్కుల వరద నీరు

**అందోల్ నియోజకవర్గం అక్టోబర్ 29( ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ నియోజకవర్గం, పుల్కల్ మండల పరిధిలో గల, సింగూరు ప్రాజెక్టుకు, భారీగా వరద వచ్చి చేరుతుంది, ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు, ప్రాజెక్టులోకి 10, వేల క్యూసెక్కుల వరద నీరు, వచ్చి చేరుతుండడంతో, ఏ సమయంలోనైనా ప్రాజెక్టు గేట్ల ద్వారా, దిగువకు నీటిని విడుదల చేస్తామని, ప్రాజెక్ట్ అధికారులు ఈరోజు ఉదయం 11,40 కి ప్రాజెక్టు దిగువ ప్రాంతాల వారు తగిన ముందస్తు చర్యలు తీసుకోగలరని మంజీరా నది పరివాహక ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పశు వుల కాపరులు, గొర్ల కాపరులు చేపల వేటకు వెళ్లేవారు ఎవరు కూడా నదిలోకి దిగొద్దని, ఏ సమయంలో నైనా నీటిని విడుదల చేస్తామని, ఈరోజు ఉదయం 11:40 గంటలకు ప్రాజెక్టు




అధికారులు, తెలియజేశారు, అయితే ఈరోజు 1,గంట సమయంలో ప్రాజెక్టు గేట్లు ద్వారా నీటిని విడుదల చేయడం జరుగుతుందని, తెలియజేసిన అధికారులు, 29,10,2025, నాడు మధ్యాహ్నం 1, 30 గంట నిమిషాలకు, గేట్ నెంబర్ 14,వ నంబర్ గేటు 2, మీటర్ల మేర ఎత్తి, క్రస్ట్ గేట్ల ద్వారా,9649, క్యూసెక్కులు, జెన్కో ద్వారా 2433, క్యూసెక్కుల నీటిని, మొత్తం దిగువకు12083 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు అధికారి ఏవి మహిపాల్ రెడ్డి తెలియజేశారు

# రాజ్యాంగాన్ని గౌరవించనివారు దేశద్రోహులు

### విశ్వాసాల ముసుగులో జస్టిస్ గవాయ్ పై దాడి దుర్మార్గపుచర్య
### సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి ఘటనను సుమోటోగా తీసుకోకపోవడం బాధాకరం
### దళితులు, న్యాయవ్యవస్థ, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న హైదరాబాదులో భారీ నిరసన ర్యాలీ
### విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ




**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజాబలం)** భారతదేశంలో రాజ్యాంగాన్ని గౌరవించిన వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులుగా పరిగణింపబడతారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ దళితులపై ఇప్పటికి వివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, హత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇవి నిత్యం సామాన్య ప్రజల మీద ఎక్కడో ఓ దిక్కు జరుగుతూనే ఉన్నాయన్నారు. మీడియా ద్వారా చూస్తూనే ఉన్నామన్నారు. దేశ అత్యున్నత వ్యవస్థ సుప్రీంకోర్టు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దళితుడైన గవాయ్ మీదనే సుప్రీంకోర్టులో బూటుతో దాడి జరిగిందని ఆరోపించారు. ఆ సంఘటన దేశం, ప్రపంచంలోనే ప్రజలు నివ్వెరపోయారన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగి మూడు వారాలు గడుస్తున్నప్పటికీ ఢిల్లీ పోలీసులు మౌనంగా ఉన్నారు. కేసులు పెట్టలేదు. న్యాయవ్యవస్థ సుమోటోగా కేసు తీసుకోలేదు. మానవ హక్కుల కమిషన్ స్పందించలేదు. అంటే ఈ దేశంలో దళితులకు ఇప్పటికీ రక్షణ లేదని స్పష్టంగా రుజువు అవుతుందన్నారు. దాడి చేసిన వ్యక్తి, ఆ వ్యక్తిని సమర్థించే శక్తులు సోషల్ మీడియా ద్వారా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అభిప్రాయాలను చెబుతూనే.. మేము మళ్ళీ మళ్ళీ దాడులు చేస్తామని చెబుతూనే ఉన్నారన్నారు. ధర్మం ముసుగులో, విశ్వాసాల ముసుగులో రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా, చట్టాలకు విలువనివ్వకుండా దాడులు చేస్తామంటే వారు దేశ రాజ్యాంగాన్ని గౌరవించినట్లే చట్టాలకు విలువైనట్లే కదా అని భారత రాజ్యాంగాన్ని భారత పౌరులుగా మనమే అంగీకరించకపోతే, విలువనివ్వకపోతే ఇతర దేశస్థులు ఇస్తారా అంటూ.. మనం ఈ దేశభక్తులం ఎట్లా అవుతామని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు, మన చట్టాలకు విలువనిచ్చేవారు దేశభక్తులు అవుతారన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించని వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులవుతారని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేయరన్నారు. దళితుడు జస్టిస్ గవాయ్ స్థానంలో వేరే జస్టిస్ ఉంటే దాడి జరిగేనా అని ప్రశ్నించారు.? గతంలో జార?ండ్ రాష్ట్రంలో న్యాయవాది, న్యాయమూర్తి మధ్యన జరిగిన చిన్నపాటి వాగ్వివాదంపై న్యాయమూర్తిని అవమానించాడని ఐదుగురు జడ్జిల బృందం అర్థగంటలో న్యాయవాదిపై కేసు నమోదు చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా రౌడీషీటర్ రివాజ్ పై 40 కేసులు ఉన్నాయని, నిజాంబాద్ లో సంఘటన జరిగితే హైదరాబాద్ పోలీసు కస్టడీలో ఉన్న రివాజ్ ఎలా చనిపోతాడని మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసిందని గుర్తు చేశారు. దీనిని బట్టి చూస్తే చీఫ్ జస్టిస్ దళితుడి మీద సుప్రీంకోర్టులో దాడి జరిగితే సుమోటోగా కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఈ దేశంలో ఇంకా దళితులకు జరగాల్సిన న్యాయం జరగట్లేదని, దళితులు ఏ స్థాయికి ఎదిగినా కూడా అవమానాలు దాడులు, హత్యలు, జరుగుతున్నాయన్నారు. వారికి న్యాయం జరగట్లేదని స్పష్టం అవుతుందన్నారు. అధికారాలు ఉన్న పోలీసులు, మానవ హక్కుల కమిషన్, రాజ్యాంగ సంస్థలన్నీ ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు..? దాడి చేసిన వారు స్వేచ్ఛగా ప్రెస్ మీట్లలో సోషల్ మీడియాలలో మాట్లాడుతూ.. మా విశ్వాసాల పరంగా దాడి చేశాం.. దానికి కట్టుబడి ఉన్నామని మాట్లాడుతున్నారని, ఎవరు విశ్వాసాలు వారి వ్యక్తిగతం. ఎవరి మతాలు వారు దేశంలో గౌరవించుకుంటున్నా.. రాజ్యాంగాన్ని మాత్రం అందరూ గౌరవించాల్సిందేనని స్పష్టంచేశారు. విశ్వాసాల ముసుగులో దాడులు, హత్యలు చేస్తే రాజ్యాంగం.. చట్టాలు ఎందుకని నిలదీశారు..? అందుకే దళితుడైన చీఫ్ జస్టిస్ గవాయిపై సుప్రీం కోర్టులో జరిగిన దాడిని, దళితులందరిపై జరిగిన దాడిగా పరిగణిస్తూ.. దళితుల ఆత్మగౌరాన్ని కాపాడుకోవడానికి, న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా జరగని నిరసన ర్యాలీ హైదరాబాదులో జరుగుతుందని, కుల, మత, రాజకీయలతీతంగా ప్రతి ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో ఖమ్మం జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట జిల్లా మండల నాయకులు చిలక నాగరాజు గొల్లమందల ముత్తారావు తోళ్ళ సురేష్, తూరుగంటి రాము బాకీ శ్రీను కనకం జనార్ధన్ చింతిరాల నాగభూషణం కొలికపోగు ప్రభు సూరేపల్లి నాగేశ్వరరావు, తోళ్ళ వెంకన్న పొట్టపింజర బాలస్వామి, పార్షపు ఇనుక పగిడిపల్లి రవీందర్, మాదాసు వెంకన్న లంజపల్లి భద్రం పడిశాల నాగేశ్వరరావు కుక్కల లక్ష్మయ్య చిర్రా ఉపేందర్ స్వామి చాగంటి నరసింహారావు రాజు నాగేశ్వర్రావు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ఏర్పాటు అక్టోబర్ 29 :** అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఉప తహసిల్దార్ సంతోష్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు,వంటశాల, రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని,ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు.నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యా బోధన అందిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 29 :** అమృత్ 2.0 పథకం క్రింద జి.ఐ.ఎస్. ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని,ఇందు కొరకు అవసరమైన వివరాలను సంబంధిత శాఖల అధికారులు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.టి.సి.పి. సంయుక్త సంచాలకులు, అమృత్ 2.0 నోడల్ అధికారి అశ్విని, మంచిర్యాల డి.టి.సి.పి.ఓ. సంపత్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో మాస్టర్ ప్లాన్ రూపకల్పన అంశంపై మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, మందమర్రి మున్సిపల్ అధికారులకు మొదటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి ఐ ఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. నగరం ప్రస్తుత స్థితిని అర్థం చేసుకోవడానికి, 20 సంవత్సరాల వరకు భవిష్యత్తు అవసరాలు అంచనా వేయడానికి ప్రాదేశిక వివరాలను సేకరించాలని తెలిపారు. డిజిటల్ మ్యాపింగ్ లో డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వినియోగ మ్యాప్‌లు రూపొందించవచ్చని, నూతన డేటాను ప్రతిబింబించేలా జి ఐ ఎస్ ఆధారిత ప్లాన్‌లను నవీకరించవచ్చని, తద్వారా అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. సమగ్ర ప్రణాళిక ద్వారా భవిష్యత్తు అభివృద్ధికి భూ వినియోగం, భవన నిర్మాణం, రవాణా, వివిధ రంగాల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. 2051 సంవత్సరం నాటికి జనాభా మరింత పెరిగే అవకాశం ఉందని, తరగతుల వారీగా జనాభా ప్రాతిపదికన ప్రజలకు అవసరమైన ఇండ్లు,త్రాగునీరు, రహదారులు,ఇతర ప్రజాసేవలు ప్రణాళికాబద్ధంగా అందించేందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని తెలిపారు. ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా, ఉద్యానవనాలు, పచ్చదనం అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 37.67 కిలోమీటర్ల ఏరియాలో,మందమర్రి మున్సిపల్ పరిధిలో 38.98 కిలోమీటర్ల ఏరియాలో డ్రోన్, సోషియో ఎకనామిక్ సర్వే పూర్తి చేయడం జరిగిందని, ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందని తెలిపారు.మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయి సర్వే, గ్రౌండ్ ట్రూతింగ్ కార్యకలాపాల సమయంలో అవసరమైన మద్దతును అందించాలని, సిబ్బంది అందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయాలని,కార్యక్రమ నిర్వహణ కొరకు టిపిబివోలు, వార్డు ఆఫీసర్ లను సహాయకులుగా నియమించి బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు.సంబంధిత కార్యకలాపాల నిర్వహణలో మున్సిపాలిటీలో పబ్లిక్ నోటీస్ జారీ చేయాలని, సర్వే కార్యకలాపాల సమయంలో కన్సల్టెంట్ లకు అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో రూపొందించే జి ఐ ఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా తయారు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జన్మభూమి కాలనీ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్పల్లి (ప్రజాబలం) అక్టోబర్ 29:**కూకట్పల్లి 124 అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జన్మభూమి కాలనీ లో డ్రైనేజ్ సీసీ రోడ్లకు సంబందించిన సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీ లో పర్యటించి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జన్మభూమి కాలనీ లో ఇప్పటికే రోడ్లు, డ్రైనేజ్ త్రాగునీరు వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు. కొంతమేర డ్రైనేజ్ సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని కూడా త్వరలో పూర్తిచేస్తామని అన్నారు. జన్మభూమి కాలనీ కి ఇప్పటికే మూడు వందల మీటర్ల డ్రైనేజి లైన్ శాంక్షన్ అయ్యి ఉంది కాబట్టి వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించి అతిత్వరలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కొన్ని గల్లీలలో నిర్మాణ దశలో ఉన్న భూగర్భ డ్రైనేజీ లైన్ (యు జి డి) నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలియచేసారు. డ్రైనేజీ లైన్స్ నిర్మాణ పనులు పూర్తైయినా తరువాత సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివ, రెహ్మాన్, నాగరాజు, బాలకృష్ణ, రాము, బీముడు,మహేష్, తిరుపతి, రామకృష్ణ, శివ, ప్రవీణ్, పెద్ద రాజు, సోమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 2025 -26 అమలుకు సంబంధించి జిల్లాలోని ఇతర శాఖలతో సమన్వయ సమావేశం

## వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 :** ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అమ్మకు అక్షరమాల కార్యక్రమం 2025 -26 అమలుకు సంబంధించి జిల్లాలోని ఇతర శాఖలతో సమన్వయ సమావేశం జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్ అధ్యక్షతన,వయోజన విద్యాశాఖ కార్యాలయంలో జరిగింది.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పురుషోత్తం మాట్లాడుతూ...ఉల్లాస్ కార్యక్రమం లో భాగంగా జిల్లాలో 31,435 నిరక్షరాస్యులు మరియు వారికి చదువు నేర్పించుటకు 3013 వాలంటీర్ టీచర్స్ ను గుర్తించి ఉల్లాస్ ఆప్ లో నమోదు చేయడం జరిగిందని,నిరక్షరాస్యులను అక్షరాస్యులు గా చేసే ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి,ప్రతి గ్రామ సంఘం నుండి ఇద్దరు ఓ బీ లకు మరియు విఓఎ రేపటి నుండి రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన సి ఆర్ పి లచే శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని,శిక్షణ కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి,డిఎవై ఎస్ ఓ హనుమంత రెడ్డి,జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి,డి ఆర్ డి ఎ ఆఫీస్ డి.పి.ఎమ్ రామచందర్,ఎస్ఈఆర్ పి%ూజు-ా% నుండి వచ్చిన సి ఆర్ పి లు తిరుమల , అమీనా డి ఆర్ పి సుమన్ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బ్యాంకు ఖాతా వివరాలను సవరించుకోవాలి

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 :** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తమ విద్యార్థుల బ్యాంకు ఖాతా,ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ వివరాలను సవరించుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.టి.ఎఫ్.ప్రొసీడింగ్ లను జనరేట్ చేసి ట్రెజరీకి అప్ లోడ్ చేసినప్పుడు విద్యార్థుల ఈ- పాస్ బ్యాంక్ ఖాతా,ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ సరిగా లేదని చూపిస్తుందని, ఈ కారణంగా బిల్లులు ట్రెజరీకి అప్లోడ్ చేయడం సాధ్యం కాదని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల బ్యాంకు ఖాతా,ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ తనిఖీ చేసుకోవాలని, సవరించేందుకు, ఎం. టి. ఎఫ్. బిల్లులు జారీ చేయడానికి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్ - 5 లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో పూర్తి వివరాలతో జాబితా తయారుచేసి ఆయా కళాశాలల కవరింగ్ లేఖలతో సమర్పించాలని తెలిపారు.

# ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర కీలకం

## మందమర్రి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 29**ఉత్పత్తి ఉత్పాదకతలో సింగరేణి కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. బుధవారం జి.ఎం అధ్యక్షతన గుర్తింపు సంఘం (ఏ.ఐ.టి.యు.సి) యూనియన్ తో 11 వ స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించారు. సింగరేణి కార్మికుల పలు సమస్యలపై జి.ఎం కు గుర్తింపు కార్మిక సంఘం (ఏ.ఐ.టి.యు.సి) మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏఐటియుసి, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, మరియు ఏ.ఐ.టి.యు.సి నాయకులతో నిర్మాణాత్మక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉత్పత్తి మరియు ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రదాన్యతను ఇస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా గడిచిన సమావేశంలో జరిగిన పనుల యొక్క పురోగతి గురించి చర్చించారు. ఈ సందర్భంగా జి.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు, ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరి చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, కే.కే ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఎస్.ఈ కిరణ్ కుమార్,ఏరియా స్టోర్స్ డీ.జీ.ఎం ఈ అండ్ ఎం సురేష్, సివిల్ ఎస్.ఇ రాము, రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ డి.వై.సీ.ఎం.వో ఎం.మధు కుమార్, డి.వై.పి.ఎం సందీప్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ,బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఏఐటీయూసీ మందమర్రి ఏరియా జాయింట్ బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్, ఏఐటీయూసీ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, సీనియర్ అధికారులు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు

## డి అండ్ హెచ్ ఓ మధుసూదన్

జయశంకర్ భూపాలపల్లి. ప్రైవేటు ఆసుపత్రులు నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని యోధా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్,మేధా హాస్పిటల్, సంజీవని ఈఎన్టి హాస్పిటల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆసుపత్రి గదులను పరిశీలించారు ఆక్సిజన్ తో కూడిన పడకలను తనిఖీ చేశారు ఆసుపత్రిలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టివ్ ప్రకారంగా అన్ని వివరాలను బోర్డుపైన నమోదు చేశారా లేదా అని వివాలను ఆరా తీశారు ప్రతి ఆసుపత్రిలో వైద్యులతో పాటు వైద్య సిబ్బంది వివరాలను బోర్డుపై ఉండే విధంగా చూడాలన్నారు జిల్లా కేంద్రంలోని అన్ని ఆసుపత్రులు గైడ్లైన్స్ ప్రకారంగా ఉండాలన్నారు జిల్లాలో ఏ ఆసుపత్రి గాని రిజిస్టర్ లేకుండా పని చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు వాటికి అయ్యే ఫీజుల వివరాలను కూడా నమోదు చేయాలన్నారు రోగుల కోసం స్ట్రక్చర్లు వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని ఆసుపత్రి నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలను తీసుకువెళ్లడానికి చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి నిర్వాహకులను ఆదేశించారు ఆస్పత్రి ఫార్మసీ ఎవరి పేరు మీద ఉందో ఫార్మసీలో వారు మాత్రమే ఉండాలని ఆదేశించారు ఆసుపత్రిలో అన్ని విభాగాలను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా రోగులను అడిగి తెలుసుకున్నారు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు అన్ని విభాగాల్లో సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని ఫైర్ సర్వీస్ లలో భాగంగా వైద్యులకు వైద్య సిబ్బంది సెక్యూరిటీ ట్రైనింగ్ ఇవ్వాలని తెలియజేశారు. ఆసుపత్రులలో సేవలు అందిస్తున్నటువంటి డాక్టర్ల పేర్లు మాత్రమే డిస్ప్లేలో ఉండాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి డెమో శ్రీదేవి పాల్గొన్నారు.

# సర్దార్ ఐక్యత మార్చ్ విజయవంతం చేయాలి..

## బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి..

జమ్మికుంట, బిజెపి ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, ఆధ్వర్యంలో బుధవారం రోజున ఇల్లందకుంట లో సర్దార్ ఐక్యత మార్చ్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఓబీసీ మోర్చా ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్, పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150వ, జయంతి సందర్భంగా తేది 31-10-2025 రోజున కరీంనగర్ లో తెలంగాణ చౌక్ నుండి టవర్ సర్కిల్ వరకు నిర్వహించే కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా దేశంలోని 560 సంస్థానాలను ఒక్క జెండా కిందకు తెచ్చి, భారతదేశాన్ని ఏకం చేసిన మహనీయుడిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, కొత్త శ్రీనివాస్, ఇంగ్లే ప్రభాకర్,అబ్బిడి తిరుపతి రెడ్డి, తడిగోప్పుల రమేష్, నల్ల దేవేందర్ రెడ్డి, ఉప్పు దుర్గయ్య, చదువు సాయిరెడ్డి, కోడం భరత్, కంకణాల భాస్కర్ రెడ్డి, అశోక్, సురేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# అగ్రహారం కరీంనగర్ డైరీలో బూజు పట్టిన పాల పదార్థాల విక్రయం.

## డైరీ పై వినియోగదారుల ఆగ్రహం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం లో ఉన్న కరీంనగర్ డైరీ సంస్థలో పాడైపోయి బూజు పట్టిన దూద్ పేడను విక్రయిస్తున్న ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. వేములవాడ నుండి సిరిసిల్ల జిల్లా కేంద్రం కు వెళ్లే ప్రధాన రహదారి అగ్రహారంలో గల కరీంనగర్ డైరీ విక్రయ శాలలో వేములవాడ పట్టణానికి చెందిన వినియోగదారుడు సంటి రాజేందర్ తాను కొనుగోలు చేసిన దూదుపేట బూజుపట్టి పాడైపోయిందని వినియోగదారుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కరీంనగర్ డైరీ సిబ్బందిని వివరణ కోరగా డైరీ సిబ్బంది సరియైన సమాధానం ఇవ్వక దాటవేసే ధోరణిలో మాట్లాడారని సంటి రాజేందర్ ఆరోపించారు. వినియోగదారుల ఆరోగ్యాన్ని తాకట్టుపెట్టి, ఆహార భద్రత చట్టాలను తుంగలో తొక్కుతున్న కరీంనగర్ డైరీ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇట్టి విషయమై అధికారులు వెంటనే స్పందించాలని వినియోగదారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. బూజు పట్టిన పాల పదార్థాలను ప్రజలకు అమ్మడం అంటే, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడినట్టే అంటూ బాధిత వినియోగదారులు జింక శ్రీధర్, సోయబ్ తదితరులు కరీంనగర్ డైరీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వేములవాడలో పోకిరి అరెస్టు రిమాండ్ కు తరలింపు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిమితిలో, వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో వెల్దండి సదానందం అనే వ్యక్తి ఒక మహిళకు అసభ్యకరమైన సైగలు చేస్తున్నాడని ఫిర్యాదు అందింది.

ఈ మేరకు సంబంధిత ఫిర్యాదు ఆధారంగా వేములవాడ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, నిందితుడు వెల్దండి సదానందమును పట్టుకొని రిమాండ్ కు తరలించబడినది.

సార్వజనిక ప్రదేశాలలో మహిళల పట్ల అసభ్య ప్రవర్తన కనబడినచో వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని వేములవాడ పట్టణ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేసినారు.

# వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సేవలపై బీజేపీ నేతల హర్షం.

### రాజకీయాలు ఎన్నికల వరకే.. అభివృద్ధి చేయడమే మా పార్టీ సిద్ధాంతం.

### సి ఎస్ ఆర్ నిధులతో కోటి రూపాయల పరికరాలు ప్రభుత్వ ఆసుపత్రికి అందజేత.

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపిన బిజెపి శ్రేణులు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సేవలపై బీజేపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో కోటి రూపాయల సిఎస్ఆర్ నిధుల నుంచి వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రికి వివిధ పరికరాలను అందించారు. ఈ సందర్భంగా బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపి, వేములవాడ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు పరికరాలను పరిశీలించి మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే ఉంటాయని, ప్రజలకు అభివృద్ధి చేయడమే మా బిజెపి పార్టీ సిద్ధాంతమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఆసుపత్రికి అందించిన వివిధ పరికరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దీనికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్, రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ నెంబర్ జక్కుల తిరుపతి, వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, మరియు వేములవాడ రూరల్ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్, వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు, కోనరావుపేట మండల అధ్యక్షుడు మీరాల్ కార్ బాలాజీ, వేములవాడ పట్టణ మాజీ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వరద ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

మొంథా తుఫాన్ ప్రభావంతో పల్నాడు జిల్లాలో నమోదైన భారీ వర్షాల నేపథ్యంలో చిలకలూరిపేట నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాలను బుధవారం జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి పర్యటించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సగటు వర్షపాతం 86 శాతం నమోదైందని తెలిపారు. చిలకలూరిపేట పురుషోత్తమపట్నంలో 200 మిల్లీమీటర్లు, ఎడ్లపాడు మండలంలో 170 మిల్లీమీటర్లు, నాదెండ్ల మండలంలో 130 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వివరించారు.జిల్లాలో ప్రస్తుతం 22 చోట్ల వాగులు పొంగిపొర్లుతున్నాయని, వాహనాలను ట్రాఫిక్ డైవర్షన్ చేసి సురక్షితంగా తరలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం వర్షపాతం తగ్గిందని, అధికారులు మూడు రోజులుగా నిరంతరంగా ఫీల్డ్‌లో పనిచేస్తూ పరిస్థితిని నియంత్రణలో ఉంచారని ఆమె వివరించారు.చిలకలూరిపేట పట్టణంలో అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల నీటి మిగులు త్వరగా బయటికి వెళ్లిందని, నీరు తగ్గిన తర్వాత పట్టణంలో శానిటేషన్ కార్యకలాపాలు వెంటనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ తుఫాన్ ప్రభావంతో ఎవరికి ఎటువంటి ప్రమాదాలు జరగలేదని కలెక్టర్ స్పష్టం చేశారు.??ల్లాలో సుమారు 4,000 హెక్టార్ల వ్యవసాయ భూములు నీటమునిగిపోయినట్లు నమోదు అయిందని తెలిపారు. ప్రస్తుతం పంటచేలలో నీరు నిల్వ ఉంటే పంటలకు ప్రమాదం ఉంటుందని, లేనిపక్షంలో నష్టం పెద్దగా ఉండదని కలెక్టర్ వివరణ ఇచ్చారు. ముఖ్యంగా మిర్చి, పత్తి వంటి పంటలకు నీరు ఎక్కువగా నిలిచిన ప్రదేశాల్లో నష్టం సంభవించే అవకాశం ఉన్నదన్నారు. పంటలపై పూర్తి సమాచారం రేపటికి లభిస్తుందని కలెక్టర్ కృత్తికా శుక్ల వెల్లడించారు.

# ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్

## జాతీయ పరిశీలకురాలిగా అదితా స్వప్న నియామకం



అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అల్కా లాంబా, ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ జాతీయ పరిశీలకురాలిగా శ్రీమతి బి. అదితా స్వప్నను నియమించారు.

గతంలో అదితా స్వప్న బీహార్, పుదుచ్చేరి మరియు అండమాన్ & నికోబార్ దీవులకు జాతీయ పరిశీలకురాలిగా విజయవంతంగా పనిచేశారు. ఆమె అంకిత భావం, సామర్థ్యం మరియు నాయకత్వాన్ని గుర్తించి, ఆంధ్రప్రదేశ్ బాధ్యతను ఇప్పుడు ఆమెకు అదనంగా అప్పగించారు.

ఈ సందర్భంగా శ్రీమతి అదితా స్వప్న మాట్లాడుతూ నాపై విశ్వాసం ఉంచి నూతన బాధ్యతను అప్పగించినందుకు అఖిల భారత మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి అల్కా లాంబాకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఆమె నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్‌లో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి మరియు రాహుల్ గాంధీ దార్శనికత మరియు నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

రాష్ట్రంలోని ప్రతి మండలం మరియు బూత్ స్థాయిలో మహిళా కాంగ్రెస్ ఉనికిని విస్తరించడంపై దృష్టి పెడతామని" మహిళా నాయకులకు సాధికారత కల్పించడం, సంస్థాగత చట్రాన్ని బలోపేతం చేయడం మరియు రాజకీయాల్లో మహిళల సమాన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం కోసం అఖిల భారత మహిళా కాంగ్రెస్ తన ప్రయత్నాలను కొనసాగిస్తోందని అన్నారు.

## వేములవాడ పట్టణ వాహనదారులకు బిగ్ అలర్ట్, ఇకపై సీసీ కెమెరాల ఆటోమేటిక్ క్లిక్.

సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలి.

వేములవాడ పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను బలోపేతం చేస్తూ, వాహనాలను ఆటోమేటిక్ గా గుర్తించ ఆధునిక సీసీ కెమెరాల ఏర్పాటు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలు, స్పీడ్ డ్రైవింగ్ చేసే వాహనాలు, వేములవాడ పట్టణానికి వచ్చే అనుమానాస్పద వాహనాలను గుర్తించేందుకు పట్టణానికి వచ్చే 05 కీలక ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు.

వేములవాడ టౌన్, (ప్రజాబలం), బుధవారం రోజున వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ కెమెరాలను వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలిసి ప్రారంభించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే.


ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేములవాడ పట్టణ పరిధిలోని కోరుట్ల బస్టాండ్, సాయి రక్ష చౌరస్తా, మూల వాగు ఓల్డ్ బ్రిడ్జ్, తిప్పాపూర్ బస్టాండ్ కరీంనగర్ నుండి వచ్చే దారి, సిరిసిల్ల నుండి వేములవాడకు వచ్చే దారిలో ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నేషన్ (ఏ ఎన్ పి ఆర్) సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కెమెరాల ద్వారా పట్టణంలోని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి, వాహనాల ఓవర్ స్పీడ్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాల నెంబర్ ప్లేట్స్ ఆటోమేటిక్ గా స్కాన్ చేసి సంబంధిత వాహనాల యజమానులకు ఈ చిలాన్ జారీ చేయబడతాయి అన్నారు.



ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలు నియంత్రించడం, చోరీ వాహనాలను గుర్తించడం, నేర పరిశోధనలో వేగం పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. వేములవాడ పట్టణ ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, వేగ పరిమితులలో డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవ్ చేయరాదు వంటి నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.



ఆటోమేటిక్ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన వేములవాడ పట్టణానికి చెందిన ఐఎంఏ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ పట్టణానికి చెందిన ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజా ప్రతినిధులు పట్టణ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ తెలిపారు.



ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు రామ్మోహన్, రూరల్ ఎస్సై వెంకట్రాజం, ఎల్లా గౌడ్, రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శీలం రాజ్ కుమార్ మృతితో నాకు ఎలాంటి సంబంధం లేదు

### సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని పట్టణం శ్రీపాద కాలనీకి చెందిన శీలం రాజ్ కుమార్ మృతితో నాకు ఎలాంటి సంబంధం లేదని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత సంవత్సరని మంథని లోని శ్రీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో శ్రీపాదకాలనీ కి చెందిన హమాలీలకు రాజ్ కుమార్ కు మధ్య పాత కక్షలతో గొడవ పెట్టుకొని ఒకరు దాడులు చేసుకొని ఒకరి పై ఒకరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్నారని, దీనితో కొంత మంది పై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అయితే రాజ్ కుమార్ ఆత్మ హత్య ప్రయత్నం చేయడంతో గత సంవత్సరని పాటు చికిత్స పొంది గత నెలలో మృతి చెందటం జరిగిందని పేర్కొన్నారు. హమాలీలకు రాజ్ కుమార్ కు మధ్య జరిగిన గొడవ విషయం లో నేను ఎక్కడ కూడా జోక్యం చేసుకోలేదని తెలిపారు. రాజ్ కుమార్ మృతి తర్వాత నాకు గిట్టని కొంత మంది ప్రోద్బలంతో నాపై ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు. రాజ్ కుమార్ మృతి తో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని నాకు ఎటువంటి సంబంధం లేదని పత్రికల ద్వారా ప్రజలకు తెలియచేస్తున్నాను. చట్టంపై, పోలీసులపై నాకు గౌరవం ఉందని, రాజ్ కుమార్ మృతి సంఘటనపై పూర్తి విచారణ జరుపాలని కోరుతున్నాను.

## ఎంఈఓ గా ధనుంజయ సేవలు అభినందనీయం



ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా: టేక్మాల్ మండలం బోడుమెట్పల్లి గ్రామానికి చెందిన, గౌండ్ల ధనుంజయ, (ఎం ఈ ఓ )గా చేసిన సేవలు, అభినందనీయమని, టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నిమ్మ రమేష్ అన్నారు, ఆయన అల్లాదుర్గం (ఎంఈఓ) గా పనిచేసి, ఇటీవల పదవీ విరమణ చేశారు, ఈ సందర్భంగా ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో, ఏర్పాటుచేసిన పదవీ విరమణ కార్యక్రమంలో, టేక్మాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొని ఆయనకు పూలమాలవేసి, శాలువా కప్పి సత్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ధనుంజయ ఎంఈఓ ధనుంజయ (ఎంఈఓ) గా చేసిన సేవలను, ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నిమ్మ రమేష్, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు మజర్, రాష్ట్ర నాయకులు ఆకులపల్లి దుర్గయ్య, ఎంపీపీ మాజీ వైస్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, బోడుమదుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, తదితరులు....

## జమ్మికుంట పట్టణంలో దొంగల బీభత్సం

## ఒకే రోజు రెండు షాపులలో దొంగతనం.

## భయాందోళనలకు గురి అవుతున్న వ్యాపారస్తులు.




హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 30 జమ్మికుంట పట్టణంలో గాంధీ చౌరస్తా నుండి వీణవంక వెళ్ళు ప్రధాన రహదారి లో గల షాప్ లో పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో బుధవారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో గాంధీ చౌరస్తా నుండి 100 మీటర్ల దూరంలో గల ఎస్ ఎల్ ఎస్ జువెల్లరీ షాపులో దొంగలు పడ్డారు. గడ్డపారలతో షట్టర్ పగలగొట్టి దొంగతనం చేసినట్టు స్థానికులు చెబుతున్నారు. సిటీ కేబుల్ లైన్ లో గల డిస్కౌంట్ స్టోర్ మొబైల్ షాప్ లో కూడా చోరీ జరిగింది. ఒకేరోజు పట్టణంలో గల రెండు దుకాణాలలో చోరీ జరగడం స్థానిక వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురిచేసింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ లతో విచారణ చేపట్టారు. పూర్తి విచారణ చేసిన తర్వాత ఎంత సొత్తు దొంగతనం జరిగిందనే విషయాన్ని వెల్లడిస్తామని జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే ఊరుకునేది లేదు నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి ) అక్టోబర్ 29 జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ని ఈ రోజు మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ లీగల్ సెల్ విభాగం- న్యాయవాదులు..ఇటీవల సోషల్ మీడియాలో ఆయనపై జరుగుతున్న తప్పుడు ప్రచారం, అసత్య పోస్టులు, నిజం లేని ఆరోపణలతో కూడిన కేసులను తీవ్రంగా ఖండించారు..వారు మాట్లాడుతూ, నవీన్ యాదవ్ ప్రజాదరణను తట్టుకోలేక కొందరు అసత్యాలను వ్యాప్తి చేస్తున్నారని, ఇలాంటి దుష్ప్రచారం చేసే వారు, ఆ పోస్టులను ఫార్వర్డ్ చేసిన వ్యక్తులు సహా అందరిపైనా చట్టపరమైన చర్యలు, ముఖ్యంగా డిఫమేషన్ (%జవటఱఎఎఱశీఅ%) డ్యామేజెస్ (%ఖుఋఋఝవం%) కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు..ఈ సందర్భంగా టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధం. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని తప్పించుకోనివ్వము" అని స్పష్టం చేశారు..ఈ సమావేశంలో మోమిన్ గారు, సుధీర్ గారు, చౌహాన్ , ఇతర ప్రముఖ అడ్వకేట్లు పాల్గొని, నవీన్ యాదవ్ కి తమ పూర్తి మద్దతు ప్రకటించారు..ఇది న్యాయం సత్యం కోసం న్యాయవాద సమాజం ఏకమై నిలిచిన స్పష్టమైన సంకేతమని పేర్కొన్నారు.



## సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే

అమరావతి తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు బుధవారం ఏరియల్ సర్వే చేసారు. అమరావతి నుంచి హెలికాప్టర్ లో బయల్దేరిన ఆయన, బాపట్ల, కృష్ణా, పల్నాడు, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. ఇటు, మంత్రులు, అధికారులు కూడా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com